జాతీయ తెలుగు దినపత్రిక

# ప్రజాజ్యోతి

ప్రతి అక్షరం ప్రజల కోసం

ఆదిలాబాద్, హైదరాబాద్ | శనివారం 02 మే 2026 | సంపుటి: 19 | సంచిక: 55 | పేజీలు: 12 | వెల: రూ.3 | RNI No : TELTEL/2008/24799

పరాభవ నామ సంవత్సరం , వైశాఖ మాసము , తిథి: పూర్ణిమ - 22:55:30 వరకు నక్షత్రంస్వాతి - 28:35:51 వరకు కరణంవిష్టి - 10:03:09 వరకు, బవ - 22:55:30 వరకు పక్షంశుక్ల యోగంసిద్ధి - 21:12:02 వరకు వారం

Published from ADILABAD, RANGAREDDY (HYDERABAD), NIZAMABAD, WARANGAL   http://www.prajajyothinews.com   Mail: prajajyothidaily@gmail.com

## పెట్రో ధరలు పెంచడం లేదు

### ఇండియన్ ఆయిల్ కార్పోరేషన్ వెల్లడి

న్యూఢిల్లీ,మే 1(ప్రజాజ్యోతి): దేశంలోని వాహనదారులకు, సామాన్య వినియోగదారులకు ఊరటనిచ్చే వార్తను ఇండియన్ ఆయిల్ కార్పొరేషన్ వెల్లడించింది. కేంద్ర ప్రభుత్వం ఎక్సైజ్ సుంకాన్ని సవరించినప్పటికీ, పెట్రోల్, డీజిల్ ధరలలో ప్రస్తుతానికి ఎలాంటి మార్పు ఉండబోదని, అవి స్థిరంగానే

మిగతా1 2లో..

## పెండింగ్ చలాన్లపై కోర్టు ధిక్కరణ

### పోలీస్ అధికారులకు హైకోర్టు నోటీసులు


హైదరాబాద్,మే 1(ప్రజాజ్యోతి): ట్రాఫిక్ పెండింగ్ చలాన్ల వ్యవహారంపై తెలంగాణ హైకోర్టు కీలక ఆదేశాలు జారీ చేసింది. కోర్టుధిక్కరణ కింద డీజీపీ సీవీ ఆనంద్, మాజీ డీజీపీ శివధర్ రెడ్డి, ట్రాఫిక్ జాయింట్ సీపీ జోయల్ డేవిస్‌కు హైకోర్టు నోటీసులు ఇచ్చింది. పెండింగ్ చలాన్‌లు ఉంటే వాహనాలు సీజ్

మిగతా 2లో..

# పశ్చిమాసియాలో ఉద్రిక్తతలు..

## జలసంధిలో రవాణాకు తీవ్ర అంతరాయం

## 90 శాతానికి పైగా పడిపోయిన రవాణా!



న్యూఢిల్లీ,మే 1(ప్రజాజ్యోతి): పశ్చిమాసియాలో యుద్ధం నేపథ్యంలో వ్యూహాత్మకమైన హర్మూజ్ జలసంధి గుండా నౌకాయానం గణనీయంగా క్షీణించింది. ఈ సంఘర్షణ ప్రారంభమైనప్పటి నుంచి హర్మూజ్ జలసంధిలో రవాణా 90 శాతానికి పైగా పడిపోయింది. మార్చి 1 నుంచి ఏప్రిల్ 27 మధ్య హర్మూజ్ జలసంధి గుండా ప్రయాణిస్తున్న వాణిజ్య నౌకలపై దాడులు, వేధింపులు, ప్రమాదాల నుంచి త్రుటిలో తప్పిపోవడం వంటి 40కి పైగా సంఘటనలు జరిగాయి. ఈ మేరకు రాయల్ నేవీ నేతృత్వంలోని పర్యవేక్షణ సంస్థ అయిన యూకే మారిటైమ్ ట్రేడ్ ఆపరేషన్స్ (యూకేఎమ్‌టీఓ) ఓ ప్రకటనలో తెలిపింది. "పశ్చిమాసియా ఘర్షణల వల్ల హర్మూజ్ జలసంధి తీవ్రంగా ప్రభావితం అయ్యింది. ఆ జలసంధి గుండా

మిగతా 2లో..

## ఆర్టీసీ కార్మికుల సమ్మెకాలానికి జీతం

- మూడ్రోజుల సమ్మెలో పెట్టిన కేసుల ఎత్తివేత
- ఆర్టీసీ సంఘాలకు సీఎం రేవంత్ హామీ



హైదరాబాద్,మే 1(ప్రజాజ్యోతి: రాష్ట్రంలోని ఆర్టీసీ కార్మికులకు సీఎం రేవంత్ రెడ్డి గుడ్ న్యూస్ చెప్పారు. ఆర్టీసీ కార్మికుల 3 రోజుల సమ్మె కాలానికి వేతనాలు ఇవ్వాలని.. అలాగే, సమ్మె కాలంలో పెట్టిన కేసులు ఎత్తివేస్తామని తెలిపారు. శుక్రవారం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని జూబ్లీహిల్స్ నివాసంలో ఆర్టీసీ కార్మిక సంఘాల నాయకులు కలిశారు. ఈ సందర్భంగా ఆర్టీసీ కార్మికుల 3 రోజుల సమ్మె కాలానికి వేతనాలు ఇవ్వాలని, సమ్మె కాలంలో పెట్టిన కేసులు ఎత్తివేయాలని కార్మిక సంఘాల

మిగతా 2లో..



## అందుబాటులోకి సనత్‌నగర్

# టిమ్స్ ఓపీ సేవలు

- నెల రోజుల పాటు ట్రయల్స్ రన్ ప్రారంభం
- 22 విభాగాల్లో ప్రజలకు అందుబాటులో ఓపీ
- త్వరలో పూర్తి స్థాయిలో అన్నిరకాల సేవలు

పేద ప్రజలకు కార్పొరేట్ వైద్యం అందించాలనే లక్ష్యంతో తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా నిర్మించిన సనత్‌నగర్ టిమ్స్(తెలంగాణ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ సైన్సెస్)లో ప్రయోగాత్మకంగా ఓపీ సేవలు అందుబాటులోకి వచ్చాయి. వైద్యారోగ్య శాఖ ఆదేశాల మేరకు ప్రారంభమైన ఓపీ సేవలను నెల రోజుల పాటు ట్రయల్స్ రన్‌లో భాగంగా అమలు చేస్తున్నారు.

హైదరాబాద్,మే 1(ప్రజాజ్యోతి): ప్రాథమికంగా ఉదయం 9 గంటల నుంచి 11 గంటల వరకు ఓపీ చూస్తామని టిమ్స్ సనత్ నగర్ ఆసుపత్రి నోడల్ అధికారి డాక్టర్ మహబూబ్ ఖాన్ తెలిపారు. ఆస్పత్రిలో మెరుగైన వైద్య సేవలు అందుతాయన్న నమ్మకం ఉందని ఓపీ కోసం వచ్చినవారు చెబుతున్నారు. మొత్తంగా 22 విభాగాల్లో అందించే ఓపీ సేవలను ప్రజలు సద్వినియోగ చేసుకోవాలని ఆసుపత్రి వైద్యులు కోరారు. నెల రోజుల ట్రయల్స్ రన్‌లో భాగంగా లోటుపాట్లు ఉంటే తెలుసుకొని ఆ తర్వాత పూర్తి స్థాయిలో అన్నిరకాల సేవలు అందుబాటులో తెస్తామని చెప్పారు. సనత్‌నగర్ టిమ్స్ సూపర్‌స్పెషాలిటీ ఆసుపత్రిని రూ.1,100 కోట్లతో నిర్మించారు. త్వరలోనే ప్రారంభించేందుకు తెలంగాణ ప్రభుత్వం ఏర్పాట్లు చేస్తోంది. 1000 పడకలతో ఆధునిక వైద్య సేవల విభాగాలతో నిర్మించినట్లు అధికార వర్గాలు చెబుతున్నాయి. 2022 ఏప్రిల్‌లో ఆసుపత్రి నిర్మాణానికి

మిగతా 2లో..

## భగ్గుమన్న కమర్షియల్

# సిలిండర్

- 19 కిలోల సిలిండర్‌పై రూ.993 పెంపు
- రూ.3,071కి చేరుకున్న సిలిండర్ ధర
- హోటళ్లు, రెస్టారెంట్లు, ఫాస్ట్‌ఫుడ్ సెంటర్లపై తీవ్ర భారం



న్యూఢిల్లీ,మే 1(ప్రజాజ్యోతి): పశ్చిమాసియా ఉద్రిక్తతలు ప్రపంచ ఇంధన మార్కెట్లపై తీవ్ర ప్రభావం చూపుతున్నాయి. ఈ పరిణామాల ప్రభావం భారత్‌పై స్పష్టంగా కనిపిస్తోంది. ఇందనం సరఫరాలో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వస్తోంది. చమురు నౌకలను దిగ్బంధించారు. ఈ క్రమంలో కొరత అనివార్యంగా మారింది. ఈ క్రమంలో ముఖ్యంగా వాణిజ్య అవసరాల కోసం ఉపయోగించే 19 కిలోల ఎల్పీజీ గ్యాస్ సిలిండర్ ధర భారీగా పెరిగింది. దీంతో హోటళ్లు, రెస్టారెంట్లు, ఫాస్ట్‌ఫుడ్ సెంటర్లు, బేకరీలు వంటి వ్యాపారాలపై తీవ్ర ప్రభావం చూపనుంది. వాణిజ్య గ్యాస్ సిలిండర్ ధరను కేంద్ర ప్రభుత్వం ఒక్కసారిగా రూ.993 పెంచింది.

మిగతా 2లో..

## గ్యాస్ ధరల పెంపు.. ఎలక్షన్ బిల్లు

- ధరలపై తాము ముందే చెప్పాం
- పెట్రో, డీజిల్ బాదుడుకు సిద్ధంగా ఉండాలి
- గ్యాస్ ధర పెంపుపై రాహుల్ విమర్శలు



న్యూఢిల్లీ,మే 1(ప్రజాజ్యోతి): దేశంలో వాణిజ్య గ్యాస్ సిలిండర్ ధరలు రూ.993 మేర పెరగడంపై కాంగ్రెస్ నేత రాహుల్ గాంధీ కేంద్ర ప్రభుత్వంపై మండిపడ్డారు. త్వరలో పెట్రోల్, డీజిల్ వంతు వస్తుందని హెచ్చరించారు. ఎన్నికల తరువాత ధరాభారం పెరుగుతుందని తాను ముందే చెప్పిన

మిగతా 2లో..



## నేరగాళ్ల టెక్నాలజీ సవాల్‌గా మారింది

## దేశంలో పటిష్టంగా తెలంగాణ పోలీసింగ్

## డ్రగ్స్ నియంతరణకు మరింత కఠిన చర్యలు

## సీనియర్ ఐపీఎస్ అధికారి సీవీ ఆనంద్

## డీజీపీగా సీవీ ఆనంద్ ప్రమాణస్వీకారం

## నేర నియంత్రణలో ఆధునిక టెక్నాలజీ

# వినియోగం

హైదరాబాద్,మే 1(ప్రజాజ్యోతి): తెలంగాణ డీజీపీగా సీనియర్ ఐపీఎస్ అధికారి సీవీ ఆనంద్ బాధ్యతలు స్వీకరించారు. డీజీపీ కార్యాలయానికి చేరుకున్న ఆయనకు పోలీసు ఉన్నతాధికారులు సాదరంగా స్వాగతం పలికారు. కార్యాలయ ఆవరణలో పోలీసుల నుంచి ఆయన గౌరవ వందనం స్వీకరించారు. అనంతరం పండితులు వేద ఆశీర్వచనాలతో రాష్ట్ర డైరెక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్‌గా పదవీ బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రభుత్వ ఆశయాలు, ఆకాంక్షలు నెరవేరేలా కృషి చేస్తానన్నారు. శాంతి భద్రతల కోసం అహర్నిశలూ శ్రమిస్తానని చెప్పారు. కొత్త టెక్నాలజీని మరింతగా వాడుకుంటూ సమర్థంగా పని చేస్తామన్నారు. నేరాల దర్యాప్తులో తెలంగాణ పోలీసులు ఇప్పటికే ఉత్తమ

మిగతా 12లో..

## స్కామ్ రోడ్ల టెండర్లలో గోల్‌మాల్

- ఎక్సెస్ టెండర్లతో దోచుకునే ప్లాన్
- రేవంత్ రాకతో మళ్లీ మంచినీటి కష్టాలు
- టెండర్లను వెంటన రద్దు చేయాలన్న హరీష్



హైదరాబాద్,మే 1(ప్రజాజ్యోతి): కాంగ్రెస్ ప్రభుత్వం చేపట్టిన పలు టెండర్లపై బీఆర్ఎస్ నేత మాజీ, ఎమ్మెల్యే హరీశ్ రావు తీవ్ర విమర్శలు చేశారు. గత అసెంబ్లీ సమావేశాల వేళ తాను

మిగతా 12లో..

## వడగాలులపై హీట్ వేవ్ యాక్షన్ ప్లాన్



హైదరాబాద్,మే 1(ప్రజాజ్యోతి: రాష్ట్రంలో పెరుగుతున్న ఎండలు, వడగాలుల నుంచి ప్రజలను రక్షించవలసిన బాధ్యత ప్రభుత్వంపై ఉందని, ఆమేరకు సంబంధిత శాఖలు పకడ్బందీగా చర్యలు తీసుకోవాలని రెవెన్యూ , హౌసింగ్, సమాచార పౌరసంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అధికారులను ఆదేశించారు. ఈ ఏడాది -2026లో ఎండలు , వడగాలులు అధికంగా వీచే అవకాశం ఉందని, జూన్ 15 వరకు కూడా అధిక ఉష్ణోగ్రతలు ఉంటాయని , ఐఎండి హెచ్చరికల నేపథ్యంలో తీసుకోవలసిన చర్యలపై 20 సంబంధిత శాఖలతో

మిగతా 2లో..

### తాగునీటి సమస్య రాకుండా చూడాలి

### చలివేంద్రాలు, మజ్జిగ కేంద్రాలు. ఓఆర్ఎస్ ప్యాకెట్ల సరఫరా

### ప్రకృతి విపత్తుల వల్ల నష్టం జరిగితే 15 రోజుల్లో నివేదికలు

### హీట్ వేవ్‌పై 20 విభాగాలతో సమీక్షించిన మంత్రి పొంగులేటి

## ఔటర్ రింగ్‌రోడ్డుపై ఘోర ప్రమాదం

- ఆగివున్న లారీని వేగంగా ఢీకొన్న కారు
- ఆరుగురు అక్కడిక్కడే మృతి.. మరొకరి పరిస్థితి విషయం
- మృతులంతా యాదగిరిగుట్టు వెళ్లి వస్తుండగా ప్రమాదం

హైదరాబాద్,మే 1(ప్రజాజ్యోతి): శంషాబాద్ సమీపంలోని ఔటర్ రింగ్ రోడ్డుపై శుక్రవారం ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. ఆగి ఉన్న లారీని కారు ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో ఆరుగురు అక్కడికక్కడే మృతి చెందారు. మరొకరు తీవ్రంగా గాయపడ్డారు. వారి పరిస్థితి విషమంగా ఉందని తెలుస్తోంది. మృతుల్లో ఇద్దరు చిన్నారులు ఉన్నారు. లారీ వెనుక భాగంలో కారు



మిగతా 2లో..

# సంపాదకీయం

## అప్పులు తీర్చడమెలా..అన్న ఆలోచనేదీ?

అప్పులు తీర్చడమెలా..రాష్ట్రాన్ని ఆర్థికంగా బలోపేతం చేయడమెలా .. అన్న ఆలోచన ప్రభుత్వాలు చేయడం లేదు. కెసిఆర్ చేసిన అప్పుల గురించి ప్రశ్నించినప్పుడు ఆస్తులు సృష్టిస్తున్నామని అనేవారు. ఎపిలో చంద్రబాబుది కూడా అదే పాలసీ. కెసిఆర్ అప్పులు చేసి దివాళా తీసాడని ఆరోపించి, అధికారం చేపట్టిన రేవంత్ రెడ్డి అంతకు మించిన అప్పులు చేస్తున్నారు. చంద్రబాబు కూడా అదే కోవలో ఉన్నారు. జీతాలు, భత్యాలకు డబ్బులు లేవు. ఉచిత పథకాలకు మాత్రం చేతికి ఎముక లేదన్నంతగా దోచిపెడు తున్నారు. ఈ లెక్కన మరో వదందేళ్లయినా అప్పులు తేరవు. వీరు సృష్టించిన ఆస్తులు అప్పులు తీర్చలేవు. ఉన్న భూములను తెగనమ్మేస్తున్నారు. ప్రధానంగా ఖర్చులు తగ్గించుకుని అప్పులు లేకుండా చేసుకునే ప్రణాళికలు రచించాలి. అప్పులు తీర్చడం ప్రథమ కర్తవ్యం కావాలి. ఇందుకోసం కఠిన నిర్ణయాలు తీసుకోవాల్సిన అవసరం ఉంది. ప్రజలు అధికారం అప్పగించింది అప్పులు చేయడానికి కాదని గుర్తించాలి. పాలన పేరుతో రాష్ట్రాలను దివాళా తీయించే అధికారం రేవంత్‌కి, చంద్రబాబుకు లేదు. అలాగే దేశాన్ని అప్పుల ఊబిలోకి నెట్లే ప్రయత్నాలను మోడీ కూడా సమర్థించరాదు. 2047 నాటి 3 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా నిర్మించటం విజన్ డాక్యుమెంట్ లక్ష్యం కనుక, మనం వ్యవసాయరంగంలో అగ్రభాగాన ఉన్నాం కనుక వ్యవసాయోత్పత్తులు, అనుబంధ రంగాలను బలోపేతం చేసుకుంటూ పోతే, ఆర్థికంగా ఎదగడానికి నిచ్చెనగా మారగలదు. దీనికోసం ప్రధానంగా సేవలు, పారిశ్రామిక రంగంపై దృష్టి కేంద్రీకరించాలి. మద్దతుగా వ్యవసాయరంగాన్ని ఆధునీకరించాలి. రైతులు పండించిన ధాన్యాన్ని సక్రమంగా కొనడం లేదు. దానిని ప్రజలకు చేరవేయడం లేదు. గతంలో లాగా చెట్టుపేరు చెప్పి కాయలు అమ్ముకునే దుస్థితి రాకుండా చూసుకోవాలి. ఉచిత పథకాలు రాష్ట్రాల, దేశ ఆర్థిక వ్యవస్థను సర్వనాశనం చేస్తున్నా.. అధికారంలో ఉన్నవారు పట్టించుకోక పోవడం వల్లనే రాష్ట్రాలు అప్పుల ఊబిలో కూరుకు పోయాయి. నెలనెలా వడ్డీలకే వేలకోట్లు తగలేయడం వల్ల ఒక్క అభివృద్ధి పని జరగడం లేదు. రాష్ట్రాలు ఆర్థికంగా దివాళా తీస్తున్నా, జీతాలు కూడా ఇవ్వలేని దుస్థితిలో ఉన్నా కేంద్రం పట్టించుకోవడం లేదు. తెలంగాణలో ఇప్పుడు జీతాలు కూడా అప్పులు చేసి ఇవ్వాల్సి వస్తోంది. విపక్షంలో ఉన్నవారు మరిన్ని ఉచిత పథకాల గురించి డిమాండ్ చేస్తున్నారు. ఈ పథకాలు కొంప ముంచుతున్నా ,రాష్ట్రాలను దివాళా తీయిస్తున్నా పాలకులు పట్టించుకోవడం లేదు. అభివృద్ధిని పక్కనపెట్టి ఎన్నికల్లో ప్రయోజనం పొందడానికే ఉచితాల మీద ఉచితాలు ప్రకటిస్తున్నారు. వీటివలన పేదలకు చెప్పుకోదగిన శాశ్వత ప్రయోజనం దక్కడం లేదు. ప్రభుత్వాలు ఆర్థికంగా దివాలా తీస్తున్నాయి. ఖర్చులు తగ్గించుకోవడం కోసం ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, ఎంపిలకు ముందు పెన్షన్లు రద్దు చేయాలి. రాజకీయ ప్రాపకం కోసం అందరికీ కేబినేట్ హోదాతో సలహాదారులను నియించుకోవడం పక్కన పెట్టాలి. అలాగే వీరి జీతభత్యాలను కూడా కనీసానికి తగ్గించాలి. లక్షల కోట్లు అప్పులు తెచ్చి, వడ్డీలు కట్టలేక, ఉద్యోగుల జీతాలు కూడా భారమై ప్రభుత్వాలు నవ్వుల పాలవుతున్న వేళ, సలహాదారులకు లక్షల్లో జీతాలు తగలేయడం సరికాదు. ఇందుకోసం ఉన్న భూములను తెగనమ్మడం, లిక్కర్ ధరలు పెంచడం, భూముల రిజిస్ట్రేషన్ ధరలు పెంచడం, పరోక్షంగా పన్నులు బాదడం వంటి చర్యలకు ఒడిగడుతున్నారు. ఉచిత రేషన్, ఉచిత గ్యాస్, ఉచిత ఇల్లు, ఉచిత బియ్యం, ఉచితంగా పెన్షన్ వంటివన్నీ ఖజానాను దివాళా తీయిస్తున్నాయి. ఇందులో అసలు లబ్ధిదారుల కన్నా అనర్హులే ఎక్కువ మంది ఉన్నారు. సంక్షేమం అవసరమే కానీ మోతాదు మించకుండా చూసుకోవడం కూడా ముఖ్యమే. తాజాగా తెలంగాణలో మరో ఇద్దరు సలహాదారులను నియమించారు. ఇప్పటికే ఉన్నవారికి తోడు మరో ఇద్దరికి పునరావసం కల్పించాల్సిన అసవరం ఏమొచ్చింది. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన ఈ రెండున్నరేండ్లలో 14మంది సలహాదారులుగా నియమితులయ్యారంటే..వారు ఏంచేస్తారని జనం ప్రశ్నించాలి. వీరంతా క్యాబినెట్ హోదా ఉన్నవారే కావడంతో జీతాలు, భత్యాలు సరేసరి. ప్రభుత్వంలో క్యాబినెట్ మంత్రుల సంఖ్యకు దాదాపు సమానంగా సలహాదారులు ఉన్నారు. వీరంతా లక్షలకు లక్షల జీతాలు, భత్యాలూ అందుకుంటున్నారు. సలహాదారులు రాష్ట్ర ఖజానాకు తీవ్ర ఆర్థికనష్టం కలిగిస్తున్నారని ఎన్నికల ముందు చెప్పిన రేవంత్.. ఇప్పుడు మళ్లీ పలువురిని సలహాదారులుగా నియమించారు. అప్పులు తెచ్చి మరీ సలహాదారులకు జీతభత్యాలు ఇవ్వాల్సిన పరిస్థితి ఏర్పడింది. అసలు ఇంతమంది సలహా దారులను ఎందుకు నియమిస్తున్నారు. వారు ఏం చేస్తున్నారనేది ఎవరికీ అంతుచిక్కడం లేదు. ఉద్యోగ విరమణ పొందిన అధికారులకు పోస్టులు సృష్టించిమరీ ఎందుకు నియమిస్తున్నారన్నది అర్థం కాదు. కెసిఆర్ చేసిన పనినే రేవంత్ కూడా చేస్తున్నారు. సూర్యదేవర ప్రసన్నకుమార్‌ను ఆగమేఘాల పై ఢిల్లీ నుంచి తీసుకొచ్చి బాధ్యతలు అప్పజెప్పారు. తాజాగా విహెచ్‌ను, రిటైర్డ్ డిజిపి శివప్రసాద్ రెడ్డిని సలహాదారులుగా నియమించారు. సలహాదారుల పోస్టులను కాంగ్రెస్ ప్రభుత్వం రాజకీయ పునరావాసం కోసం వాడుకొంటు న్నది. సీఎంగా రేవంత్‌రెడ్డి ప్రమాణస్వీకారం చేశారు. తర్వాత మూడు రోజులకే ఏడుగురు సలహాదారు లను తొలగించారు. 'రాష్ట్ర ఖజానాకు తీవ్ర ఆర్థికనష్టం కలిగించడంలో సలహాదారుల పాత్ర ఉన్నదని ఆనాడు చెప్పారు. జనవరి 20న అంటే అధికారంలోకి వచ్చిన నెలన్నరకు సీఎం తనకు నమ్మకస్తుడైన వేం నరేందర్‌రెడ్డిని ప్రధాన సలహాదారుగా నియమించారు. క్యాబినెట్ హోదా కల్పించారు. కాంగ్రెస్ సీనియర్ నాయకుడు ష బ్బీర్ అలీకి ఎస్సీ, ఎస్టీ, మైనారిటీ, ఓబీసీ శాఖల ప్రధాన సలహాదారుగా, మరో సీనియర్ నేత హర్కర వేణుగోపాల్‌ను ప్రొటోకాల్, ప్రజాసంబంధాల సలహాదారుగా నియమించి క్యాబినెట్ హోదా ఇచ్చారు. పార్లమెంటు ఎన్నికల ముందు బీజేపీ నుంచి కాంగ్రెస్‌లో చేరిన ఏపీ జితేందర్‌రెడ్డిని ఢిల్లీలో తెలంగాణ ప్రభుత్వ సలహాదారుగా, బీఆర్ఎస్ నుంచి వచ్చిన పోచారం శ్రీనివాసరెడ్డిని వ్యవసాయ శాఖ సలహాదారుగా, బీఆర్ఎస్ నుంచి కాంగ్రెస్‌లోకి వెళ్లిన కేశవరావును పబ్లిక్ ఎఫైర్స్ సలహాదారుగా నియమించారు. మరో మాజీమంత్రి సుదర్శన్ రెడ్డిని కూడా సలహాదారుగా నియమించారు. వీరంతా ఏం సలహాలు ఇస్తారు. తెలంగాణ గట్టెక్కడానికి ఏం చేస్తారన్నది ప్రశ్న. ఖజానాకు గండిపడుతుంటే కొత్తగా ఖర్చులు చేయడం వల్ల ప్రజలపై భారం పడుతుంది. దీనిని లోచించాలి. ఇలాంటి వారిని ప్రజల నెత్తిన రుద్దడం సరికాదు. ఖర్చులు తగ్గించడానికి అవసరమైతే ఓ కన్సల్టెన్సీని నియమించడం మంచిదేమో.

## ఔటర్ రింగ్‌రోడ్డుపై ఘోర ప్రమాదం

మొదటిపేజీ తరువాయి..

ఇరుక్కుపోయి, నుజ్జునుజ్జు అయ్యింది. ఈ ప్రమాదంపై సమాచారం అందుకోగానే పోలీసులు ఘటన స్థలానికి చేరుకుని సహాయక చర్యలు చేపట్టారు. లారీ వెనుక భాగంలో ఇరుక్కుపోయిన కారును యంత్రాల సహాయంతో బయటకు తీసారు. పెద్ద గోల్కొండ ఓఆర్ఆర్ ఎగ్జిట్ 16వ వద్ద ఈ ప్రమాదం జరిగింది. ప్రమాదానికి గురైన కారు నెంబర్ ఆధారంగా వివరాలు సేకరిస్తున్నామని పోలీసులు వెల్లడించారు. ఈ ప్రమాదంపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. యాదగిరిగుట్ట వెళ్లి వస్తుండగా ఈ ప్రమాదం జరిగిందని పోలీసులు వివరించారు.

మృతదేహాలను అతికష్టం మీద వాహనం నుంచి వెలికి తీశారు. ప్రమాద సమయంలో కారులో ఏడుగురు ఉన్నారు. అతి వేగమే ప్రమాదానికి కారణంగా తెలుస్తోంది. మృతులంతా సిరిసిల్లకు చెందిన వారిగా పోలీసులు గుర్తించారు.

# భగ్గుమన్న కమర్షియల్ సిలిండర్

మొదటిపేజీ తరువాయి..

ఈ పెంపుతో హైదరాబాద్‌లో కమర్షియల్ సిలిండర్ రేటు రూ.3,315కు చేరింది. ఢిల్లీలో 19 కిలోల సిలిండర్ ధర



రూ.3,071కి చేరుకుంది. ఢిల్లీలో వాణిజ్య ఎల్‌పీజీ సిలిండర్ ధర గతంలో రూ. 2,078.50 ఉండేది. అదేవిధంగా, ముంబైలో వాణిజ్య ఎల్‌పీజీ సిలిండర్ ధర రూ.2,031 నుంచి రూ. 3,024కు పెరిగింది. ఇక 5 కిలోల సిలిండర్ ధర రూ.914.50కి పెరిగింది. ముఖ్యంగా పశ్చిమాసియాలో ఉద్రిక్తతలు ప్రారంభమైన ఫిబ్రవరి 28 నుంచి 19 కేజీల వాణిజ్య ఎల్పీజీ సిలిండర్ ధరలను మూడుసార్లు పెంచింది కేంద్రం. మొదట మార్చిలో రూ.144 పెరగగా, ఏప్రిల్ 1న దాదాపు రూ.200 మేర పెరిగింది. అంతర్జాతీయ మార్కెట్లలో ముడి చమురు ధరలు పెరగడం, సరఫరా ఇబ్బందులు, పశ్చిమాసియా ప్రాంతంలో యుద్ధ పరిస్థితులు వంటి అంశాలు ఈ పెంపునకు ప్రధాన కారణాలుగా తెలుస్తోంది. వాణిజ్య సిలిండర్ ధరలు భారీగా పెరిగినా.. గృహ వినియోగానికి ఉపయోగించే ఎల్పీజీ సిలిండర్ ధరల్లో ఎలాంటి మార్పులు లేవని కేంద్ర ప్రభుత్వం స్పష్టం చేసింది. దీంతో సాధారణ ప్రజలకు కొంత ఊరట లభించింది. గృహ వినియోగ సిలిండర్ ధరలను స్థిరంగా ఉంచడం ద్వారా ప్రజలపై ఆర్థిక భారం పడకుండా కేంద్ర ప్రభుత్వం జాగ్రత్తలు తీసుకుంటోంది. ఇదిలా ఉండగా.. పెట్రోల్, డీజిల్ రిటైల్ ధరలు కూడా యథాతథంగా ఉన్నాయి. మరోవైపు, విమానయాన రంగానికి పెద్ద ఊరటనిస్తూ దేశీయ విమానయాన సంస్థలకు ఏవియేషన్ టర్బైన్ ఫ్యూయల్ ధరల్లోనూ కేంద్రం ఎలాంటి మార్పులు చేయలేదు.

# అందుబాటులోకి సనత్‌నగర్ టిమ్స్ ఓపీ సేవలు

మొదటిపేజీ తరువాయి..

గత బీఆర్ఎస్ ప్రభుత్వం శ్రీకారం చుట్టింది.22.6 ఎకరాల స్థలంలో 11,68,344 చదరపు అడుగుల్లో సనత్‌నగర్ టిమ్స్ ఆసుపత్రి నిర్మాణం చేపట్టారు. తొలుత జీ౯ పద్ధతిలో నిర్మించాలని అనుకున్నప్పటికీ నిర్మాణ స్థలం ఫ్లైయింగ్ జోన్(విమానాలు ఎగిరే ప్రాంతం)లో ఉన్నందున జీ౫కు అధికారులు తగ్గించారు. నాలుగు బ్లాకులుగా నిర్మించిన ఆసుపత్రిలో ఎన్నో రకాల ప్రత్యేకతలు ఉండటం విశేషం. ప్రధాన భవనంలోని బ్లాక్-ఎలో ఎమర్జెన్సీ సేవల విభాగం, 15 ఆపరేషన్ థియేటర్లు, 30 ఐసీయూ(ఇంటెన్సివ్ కేర్ యూనిట్లు) విభాగాలు ఉన్నాయి. బ్లాక్-బిలో ఓపీడీ నమోదు విభాగం, కార్డియాక్ ఆపరేషన్ థియేటర్, క్యాథ్ ల్యాబ్, సెంట్రలైజ్డ్ ఫార్మసీ, బ్లాక్-సిలో రేడియాలజీ విభాగం, పాథలాజికల్ ల్యాబ్స్, బ్లాక్-డిలో పరిపాలన, అకడమిక్ బ్లాక్, ఆడిటోరియం ఏర్పాటు చేశారు. తొలిసారిగా సనత్‌నగర్ టిమ్స్‌లో సెంటర్ ఫర్ ఎక్సలెన్సీ కార్డియాక్ సైన్సెస్, ఆర్గాన్ ట్రాన్స్‌ప్లాంట్ విభాగాన్ని ఏర్పాటు చేయడం ఇక్కడ విశేషం. అవయవయాల ట్రాన్స్‌ప్లాంటేషన్ శస్త్ర చికిత్సల కోసం ప్రత్యేక విభాగం పనిచేయనుంది. రోగులు, వారి సహాయకులు, వైద్య సిబ్బంది రాకపోకలు సాగించేలా 30 వరకు లిఫ్టులు ఉన్నాయి.

ఆసుపత్రి ఆవరణలో మూడెకరాల స్థలాన్ని పార్కింగ్‌కు కేటాయించారు. పేషెంట్లతో వచ్చిన వారు ఉండేందుకు సౌకర్యంగా ధర్మశాల నిర్మించారు. ఇందులో మంచి కార్ట్స్ అందుబాటులో ఉన్నాయని సనత్‌నగర్ టిమ్స్ నోడల్ అధికారి మహబూబ్‌ఖాన్ తెలిపారు. అక్కడే ఉంటే రోగికి ఏది జరిగినా వెంటనే చేరవేసేలా సరికొత్త కమ్యూనికేషన్ వ్యవస్థను ఏర్పాటు చేసినట్లు ఆయన వెల్లడించారు.

# వడగాలులపై హీట్ వేవ్ యాక్షన్ ప్లాన్

మొదటిపేజీ తరువాయి..

మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి శుక్రవారం సచివాలయంలోని తన కార్యాలయంలో సమీక్షాసమావేశం నిర్వహించారు. తెలంగాణ రాష్ట్ర విపత్తుల నిర్వహణ శాఖ, ఇండియన్ మెట్రాలాజికల్ శాఖ కలిసి సమగ్ర తెలంగాణ స్టేట్ హీట్‌వేవ్ యాక్షన్ ప్లాన్ -2026 ను రూపొందించాయని ఈ సందర్భంగా హీట్ వేవ్ యాక్షన్ ఎ÷-లాన్ -2026ను మంత్రిగారు విడుదల చేశారు. సమావేశంలో మంత్రి మాట్లాడుతూ ఈ 45 రోజుల్లో రాష్ట్రంలో గ్రామీణ పట్టణప్రాంతాల్లో ఎక్కడకూడా త్రాగునీటి కొరత రాకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని ముఖ్యంగా మోటార్లు కాలిపోతే 24 గంటల్లో మరమ్మతులు చేపట్టి నీటి సరఫరాకు ఆటంకం లేకుండా చూసుకోవాలన్నారు. హైదరాబాద్ నగరంలో డిమాండ్‌కు అనుగుణంగా ట్యాంకర్ల ద్వారా నీటి సరఫరా చేస్తున్నామని రోజుకు 14 గంటలు ఫిల్లింగ్ చేసి 15వేల ట్యాంకర్ల ద్వారా నీటిని సరఫరా చేస్తున్నామని తెలిపారు. అన్నిశాఖలు ముఖ్యంగా పంచాయితీ రాజ్, మున్సిపల్ ,హెల్త్ సమన్వయం చేసుకొని పనిచేయాలన్నారు. ప్రకృతి విపత్తుల వల్ల నష్టపోయిన బాధితులను ఆదుకోవడానికి వీలుగా 15 రోజుల్లోగా ప్రభుత్వానికి నివేదికలను పంపించాలని అధికారులను ఆదేశించారు. వడగాలుల ప్రభావం సామాన్యప్రజలపై పడకుండా అన్ని చర్యలు తీసుకోవాలని అయినా కూడా అనుకోని పరిస్థితులలో ఎవరైనా చనిపోతే మానవతా దృక్పథంతో వ్యవహరించి తక్షణం ఎక్స్ గ్రేషియో అందించేలా చర్యలు తీసుకోవాలన్నారు. రాష్ట్రంలో నల్గొండ మంచిర్యాల సూర్యాపేట పెద్దపల్లి జగిత్యాల ఖమ్మం వరంగల్ కరీంనగర్ మహబూబాబాద్ జిల్లాల్లో వడగాల్పుల ప్రభావం అధికంగా ఉంటుందని ఈ జిల్లాల్లో ప్రత్యేక చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. గ్రామీణ ప్రాంతాల్లో పిల్లలు చెరువులు, కుంటల వద్దకు వెళ్లి ఆడుకుంటూ ప్రమాదాలకు గురౌతున్నారని అందువల్ల ఆయా ప్రాంతాలలో ఎన్‌డిఆర్ఎఫ్, ఎస్ డి ఆర్ ఎఫ్, పోలీస్ , రెవెన్యూ విభాగాలు ప్రత్యేక చర్యలు తీసుకోవాలన్నారు.

ఎండలకు సంబంధించిన సమాచారం, అధిక ఉష్ణోగ్రతల వేళ ప్రజలు పాటించాల్సిన జాగ్రత్తలు, కూల్ వార్డుల ఏర్పాటు, ఆసుపత్రులలో ఏ÷ర్ సేఫ్టీ ఆడిట్ నిర్వహణ వంటి అంశాలపై చర్యలు చేపట్టాలని ప్రజా ఆరోగ్య కేంద్రాలు, ఆస్పత్రులలో ఓఆర్ఎస్ ప్యాకట్లను అందుబాటులో ఉంచాలని అదేవిధంగా వేడి ప్రదేశాలలో పనిచేసే కార్మికులను రెండు బృందాలుగా విభజించి కనీసం గంట లేదా రెండు గంటల విశ్రాంతి ఇచ్చేలా రొటేషన్ పద్ధతి అవలంభించేలా పరిశ్రమలకు సూచించాలన్నారు. బస్టాండ్లు, మార్కెట్లు, పర్యాటక కేంద్రాలు, ప్రార్ధనా స్థలాల వంటి పబ్లిక్ ప్రాంతాలలో అవసరమైన షెల్టర్లు, త్రాగునీరు, వేసవిలో తీసుకోవాల్సిన జాగ్రత్తలపై పబ్లిక్ అడ్రస్ సిస్టమ్,ఎల్ ఇ డి స్క్రీన్ల ద్వారా ప్రచారం కల్పించాలని స్థానిక సంస్థలు, మున్సిపాల్టీలు ముందుజాగ్రత్తలు తీసుకోవాలని తెలిపారు.

# పశ్చిమాసియాలో ఉద్రిక్తతలు..

మొదటిపేజీ తరువాయి..

ప్రయాణించే నౌకలు, అందులోని సిబ్బంది నేరుగా దెబ్బతిన్నారు. అదే సమయంలో అనేక నౌకలపై దాడులు జరిగాయి. వాటిని హర్మ్యాజ్ నుంచి బలవంతం వెనక్కి వెళ్లేలా దాడులు చేశారు. వాణిజ్య నౌకలపై ప్రత్యక్ష దాడులకు సంబంధించిన కనీసం 26 సంఘటనలు జరిగాయి" అని యూకే మారిటైమ్ ట్రేడ్ ఆపరేషన్స్ ప్రకటనలో పేర్కొంది. పశ్చిమాసియాలో సంక్షోభం కారణంగా 850- 870 పెద్ద వాణిజ్య నౌకలు గల్ఫ్‌లోనే చిక్కుకుపోయాయని యూకే మారిటైమ్ ట్రేడ్ ఆపరేషన్స్ హెడ్ కమాండర్ జో బ్లాక్ తెలిపారు. ఈ ఇరుకైన జల మార్గంలో భద్రతాపరమైన ప్రమాదాల వల్ల అవి సురక్షితంగా బయటకు వెళ్లలేకపోతున్నాయని పేర్కొన్నారు. తమ మొదటి ప్రాధాన్యం సముద్రయాన సిబ్బంది భద్రత, రక్షణేనని వెల్లడించారు. సుమారు 20,000 మంది నావికులు ఎక్కడికీ వెళ్లలేని నౌకల్లో చిక్కుకుపోయారని స్పష్టం చేశారు. నౌకల్లోని సిబ్బంది తరచుగా మారడం లేదన్నారు. దీంతో వారిపై ఒత్తిడి పెరుగుతోందని చెప్పారు. ఈ పరిస్థితి ఎక్కువ కాలం కొనసాగితే సముద్రయాన సిబ్బంది మానసిక ఆరోగ్యంపై ప్రభావం పడుతుందని హెచ్చరించారు. 9/11 దాడుల అనంతరం యూకే మారిటైమ్ ట్రేడ్ ఆపరేషన్స్ ప్రారంభమైంది. రాయల్ నేవీ మద్దతుతో ఇది పనిచేస్తోంది. ఎర్ర సముద్రం, గల్ఫ్ ప్రాంతం, ఉత్తర హిందూ మహాసముద్రంలో రవాణా చేసే నౌకలకు కీలకమైన సముద్ర భద్రతా సమాచార కేంద్రంగా సేవలు అందిస్తోంది. ఏఐఎస్ ట్రాకింగ్ వ్యవస్థలు, ఓడల స్వచ్ఛంద నివేదికలు, ఓపెన్ సోర్స్



ఇంటెలిజెన్స్‌పై ఆధారపడే ఈ సంస్థ, గతంలో సోమాలియా సముద్రపు దొంగల ఘటనలు, ఎర్ర సముద్రంలో ఇటీవలి ముప్పుల సమయంలో కీలక పాత్ర పోషించింది. ఫిబ్రవరి 28న అమెరికా, ఇజ్రాయెల్ సంయుక్తంగా ఇరాన్‌పై దాడులు జరిపాయి. ఈ దాడుల్లో ఇరాన్ సుప్రీం లీడర్ అలీ ఖమేనీ మరణించారు. దీంతో అమెరికా- ఇజ్రాయెల్, ఇరాన్ మధ్య ఉద్రిక్తతలు పెరిగాయి. దీనికి ప్రతిగా టెహ్రాన్ పశ్చిమాసియాలోని ఇజ్రాయెల్, అమెరికా ఆస్తులపై ప్రతీకార దాడులు చేసింది. ఈ ఉద్రిక్తతలకు ముందు హర్మ్యాజ్ జలసంధి గుండా ప్రతిరోజూ సుమారు 130 నౌకలు ప్రయాణించేవి. అయితే ఇప్పుడు ఆ సంఖ్య రోజుకు 10 కంటే తక్కువకు పడిపోయింది. దీంతో ప్రపంచంలోని అత్యంత కీలకమైన సముద్ర మార్గాలలో ఒకటైన హర్మ్యాజ్ జలసంధి దాదాపుగా స్తంభించిపోయింది. హర్మ్యాజ్ జలసంధి ఒక కీలకమైన ప్రపంచ ఇంధన రవాణా మార్గం. వాషింగ్టన్, టెహ్రాన్‌ల మధ్య కొనసాగుతున్న ఉద్రిక్తతల కారణంగా ఈ మార్గంలో ప్రపంచ వాణిజ్యం, ఇంధన సరఫరా గొలుసులపై తీవ్ర అంతరాయాలు ఏర్పడ్డాయి.

## పెట్రో ధరలు పెంచడం లేదు

మొదటిపేజీ తరువాయి..

కొనసాగుతాయని స్పష్టం చేసింది. అంతర్జాతీయ మార్కెట్‌లో ముడి చమురు ధరల ఒడిదొడుకులు, ప్రభుత్వ పన్నుల సవరణలు జరిగినప్పటికీ, సామాన్య వినియోగదారులపై అదనపు భారం పడకుండా చమురు సంస్థలు జాగ్రత్తలు తీసుకుంటున్నాయి. ప్రభుత్వం ఇటీవల ఎక్సైజ్ సుంకంలో కొన్ని మార్పులు చేసినప్పటికీ, ఆ ప్రభావాన్ని వినియోగదారులకు బదిలీ చేయకూడదని ప్రభుత్వం, చమురు కంపెనీలు నిర్ణయించాయి. ఇంధన సరఫరా గొలుసులో స్థిరత్వాన్ని కాపాడతామని, పంపిణీలో ఎలాంటి ఆటంకాలు లేకుండా చూస్తామని ఇండియన్ ఆయిల్ కార్పొరేషన్ హామీ ఇచ్చింది. ప్రస్తుతం నిత్యావసర వస్తువుల ధరలు పెరుగుతున్న తరుణంలో, ఇంధన ధరలు పెరగకపోవడం అనేది రవాణా రంగంపై సానుకూల ప్రభావం చూపుతుంది. తద్వారా కూరగాయలు, ఇతర నిత్యావసరాల రవాణా ఖర్చులు పెరగకుండా ఉంటాయి. అంతర్జాతీయంగా ఇరాన్-అమెరికా మధ్య ఉద్రిక్తతలు, కాల్పుల విరమణ వంటి పరిణామాల వల్ల చమురు మార్కెట్‌లో అనిశ్చితి నెలకొన్నప్పటికీ, దేశీయంగా ధరలను నియంత్రణలో ఉంచడం గమనార్హం.

## పెండింగ్ చలాన్లపై కోర్టు ధిక్కరణ

మొదటిపేజీ తరువాయి..

చేయొద్దని ఈ ఏడాది జనవరి 20న హైకోర్టు ఉత్తర్వులు ఇచ్చింది. అయితే ఏప్రిల్ 9న మల్లికార్జున అనే వ్యక్తి బైక్‌ను పోలీసులు సీజ్ చేశారు. హైకోర్టు ఉత్తర్వులను ధిక్కరించారని ఆరోపిస్తూ కోర్టుధిక్కరణ పిటిషన్ దాఖలైంది. హోంశాఖ సెక్రటరీ, డీజీపీ, ట్రాఫిక్ అదనపు సీపీ, రవాణా శాఖ కమిషనర్‌లను ప్రతివాదులుగా పిటిషనర్ చేర్చారు. పిటిషనర్ తరఫున వాదనలు వినిపించిన న్యాయవాది విజయ్ గోపాల్.. హైకోర్టు ఉత్తర్వులను పోలీసులు అమలు చేయడం లేదని కోర్టు దృష్టికి తీసుకెళ్లారు. వాహనం ఆర్సీ బుక్‌ను చూపించినా ట్రాఫిక్ పోలీసులు అంగీకరించడం లేదని న్యాయవాది తెలిపారు. ఈ క్రమంలో ప్రతివాదులకు నోటీసులు జారీ చేసిన హైకోర్టు కౌంటర్ దాఖలు చేయాలని ఆదేశించింది. తదుపరి విచారణను వచ్చే నెల 19కి హైకోర్టు వాయిదా వేసింది.


## ఆర్టీసీ కార్మికుల సమ్మెకాలానికి జీతం

మొదటిపేజీ తరువాయి..

ప్రతినిధులు సీఎం రేవంత్ రెడ్డికి విజ్ఞప్తి చేశారు. కార్మిక సంఘాల నేతల అభ్యర్థనపై సీఎం రేవంత్ రెడ్డి సానుకూలంగా స్పందించారు. సమ్మె కాలానికి 3 రోజుల వేతనం ఇచ్చేందుకు, కేసుల ఎత్తివేతకు అంగీకరించారు. ఈ మేరకు సమ్మె కాలంలో వేతనం, కేసుల ఎత్తివేతకు వెంటనే చర్యలు తీసుకోవాలని మంత్రి పొన్నం ప్రభాకర్, అధికారులను ఆదేశించారు. దీంతో తమ సమస్యల పరిష్కారం కోసం చొరవ చూపించినందుకు సీఎంకి కార్మిక సంఘాల ప్రతినిధులు ధన్యవాదాలు తెలిపారు. డిమాండ్ల పరిష్కారం కోసం ఇటీవల తెలంగాణ ఆర్టీసీ కార్మికులు సమ్మెకు దిగిన విషయం తెలిసిందే. మూడు రోజుల పాటు సమ్మె చేశారు. దీంతో రంగంలోకి దిగిన ప్రభుత్వం ఆర్టీసీ కార్మికులతో చర్చలు జరిపింది. చర్చలు సఫలం కావడంతో ఆర్టీసీ కార్మికులు సమ్మె విరమించారు.

## గ్యాస్ ధరల పెంపు.. ఎలక్షన్ బిల్లు

మొదటిపేజీ తరువాయి..



విషయాన్ని గుర్తు చేశారు. ఇది ఎలక్షన్ బిల్లు అని వ్యాఖ్యానించారు. ఎక్స్ వేదికగా ఈ మేరకు పోస్టు పెట్టారు. కమర్షియల్ ఎల్‌పీజీ సిలిండర్ ధర మునుపెన్నడూ చూడని స్థాయిలో ఒక్కసారిగా పెరిగాయని రాహుల్ గాంధీ విమర్శించారు. ఫిబ్రవరి నుంచి ఇప్పటివరకూ రూ.1380ల మేర ధర పెరిగిందని అన్నారు. కేవలం మూడు నెలల్లోనే ధర 81 శాతం మేర పెరిగిందని వివరించారు. ఎన్నికల తరువాత ఇలా జరుగుతుందని తాను ముందే చెప్పానని గుర్తు చేశారు. 'టీ స్టాల్స్, ధాబాలు, బేకరీ, స్వీట్ షాపులు.. ఇలా అందరిపైనా భారం పెరిగింది. చివరకు మీ ఆహార ఖర్చులపైనా ప్రభావం పడుతుంది. మొదట ఎల్‌పీజీ గ్యాస్ వంతు.. ఆ తరువాత పెట్రోల్-డీజిల్ ధరల వంతు వస్తుంది' అని అన్నారు. ఎన్నికలు ముగిశాక దేశంలో పెట్రోల్ ధరలు పెరుగుతాయని రాహుల్ గాంధీ మంగళవారం పేర్కొన్నారు. 'అలర్ట్‌గా ఉండండి.. ఎన్నికల వల్ల కలిగిన ఉపశమనం ఇక ముగిసినట్టే. ఇంధన ధరలు తక్కువగా ఉన్నప్పుడు మోదీ ప్రభుత్వం లాభాలను దండుకుంది. ఇప్పుడు ధరలు పెరిగాయి కాబట్టి ధరాభారాన్ని ప్రజలపై పెడుతుంది' అని రాహుల్ అప్పట్లో విమర్శించారు

## కార్మికులకు కనీస వేతనాలు ఇవ్వలేని ప్రభుత్వాలు నేడు అధికారంలో ఉన్నాయి

- మధ్యన భోజనం కార్మికులకు ఒక వేయి వేతనం ఇస్తున్న సిగ్గులేని ప్రభుత్వాలు
- కలవేన శంకర్, సిపిఐ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు
- వాసిరెడ్డి సీతారామయ్య, ఏఐటీయూసీ రాష్ట్ర గౌరవ అధ్యక్షులు
- ఏఐటీయూసీ ఆధ్వర్యంలో మే డే ఉత్సవాల్లో నాయకులు




**మంచిర్యాల, 1,మే (ప్రజాజ్యోతి) :** నేడు కార్మికులకు కనీస వేతనాలు ఇవ్వలేని ప్రభుత్వాలు అధికారంలో ఉన్నాయని, మధ్యన భోజనం కార్మికులకు ఒక వేయి వేతనం ఇస్తున్న సిగ్గులేని ప్రభుత్వాల ని సిపిఐ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు కలవేన శంకర్, ఏఐటీయూసీ రాష్ట్ర గౌరవ అధ్యక్షులు వాసిరెడ్డి సీతారామయ్యలు తీవ్రంగా విమర్శించారు. ఏఐటీయూసీ ఆధ్వర్యంలో శుక్రవారం మంచిర్యాలలో నిర్వహించిన మే డే ఉత్సవాల్లో నాయకులు పాల్గొన్నారు. మంచి ర్యాల ప్రభుత్వ ఆసుపత్రి ముందు ఉన్న ఏఐటీయూసీ జెండాను జిల్లా ప్రధాన కార్యదర్శి మేకల దాసు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, కాంట్రాక్ట్, ఔట్సోర్సింగ్ కార్మికులకు కనీస వేతనాలు ఇవ్వలేని ప్రభుత్వాలు అధికారంలో ఉండటం సిగ్గుచేటని అ న్నారు. మధ్యన భోజనం కార్మికులకు కేవ లం ఒక వేయి వేతనం ఇస్తూ దేశం అభివృద్ధి పథంలో నడుస్తుందని చెప్పడం విడ్డూరమని ఎద్దేవ చేశారు. అలాగే 44 కార్మిక చట్టాలను కొనసాగించాలని, 4 లేబర్ కోడ్‌లను వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి మేకల దాసు, కార్యదర్శి కలిందర్ అలీ ఖాన్, కె.వీరభద్రయ్య, ముస్కె సమ్మయ్య, దేవి పోచన్న, మధు, రాయమల్లు, రాకేష్, ప్రశాంత్, రాజేశ్వరి, షీలా, పద్మ, నర్సయ్య, నరేష్ తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా కాంగ్రెస్ కమిటీ ప్రధాన కార్యదర్శి మల్యాల కరుణాకర్ కూ "దళిత రత్న" అవార్డు



**గుడిహత్నూర్, మే 01 (ప్రజా జ్యోతి) :** ఆదిలాబాద్ జిల్లా కాంగ్రెస్ కమిటీ ప్రధాన కార్యదర్శి, గుడిహత్నూర్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్య క్షులు మల్యాల కరుణాకర్ కూ ప్రతిష్టాత్మక "దళిత రత్న" అవార్డు వరించింది. హైదరాబాద్ రవీంద్ర భారతిలో డా. బాబు జగ్జీవన్ రామ్, భారతరత్న డా.బి.ఆర్.అంబేద్కర్ జయంతి ఉత్సవాల కమిటీ ఆధ్వర్యం లో జయంతి ఉత్సవాలు గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ నేపథ్యంలో ఆయనకు"దళిత రత్న" అవార్డు అందజేశారు. దళిత, బహుజన, పేద ప్రజల సంక్షేమం కోసం, అంబేద్కర్ ఆశయ సాధన కోసం మల్యాల కరుణాకర్ చేస్తున్న నిరంతర కృషిని గుర్తించి ఈ అవార్డుకు ఎంపిక చేసి నట్లు ఉత్సవ కమిటీ నిర్వాహకులు తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మాజీ మంత్రి ఎ. చంద్రశేఖర్, పెద్దపల్లి పార్లమెంట్ సభ్యులు గడ్డం వంశీకృష్ణ హాజరై, మల్యాల కరుణాకర్ కూ శాలువా సన్మానించి, మెమెంటో అందజేసి "దళిత రత్న" అవార్డును ప్రధానం చేశారు. ఈ సందర్భంగా మాజీ మంత్రి ఎ. చంద్రశేఖర్ మాట్లాడుతూ, పార్టీ కోసం, ప్రజల కోసం నిబద్ధతతో పనిచేసే నాయకుడు మల్యాల కరుణాకర్ అని కొనియాడారు. అనంతరం ఎంపీ గడ్డం వంశీకృష్ణ మాట్లాడుతూ, ఆదిలాబాద్ జిల్లాలో దళితుల గొంతుకగా కరుణాకర్ ఎంతో పోరా డుతున్నారని, ఈ అవార్డు ఆయన సేవలకు గుర్తింపు అని అన్నారు. అవార్డు స్వీకరించిన అనంతరం మల్యాల కరుణాకర్ మాట్లాడుతూ, "ఈ అవార్డు నాకు దక్కిన గౌరవం కాదు, నన్ను నమ్మిన గుడి హత్నూర్ ప్రజలకు, ఆదిలాబాద్ జిల్లా కాంగ్రెస్ కార్యకర్తలకు దక్కిన గౌరవం అన్నారు. డా. అంబే ద్కర్, బాబు జగ్జీవన్ రామ్ గార్ల బాటలో చివరి వరకు పేదల పక్షాన నిలబడతాననీ ఆయన స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో జయంతి ఉత్సవాల కమిటీ వైస్ చైర్ పర్సన్ మేతరి రోజా రాణి మాదిగ హక్కుల దండోరా రాష్ట్ర అధ్యక్షులు రేగుంట సునీల్ మాదిగ రాష్ట్ర గౌరవ అధ్యక్షులు పెరమండ్ల రామకృష్ణ, పలువురు దళిత, బహుజన సంఘాల నాయకులు, కాంగ్రెస్ పార్టీ ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు, అభిమా నులు తదితరులు పాల్గొన్నారు.

## గిరిజన గ్రామమైన కొత్తపల్లి గ్రామాన్ని సందర్శించిన ఎమ్మెల్యే అనిల్ జాదవ్..!!

-.మోడల్ స్కూల్ నుండి కాలినడకన వెళ్లి గ్రామంలో ప్రవేశించి రహదారి మరియూ వాగు ప్రవాహ ప్రాంతాన్ని పరిశోలించిన ఎమ్మెల్యే అనిల్ జాదవ్





**బజార్హత్నూర్ మే 01, (ప్రజాజ్యోతి) :** అదిలాబాద్ జిల్లా బజార్హత్నూర్ మండలంలో కొత్తపల్లి గ్రామంలో పర్యటించిన బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్ ముందుగా గ్రామంలో కాలినడకన గ్రామం మొత్తం పర్యటించి గ్రామంలో ఉన్న సమస్యలు చుసిన ఎమ్మెల్యే కొత్త పల్లి గ్రామానికి అన్ని విధాలుగా అభివృద్ధి చేస్తానని అన్నారు అతి తోరలోనే వాగుపై బ్రిడ్జ్ నిర్మాణం మొదలు పెట్టుతాము అని అన్నారు. అదేవిధంగా కాంట్రాక్టర్ నిర్లక్ష్యం వళ్ళ ఆగిన కొత్తపల్లి రోడ్డు నిర్మాణం తోరలోనే మొదలు పెడుతాము అని అన్నారు అదేవిధంగా మండలం లోని మారుమూల గ్రామలైన డెడ్రా, మాన్నాపూర్ గ్రామాలకి కూడా తోరలో రోడ్డు పనులు ప్రారంభమావుతయి అని అన్నారు. ఈ కార్యక్రమం మండల నాయకులు,అధికారులు, బిఆర్ఎస్ పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## బంబార గ్రామంలో ఘనంగా బుద్ధ పౌర్ణమి వేడుకలు



**ఆధ్యాత్మికత, శాంతి సందేశాలతో గ్రామం మంత్రముగ్ధం**

**కొమురం భీం జిల్లా ప్రజా జ్యోతి క్రైమ్ రిపోర్టర్ మే 01 :** వాంకిడి మండలంలోని బంబార గ్రామపంచాయతీలో బుద్ధ పౌర్ణమి పర్వదినాన్ని పురస్కరించుకుని నిర్వహించిన వేడుకలు ఈసారి గ్రామానికి ప్రత్యేకమైన ఆధ్యాత్మిక వాతావరణాన్ని తీసుకువచ్చాయి. తెల్లవారుజాము నుంచే గ్రామంలో పండుగ శోభ మొదలై, ప్రతి వీధి భక్తి భావంతో కళకళలాడింది. గ్రామ ప్రజలు అందరూ ఒకేచోట చేరి జెండా ఆవిష్కరణ కార్యక్రమంతో వేడుకలకు శ్రీకారం చుట్టగా, ఆ సందర్భం ఉత్సాహంతో పాటు ఆధ్యాత్మికతను కూడా నింపింది. ఈ సందర్భంగా గౌతమ బుద్ధుడు చిత్రపటాన్ని అందంగా అలంకరించి పూలమాలలు సమర్పిస్తూ ఆయన బోధనలు, శాంతి సందేశాలను స్మరించుకున్నారు. బుద్ధుడు చూపిన అహింసా మార్గం, సహనం, కరుణ, ప్రేమ వంటి విలువలు నేటి సమాజానికి ఎంతో అవసరమని పెద్దలు, యువత ఒకే స్వరంతో పేర్కొన్నారు. గ్రామంలో కొంతసేపు నిశ్శబ్దంగా ధ్యానం చేసి, బుద్ధుని మార్గాన్ని అనుసరించాలనే సంకల్పాన్ని వ్యక్తం చేయడం కార్యక్రమానికి మరింత గంభీరతను తీసుకువచ్చింది. కార్యక్రమంలో పాల్గొన్న గ్రామ సర్పంచ్ బెండారే కృష్ణాజి మాట్లాడుతూ, బుద్ధుని ఆలోచనలు మన జీవితాలకు మార్గదర్శకమని, ప్రతి ఒక్కరూ శాంతి, సహనం, పరస్పర గౌరవం వంటి విలువలను పాటిస్తే సమాజం మరింత అభివృద్ధి చెందుతుందని తెలిపారు. ఉప సర్పంచ్ జాడే సంతోష్, వార్డు సభ్యురాలు బూరి సాలక్క, కోబ్రగడే మహదు బాబా, మోటమహార్ జాడే ఖచురు, రామకృష్ణ చారి, కిషోర్, ధనరాజ్, సతీష్, జాడి ప్రభాకర్ తదితరులు కార్యక్రమంలో పాల్గొని వేడుకలను మరింత ఘనంగా నిర్వహించడంలో భాగస్వాములయ్యారు. ఈ వేడుకల్లో గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో హాజరై బుద్ధ పౌర్ణమి పర్వదినాన్ని శాంతి, సౌహార్ద వాతావరణంలో జరుపుకోవడం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. చిన్నా పెద్దా అనే తేడా లేకుండా అందరూ కలిసిమెలిసి పాల్గొనడం గ్రామంలోని ఐక్యతను ప్రతిబింబించింది. ఈ కార్యక్రమం కేవలం ఒక పండుగ జరుపుకోవడమే కాకుండా, బుద్ధుని బోధనలను మన జీవితాల్లో ఆచరణలో పెట్టాలనే సందేశాన్ని అందరికీ చేరవేసింది. గ్రామంలో నెలకొన్న ఆ శాంతియుత వాతావరణం, సానుకూల ఆలోచనలు అందరికీ ఒక కొత్త స్ఫూర్తిని నింపాయి.

## మే డే స్ఫూర్తితో విశ్రాంత ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి పోరాడుదాం-ప్రతిజ్ఞ

**సింగరేణి విశ్రాంత ఉద్యోగుల సంఘం ఆధ్వర్యంలో ఘనంగా 140వ మే డే ఉత్సవాలు**

**మంచిర్యాల, 1,మే (ప్రజా జ్యోతి) :** "మే డే" స్ఫూర్తితో విశ్రాంత ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి కలిసికట్టుగా పోరాడుదామని సింగరేణి విశ్రాంత ఉద్యోగులు ప్రతిజ్ఞ చేశారు. శుక్రవారం మంచిర్యాల జిల్లా కేంద్రంలోని 51వ డివిజన్ లక్ష్మీనగర్ కాలనీలో ప్రపంచ కార్మికుల దినోత్సవమైన 140వ మే డే వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముందు చికాగో అమరవీరులు చిందించిన రక్తంతో ఆవిర్భవించిన ఎర్రజెండాను విశ్రాంత సంఘం నాయకులు ఎగురవేశారు. "మే డే వర్ధిల్లాలి", "చికాగో అమరవీరులకు జోహార్లు" అంటూ నినాదాలతో ప్రాంతం మార్మోగింది. ఈ సందర్భంగా సంఘం నాయకులు మాట్లాడుతూ, మే డే స్ఫూర్తితో గత 25 సంవత్సరాలుగా పెంపుదలకు నోచుకోని కోల్ మైన్స్ పెన్షన్‌ను 50 శాతం పెంచాలని, సీపీఆర్ఎంఎస్-ఎన్ ఈ హెల్త్ కార్డు ద్వారా 25 లక్షల వరకు వైద్య సదుపాయాలు కల్పించాలని, 2017 నుంచే పెరిగిన గ్రాట్యుటీని 20 లక్షలకు అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ సమస్యల పరిష్కారం కోసం రాజకీయాలకు అతీతంగా పోరాటాలు చేసి హక్కులు సాధించుకోవాలని పిలుపునిచ్చారు. అదేవిధంగా, సింగరేణికి రావాల్సిన 50 వేల కోట్ల బకాయిలను ప్రభుత్వం వెంటనే చెల్లించాలని, కొత్త అండర్‌గ్రౌండ్ గనులను ప్రారంభించాలని, నిలిచి పోయిన మెడికల్ బోర్డును పునఃప్రారంభించాలని, ఉద్యోగుల మారుపేర్ల సమస్యలను పరిష్కరించా లని కోరారు. సొంత ఇల్లు లేని విశ్రాంత ఉద్యోగులకు సింగరేణి లేదా ప్రభుత్వం ద్వారా 200 గజాల స్థలం



కేటాయించాలని, పెండింగ్‌లో ఉన్న 350 మంది ఆధారితు లకు తక్షణమే ఉద్యోగాలు ఇవ్వాలని యాజమాన్యాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సంఘం అధ్యక్షుడు గజెల్లి వెంకటయ్య, గౌరవ అధ్యక్షులు రాళ్లబండి రాజన్న, ప్రధాన కార్యదర్శి పూదరి నర్సయ్య, కార్యదర్శి అడిచర్ల రాజేశం, నాయకులు జి. లక్ష్మణ్, రాజన్న గౌడ్, రాజు, చారి, నారాయణ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా అందరికీ మే డే శుభాకాంక్షలు తెలిపారు.

## కార్మికుల ఐక్యతే అపార శక్తి

**- రాష్ట్ర అధ్యక్షులు కామ్రేడ్ వాసిరెడ్డి సీతారామయ్య - ఏఐటీయూసీ ఆధ్వర్యంలో శ్రీరాంపూర్‌లో ఘనంగా మే డే వేడుకలు**

**మంచిర్యాల, 1, మే (ప్రజా జ్యోతి) :** కార్మికుల ఐక్యతే అపార శక్తి అని ఏఐటీయూసీ రాష్ట్ర అధ్యక్షులు కామ్రేడ్ వాసిరెడ్డి సీతారామయ్య అన్నారు. మంచిర్యాల జిల్లా శ్రీరాంపూర్ ఏరియాలోని అన్ని గనులు, విభాగాల్లో ఏఐటీయూసీ ఆధ్వర్యంలో శుక్రవారం అంతర్జాతీయ కార్మిక దినోత్సవం సందర్భంగా మే డే వేడుకలను ఘనంగా నిర్వహించారు.



కార్మికుల ఐక్యత, హక్కుల సాధన, పోరాట స్ఫూర్తిని ప్రతిబింబిం చేలా ఎర్రజెండాలు ఎగురవేసి ఉత్సాహభరితంగా కార్యక్రమాలు చేపట్టారు. అనంతరం నస్పూర్ నరసయ్య భవన్‌లో జరిగిన ప్రధాన కార్యక్రమానికి రాష్ట్ర అధ్యక్షులు వాసిరెడ్డి సీతారామయ్య ముఖ్య అతిథిగా హాజరై కార్యక్రమా న్ని విజయవంతం చేశారు. ప్రారంభంగా శ్రీరాంపూర్ బ్రాంచ్ కార్యదర్శి బాజీ సైదా జెండా ఆవిష్కరించి కార్మికులకు మే డే శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా వాసిరెడ్డి సీతారామయ్య మాట్లాడుతూ, కార్మిక వర్గం సాధించిన ప్రతి హక్కు వెనుక గొప్ప పోరాట చరిత్ర ఉందన్నారు. ఎనిమిది గంటల పనిదినం, కనీస వేతనం, భద్రతా హక్కులు, ఉద్యోగ భద్రత వంటి అనేక హక్కులు ఉద్యమాల ద్వారానే సాధ్యమయ్యాయని గుర్తు చేశారు. కార్మికులు ఐక్యంగా ఉంటే ఏ సమస్యనైనా పరిష్కరించగలరని, హక్కులను కాపాడుకోవా లంటే సంఘటిత శక్తిని మరింత బలోపేతం చేయాలని పిలుపునిచ్చారు.

కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన నాలుగు లేబర్ కోడ్లను వెంటనే రద్దు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. కార్మికులకు దశాబ్దాల పోరాటాల ద్వారా లభించిన చట్టబద్ధ హక్కులను హరించే ప్రయత్నాలను ఎట్టి పరిస్థితుల్లోనూ సహించ బోమని స్పష్టం చేశారు. కాంట్రాక్టు ఉద్యోగాల పెంపు, ఉద్యోగ భద్రతకు భంగం కలిగించడం, యూనియన్ హక్కులను కుదించడం వంటి చర్యలకు వ్యతిరేకంగా దేశవ్యాప్తంగా పోరాటాలు ఉధృతం అవుతాయని హెచ్చరించారు. సింగరేణి సంస్థలో పెండింగ్‌లో ఉన్న సమస్యలను వెంటనే పరిష్కరించాలని యాజమాన్యాన్ని కోరారు. ముఖ్యంగా మెడికల్ బోర్డు సమస్యను తక్షణమే పరిష్కరించడంతో పాటు, సొంత ఇంటి పథకాన్ని అమలు చేయాలని, పెర్క్స్‌పై ఐటీ భారాన్ని యాజమాన్య మే భరించేలా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. కార్మికుల ఆరోగ్యం, గృహ అవసరాలు, ఆర్థిక భద్రత వంటి అంశాలపై యాజమాన్యం ప్రత్యేక దృష్టి పెట్టాలని సూచించారు.

యాజమాన్యం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే భవిష్యత్తులో పెద్ద ఎత్తున ఉద్యమాలు చేపట్టేందుకు కార్మిక సంఘాలు సిద్ధంగా ఉన్నాయని హెచ్చరించారు. మే డే స్ఫూర్తి అంటే పోరాటాల ద్వారానే హక్కుల సాధన అని అన్నారు. సమస్యల పరిష్కారంలో ఆలస్యం చేస్తే సింగరేణి వ్యాప్తంగా ఆందోళనలు ముమ్మరం అవుతాయని తెలిపారు. ఇటీవల నిర్వహించిన 'సేవ్ సింగరేణి' జాతా ద్వారా సమస్యలను ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లినట్లు తెలిపారు. మే 2 న సింగరేణి సమస్యలపై ప్రభుత్వంతో చర్చలు జరగనున్నాయని, ఆ చర్చల్లో సానుకూల నిర్ణయాలు తీసుకోవాలని కోరారు. లేనిపక్షంలో అన్ని యూనియన్లను కలుపుకొని సింగరేణి వ్యాప్తంగా మెరుపు సమ్మె చేపడతామని స్పష్టం చేశారు. కార్మికుల న్యాయమైన డిమాండ్లు నెరవేరే వరకు పోరాటం కొనసాగుతుందని తెలిపారు.

ఈ కార్యక్రమంలో సిపిఐ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు కలవేనా శంకర్, డిప్యూటీ జనరల్ సెక్రటరీలు కందికట్ల వీరభద్రయ్య, ముస్కె సమ్మయ్య, బ్రాంచ్ కార్యదర్శి బాజీ సైదా, వైస్ ప్రెసిడెంట్ కొట్టే కిషన్ రావు, అసిస్టెంట్ బ్రాంచ్ కార్యదర్శి మోత్కూరి కొమరయ్య, ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శి మేకల దాసు, జీఎం చర్చల ప్రతినిధులు, పిట్ సెక్రటరీలు, కమిటీ నాయకులు, కార్యకర్తలు, కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

## రైతులు పండించిన పంటను వెంటనే ప్రభుత్వం గిట్టుబాటు ధర ఇచ్చి కొనుగోలు చేయాలి

**బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు నడిపెల్లి విజిత్ కుమార్**






**మంచిర్యాల, 1, మే (ప్రజాజ్యోతి) :** మంచిర్యాల నియోజకవర్గం లోని రైతులు పండించిన పంటను వెంటనే ప్రభుత్వం గిట్టుబాటు ధరకు కొనుగోలు చేయాలని బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు నడిపెల్లి విజిత్ కుమార్ డిమాండ్ చేశారు. శుక్రవారం హాజీపూర్ మండలం పెద్దంపేట గ్రామంలో ఏర్పాటు చేసిన వడ్ల కొనుగోలు కేంద్రాన్ని ఆయన సందర్శించారు. ఈ సందర్భంగా విజిత్ కుమార్ మాట్లాడుతూ రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదు ర్కొంటు న్నారని తెలిపారు. అకాల వర్షాల కారణంగా ధాన్యం తడిసిపోతుండటంతో రైతులు తమ ఖర్చులతో టార్పాలిన్ కవర్లు కొనుగోలు చేసి పంటను కాపాడుకునే ప్రయత్నం చేస్తున్నారని అన్నారు. రైతులు పండించిన ధాన్యాన్ని ప్రభుత్వం తక్షణమే కొనుగోలు చేయాలని, లేనిపక్షంలో బీఆర్ఎస్ పార్టీ రైతుల తరపున పోరాటం చేస్తుందని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పెద్దంపేట గ్రామ సర్పంచ్ జాడి వెంకటేష్, నాయకులు మొగిలి శ్రీనివాస్, మాధవరపు జీవన్ రావు, వంశీ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## లబ్ధిదారులు, ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలు త్వరితగతిన పూర్తి చేసుకోవాలి

**- జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా**



**నిర్మల్ జిల్లా ప్రతినిధి, మే 1, (ప్రజాజ్యోతి) :** లబ్ధిదారులు, తమకు మంజూరైన ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం త్వరితగతిన పూర్తి చేసుకోవాలని జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా అన్నారు. శుక్రవారం జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా దిలవార్పూర్ మండలం సిర్గాపూర్ గ్రామంలో మౌనిక అనే లబ్ధిదారురాలుకు మంజూరైన ఇందిరమ్మ ఇంటి నిర్మాణాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా లబ్ధిదారులతో కలెక్టర్ మాట్లాడుతూ, ఇప్పటివరకు పూర్తిచేసిన ఇంటి నిర్మాణ పనుల వివరాలు, అయిన ఖర్చు, ప్రభుత్వ మంజూరు చేసిన నిధుల వివరాలను అడిగి తెలుసుకున్నారు. చివరి దశగా మిగిలి ఉన్న పనులను వెంటనే పూర్తి చేసుకోవాలన్నారు. హౌసింగ్ అధికారులతో మాట్లాడుతూ, ఇంటి నిర్మాణాలు నాణ్యవంతంగా ఉండేలా తగు చర్యలు తీసుకోవాలన్నారు. ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలు ఇప్పటికప్పుడు తనిఖీ చేస్తూ ఉండాలని పేర్కొన్నారు. సంబంధిత యాప్ లో ఆయా దశల్లో ఇంటి నిర్మాణాల ఫోటోలు నమోదు చేసి, లబ్ధిదారులకు సకాలంలో డబ్బులు అందే విధంగా చూడాలన్నారు. ప్రభుత్వం అందించే ఆయా పథకాలు లబ్ధిదారులకు అందుతున్నాయో లేవో అని అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో మండల ప్రత్యేక అధికారి శంకర్, తహసిల్దార్ ఎజాజ్ అహ్మద్, ఎంపీడీవో అరుణ, సర్పంచ్ చైతన్య, హౌసింగ్ అధికారులు, తదితరులు ఉన్నారు.



## ఆస్తిపన్ను బకాయిలపై (ఎర్లీ బర్డ్ స్కీమ్) "మంచిర్యాల మున్సిపల్ కార్పొరేషన్‌పై "ప్రత్యేక కథనం" మంచిర్యాల కార్పొరేషన్‌లో ఎర్లీ బర్డ్ స్కీమ్‌కు స్పందన కరువు

- ఆస్తి పన్ను వసూళ్లు నిరాశాజనకం
- లక్ష్యం రూ.32.59 కోట్లు - ఏప్రిల్ చివరి వరకు వసూలు కేవలం రూ.6.99 కోట్లు (21.45 శాతం)




**మంచిర్యాల, 1,మే (ప్రజా జ్యోతి) :** ప్రభుత్వం ప్రోత్సహంగా అమలు చేస్తున్న ఎర్లీ బర్డ్ స్కీమ్‌కు ఆశించిన స్థాయిలో స్పందన లభించకపోవడంతో మంచిర్యాల మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో ఆస్తి పన్ను వసూళ్లు నిరాశాజన కంగా నమోదయ్యాయి. తాజా డీసీబీ (డిమాండ్--కలెక్షన్--బ్యాలెన్స్) గణాంకాలు ఈ విషయాన్ని స్పష్టం చేస్తున్నాయి. 2026--27 ఆర్థిక సంవత్సరానికి గాను ఏప్రిల్ నెలాఖరు వరకు మొత్తం వసూళ్లు కేవలం 21.45 శాతం మాత్రమే నమోదు య్యాయి. ప్రభుత్వం ప్రతి ఏడాది మాదిరిగానే ఈసారి కూడా ఎర్లీ బర్డ్ స్కీమ్ కింద ఏప్రిల్ 1 నుంచి 30 వరకు పన్ను చెల్లింపులపై 5 శాతం రాయితీ ప్రకటించింది. పూర్తి సంవత్సరపు ఆస్తి పన్నును ఒకేసారి చెల్లించే వారికి ఈ రాయితీ వర్తించగా, పాత బకాయిలు లేని వారికే అర్హత కల్పించారు. ఆన్‌లైన్ ద్వారా మీసేవా కేంద్రాలు, మున్సిపల్ యాప్, అలాగే ఆఫ్‌లైన్‌లో వార్డు కార్యాలయాలు, కార్పొరేషన్ కౌంటర్ల వద్ద చెల్లింపులు చేయడానికి సౌకర్యం కల్పించినప్పటికీ పౌరుల స్పందన ఆశించిన స్థాయిలో కనిపించలేదు.

మున్సిపల్ పరిధిలో మొత్తం 50,512 ప్రైవేట్ ఆస్తులు ఉండగా, వాటిలో 46,318 రెసిడెన్షియల్, 2,051 నాన్-రెసిడెన్షియల్, 2,143 మిక్స్‌డ్ కేటగిరీలకు చెందినవి. మొత్తం పన్ను డిమాండ్ రూ.32.59 కోట్లు కాగా, ఇందులో ప్రస్తుత డిమాండ్ రూ.19.70 కోట్లు, బకాయిల డిమాండ్ రూ.9.04 కోట్లు, పెనాల్టీ రూ.3.84 కోట్లు ఉన్నాయి. అయితే ఏప్రిల్ నెలాఖరు వరకు వసూలైన మొత్తం పన్నులు కేవలం రూ.6.99 కోట్లు మాత్రమే. ఇందులో ప్రస్తుత వసూళ్లు రూ.6.68 కోట్లు, బకాయిల నుంచి రూ.25.39 లక్షలు, పెనాల్టీ రూపంలో రూ.5.27 లక్షలు మాత్రమే వచ్చాయి. దీంతో ఇంకా రూ.25.60 కోట్ల భారీ బకాయిలు పెండింగ్‌లో ఉన్నాయి. ప్రస్తుతం 41,659 ఆస్తులకు సంబంధించిన పన్నులు ఇంకా చెల్లించాల్సి ఉంది. ఇందులో ప్రస్తుత బకాయిలు రూ.13.02 కోట్లు, అరియర్ బకాయిలు రూ.8.79 కోట్లు, పెనాల్టీ బకాయిలు రూ.3.79 కోట్లుగా ఉన్నాయి.




**కేటగిరీ వారీగా పరిశీలిస్తే...** నాన్-రెసిడెన్షియల్ ఆస్తుల వసూళ్లు 33.62 శాతంతో ముందంజలో ఉండగా, మిక్స్‌డ్ కేటగిరీ 32.55 శాతం నమోదు చేసింది. అయితే రెసిడెన్షియల్ ఆస్తుల వసూళ్లు కేవలం 17.16 శాతం మాత్రమే ఉండటం ఆందోళన కలిగిస్తోంది.

**ఎక్కడ లోపం? అమల్లోనా... అవగాహనలోనా....? :** ఈ పరిస్థితికి పలు కారణాలు కనిపిస్తున్నాయి. ఎర్లీ బర్డ్ స్కీమ్ ఉన్నప్పటికీ పాత బకాయిలు ఉన్నవారికి రాయితీ వర్తించకపోవడం ఒక ప్రధాన కారణం. మరోవైపు పన్ను చెల్లింపులపై పౌరుల్లో సరైన అవగాహన లేకపోవడం, డిజిటల్ చెల్లింపులపై మార్గదర్శకత తక్కువగా ఉండటం కూడా ప్రభావం చూపింది. ఇదిలా ఉండగా, మున్సిపల్ యంత్రాంగంపై కూడా విమర్శలు వ్యక్తమవుతు న్నాయి. ఏడాది ప్రారంభంలోనే వసూళ్లపై దృష్టి సారించకుండా, ఆర్థిక సంవత్సరం చివరి నెలల్లో మాత్రమే హడావుడిగా చర్యలు చేపట్టడం వల్ల స్థిరమైన ఫలితాలు రాకపోతున్నాయని పరిశీలకులు అభిప్రాయ పడుతున్నారు. ఆటోల ద్వారా కాలనీల్లో, వ్యాపార సముదాయాల్లో తాత్కాలిక ప్రచారం నిర్వహించడం వల్ల పెద్దగా ప్రయోజనం ఉండదనే అభిప్రాయం వ్యక్తమవుతోంది. ఇంకా ఒక ముఖ్యమైన విమర్శ ఏమిటంటే, అసలు బకాయిల వసూళ్లపై సరైన ప్రణాళిక లేకపోవడం. "నిమ్మకు నీరెత్తినట్లు" వ్యవహరిస్తున్నారనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఫీల్డ్ స్థాయిలో కచ్చితమైన మానిటరింగ్ లేకపోవడం కూడా వసూళ్లపై ప్రభావం చూపుతోంది.

**ముందుకు మార్గం :** కఠిన చర్యలతో పాటు అవగాహన కూడా అవసరం.....!!

ప్రస్తుత పరిస్థితిని దృష్టిలో ఉంచుకుని మున్సిపల్ అధికారులు బకాయిల వసూళ్లపై త్వరలో ప్రత్యేక డ్రైవ్ చేపట్టే అవకాశముందని సమాచారం. పన్నులు చెల్లించని వారిపై కఠిన చర్యలు తీసుకునే దిశగా కూడా దృష్టి సారిస్తున్నారు. అయితే దీర్ఘకాలిక పరిష్కారం కోసం కేవలం చర్యలు సరిపోవు. ప్రతి డివిజన్‌లో మేయర్, డిప్యూటీ మేయర్, కార్పొరేటర్లు ప్రజలతో సమావేశాలు నిర్వహించి పన్నుల ప్రాముఖ్యతను వివరించాలి. వ్యాపారవేత్తలు, గృహ యజమానులతో ప్రత్యేక చర్చలు నిర్వహించా లి. అవగాహన కలిగిన యువతతో కమిటీలు ఏర్పాటు చేసి ఇంటింటికీ ప్రచారం చేపట్టాలి. పన్నులు సమయానికి చెల్లిస్తేనే మున్సిపల్ కార్పొరేషన్‌కు ఆర్థిక బలం పెరిగి, రోడ్లు, డ్రైనేజ్, వీధి దీపాలు వంటి అభివృద్ధి పనులు వేగవంతం అవుతాయి. కాబట్టి ప్రజలు కూడా తమ బాధ్యతగా పన్నులు చెల్లించాల్సిన అవసరం ఉందని చెప్పాలి.

**పరిష్కారం ఏమిటి..? :** మంచిర్యాల మున్సిపల్ కార్పొరేషన్ అభివృద్ధి చెందాలంటే స్థిరమైన ఆదాయం అత్యవసరం. ఎర్లీ బర్డ్ స్కీమ్ ఆశించిన ఫలితాలు ఇవ్వకపోవడం ఒక హెచ్చరికగా భావించి, అధికారులు, ప్రజాప్రతి నిధులు, పౌరులు కలిసి పనిచేస్తేనే పరిస్థితి మారుతుంది. లేకపోతే ప్రతి ఏడాది ఇదే సమస్య పునరావృతమయ్యే ప్రమాదం ఉంది.

## నీట్ పరీక్షల నేపథ్యంలో కట్టుదిట్టమైన భద్రత, సెక్షన్ 163 అమలు

### పరీక్ష కేంద్రాల వద్ద గుంపులు, సమావేశాలకు నో... విద్యార్థులకు ప్రశాంత వాతావరణం కల్పనే లక్ష్యం

మహబూబ్‌నగర్, మే 1 (ప్రజా జ్యోతి బ్యూరో): మహబూబ్‌నగర్ జిల్లాలో మే 3న నిర్వహించనున్న నీట్ (యూజి)–2026 ప్రవేశ పరీక్షల సందర్భంగా పరీక్ష కేంద్రాల వద్ద శాంతిభద్రతలు కాపాడేందుకు సెక్షన్ 163 బిఎన్ఎస్ఎస్ అమలు చేయనున్నట్లు జిల్లా ఎస్పీ దరావత్ జానకి తెలిపారు.



పరీక్ష రోజు మధ్యాహ్నం 12 గంటల నుంచి సాయంత్రం 7 గంటల వరకు కేంద్రాల పరిసర ప్రాంతాల్లో ఈ నిబంధనలు అమలులో ఉంటాయని వెల్లడించారు. ఈ సందర్భంగా ముఖ్య నిబంధనల ప్రకారం పరీక్ష కేంద్రాలకు 200 మీటర్ల పరిధిలో ఐదుగురికి మించి గుంపులుగా నిలవడం నిషేధించబడింది. సభలు, సమావేశాలు, ర్యాలీలు, దర్నాలు, ప్రచారాలు నిర్వహించరాదని స్పష్టం చేశారు. అలాగే మైకులు, డీజేలు వినియోగం పూర్తిగా నిషేధమని తెలిపారు. పరీక్ష సమయంలో ఇంటర్నెట్ సెంటర్లు, జిరాక్స్ సెంటర్లు, స్టేషనరీ దుకాణాలు మూసివేయాలని ఆదేశించారు.

భద్రతా ఏర్పాట్లలో భాగంగా జిల్లాలో మొత్తం 12 పరీక్ష కేంద్రాలు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. జడ్చర్ల పట్టణంలో ఒక కేంద్రం, మహబూబ్‌నగర్ వన్ టౌన్, టూ టౌన్, రూరల్ పోలీస్ స్టేషన్ పరిధిలో 11 కేంద్రాలు ఏర్పాటు చేసినట్లు వెల్లడించారు. అన్ని కేంద్రాల వద్ద కట్టుదిట్టమైన పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేయడంతో పాటు పరిసర ప్రాంతాల్లో పోలీస్ పెట్రోలింగ్ బృందాలను నియమించినట్లు తెలిపారు. ట్రాఫిక్ అంతరాయం లేకుండా ప్రత్యేక నియంత్రణ చర్యలు తీసుకుంటున్నామని, ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా నిఘా బృందాలు అప్రమత్తంగా ఉంటాయని పేర్కొన్నారు. పరీక్షలు ప్రశాంతంగా జరిగేలా ప్రజలు, సంఘాల నాయకులు పోలీసులకు సహకరించాలని ఎస్పీ విజ్ఞప్తి చేశారు. నిబంధనలు అతిక్రమించిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

## జిల్లా వ్యాప్తంగా నెలరోజుల పాటు పోలీసు యాక్ట్ అమలు

### ధర్నాలు, ర్యాలీలు పోలీసుల అనుమతి లేకుండా నిషేధం ఉల్లంఘనకు కఠిన చర్యలు

మహబూబ్‌నగర్, మే 1 (ప్రజా జ్యోతి బ్యూరో): మహబూబ్‌నగర్ జిల్లా వ్యాప్తంగా శాంతి భద్రతలను దృష్టిలో ఉంచుకుని మే 1 నుండి 31వ తేదీ సాయంత్రం 6 గంటల వరకు 30, 30(ఎ) పోలీసు యాక్ట్–1861 అమలులో ఉంటుందని జిల్లా ఎస్పీ దరావత్ జానకి తెలిపారు.



ఈ మేరకు జిల్లా ప్రజలు, ప్రజాప్రతినిధులు, వివిధ సంఘాల నాయకులు పోలీసుల ముందస్తు అనుమతి లేకుండా ధర్నాలు, రాస్తారోకోలు, నిరసనలు, ర్యాలీలు, పబ్లిక్ మీటింగులు, సభలు, సమావేశాలు నిర్వహించరాదని స్పష్టం చేశారు. శాంతి భద్రతలకు భంగం కలిగించే విధంగా, ప్రజాధనానికి నష్టం కలిగించే ఎలాంటి చట్టవిరుద్ధ కార్యకలాపాలకు పాల్పడకూడదని హెచ్చరించారు. జిల్లాలో ప్రశాంత వాతావరణం కొనసాగేందుకు అందరూ పోలీసులకు సహకరించాలని ఎస్పీ సూచించారు. నిబంధనలు అతిక్రమించిన పక్షంలో సంబంధిత వ్యక్తులపై చట్టరీత్య కఠిన చర్యలు తీసుకుంటామని తెలిపారు.

## రెవెన్యూ డివిజన్ స్థాయిలో 'ప్రజావాణి' ప్రారంభం

### – జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి వెల్లడి

వనపర్తి, మే 1 (ప్రజాజ్యోతి): జిల్లాలో ప్రజల సమస్యల పరిష్కారానికి మరింత పారదర్శకత, బాధ్యతాయుత వ్యవస్థను నెలకొల్పే దిశగా ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. ఇందులో భాగంగా ఇప్పటివరకు జిల్లా స్థాయిలో నిర్వహిస్తున్న 'ప్రజావాణి' కార్యక్రమాన్ని ఇకపై రెవెన్యూ డివిజన్ స్థాయిలో కూడా నిర్వహించనున్నట్లు జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి తెలిపారు.



ఈ మేరకు ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసినట్లు ఆయన పేర్కొన్నారు. వెంటనే అమలులోకి వచ్చే విధంగా జిల్లాలోని అన్ని రెవెన్యూ డివిజన్ కార్యాలయాల్లో 'ప్రజావాణి' కార్యక్రమాన్ని ఈ నెల 4వ తేదీ (సోమవారం) నుంచి ప్రారంభించాలని అధికారులను ఆదేశించారు. ప్రజావాణి కార్యక్రమంలో అందిన ఫిర్యాదులను అదే రోజు ముగింపు నాటికి సేకరించి, ప్రభుత్వం నిర్దేశించిన నమూనా ప్రకారం నివేదికగా పంపించాలని సూచించారు. ఇందుకు సంబంధించిన ఫార్మాట్ త్వరలో వెల్లడిస్తామని తెలిపారు. ఫిర్యాదుల నమోదు, పరిశీలన, పరిష్కార ప్రక్రియను మరింత సమర్థవంతంగా నిర్వహించేందుకు సెంటర్ ఫర్ గుడ్ గవర్నెన్స్ ఆధ్వర్యంలో వెబ్ ఆధారిత అప్లికేషన్ అభివృద్ధి జరుగుతోందని కలెక్టర్ వెల్లడించారు. జిల్లా ప్రజలు తమ సమస్యలను పరిష్కరించుకునేందుకు ఆర్డీవో కార్యాలయాల్లో నిర్వహించే ప్రజావాణి కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ ఆదర్శ్ సురభి కోరారు.

## జిల్లాలో వరి ధాన్యం కొనుగోలు వేగవంతం: అదనపు కలెక్టర్ వినోద్ కుమార్

వనపర్తి ప్రతినిధి, మే 1 (ప్రజాజ్యోతి): జిల్లాలో యాసంగి వరి ధాన్యం కొనుగోలు ప్రక్రియను పారదర్శకంగా, వేగవంతంగా నిర్వహించాలని అదనపు కలెక్టర్ (రెవెన్యూ) వినోద్ కుమార్ సూచించారు.



శుక్రవారం ఆయన కొత్తకోట మండలంలోని అప్పరాల, అమడబాకుల, రామకృష్ణాపురం గ్రామాల్లో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను సందర్శించి పరిశీలించారు. కేంద్రాల్లో కొనసాగుతున్న కొనుగోలు విధానాన్ని సమగ్రంగా పరిశీలించిన ఆయన, రైతులకు అందిస్తున్న సౌకర్యాలపై ఆరా తీశారు. ఈ సందర్భంగా ధాన్యం రికార్డులను పరిశీలిస్తూ నమోదు పత్రాల నిర్వహణపై అధికారులకు సూచనలు చేశారు. కొనుగోలు ప్రక్రియలో ఎలాంటి లోపాలు లేకుండా పారదర్శకత పాటించాలని, వేగం పెంచాలని కేంద్రాల ఇన్‌చార్జీలకు ఆదేశించారు. రైతులకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా సేవలు అందించాలన్నారు. తేమ శాతం వచ్చిన వెంటనే ధాన్యాన్ని తూకం చేసి కొనుగోలు పూర్తి చేయాలని, అనంతరం ట్యాబ్ ఎంట్రీ ప్రక్రియను త్వరితగతిన పూర్తి చేయాలని సూచించారు. తద్వారా రైతులకు నగదు చెల్లింపుల్లో ఆలస్యం లేకుండా చర్యలు తీసుకోవాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో డీసీఎస్ఓ కాశీ విశ్వనాథ్ తదితర అధికారులు పాల్గొన్నారు.

## డబుల్ బెడ్‌రూమ్ ఇళ్ల పనులు పరిశీలించిన కలెక్టర్

### లబ్ధిదారుల ఎంపిక వెంటనే పూర్తి చేయాలి
### నాగర్ కర్నూల్ జిల్లా కలెక్టర్ హేమంత కేశవ్ పాటీల్

నాగర్ కర్నూల్ మే 1 (ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధి ) నాగర్‌కర్నూల్ జిల్లా కేంద్రంలోని ఆర్టీసీ బస్సు డిపో వెనుక నిర్మాణంలో ఉన్న డబుల్ బెడ్‌రూమ్ ఇళ్ల పనులను జిల్లా కలెక్టర్





హేమంత్ కేశవ్ పాటిల్ శుక్రవారం క్షేత్రస్థాయిలో పరిశీలించారు. పట్టణంలోని పేదలకు గృహ వసతి కల్పించడమే లక్ష్యంగా ప్రభుత్వం చేపట్టిన డబుల్ బెడ్‌రూమ్ ఇళ్ల పథకం కింద నిర్మాణంలో ఉన్న యూనిట్ల పనుల స్థితిగతులను విభాగాల వారీగా కలెక్టర్ పరిశీలించారు. డబల్ బెడ్ రూమ్ ఇండ్లు లబ్ధిదారుల ఎంపిక ప్రక్రియను వెంటనే పూర్తి చేయాలని నాగర్ కర్నూల్ మున్సిపల్ కమిషనర్ కు కలెక్టర్ స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. ఇప్పటివరకు జరిగిన పనుల పురోగతిపై హౌసింగ్ పిడి తో కలెక్టర్ ఆరా తీశారు. ఇంకా పూర్తికాని పనులపై అధికారులను ప్రశ్నిస్తూ, ఆలస్యం జరగడానికి గల కారణాలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ..... ఆర్టీసీ డిపో వద్ద నిర్మితమైన డబల్ బెడ్ రూమ్ ఇండ్లు లబ్ధిదారులకు ఇళ్లు సమయానికి అందేలా అన్ని శాఖలు సమన్వయంతో పనిచేయాలని అధికారులకు సూచించారు.లబ్ధిదారుల ఎంపిక ప్రక్రియను సజావుగా నిర్వహించాలని కలెక్టర్ ఆదేశించారు.డబల్ బెడ్ రూమ్ ఇండ్ల నిర్మాణ కాంట్రాక్టర్ ఇటీవలే మరణించిన కారణంగా ముఖ్యంగా విద్యుత్, తాగునీరు, రహదారులు వంటి మౌలిక వసతుల ఏర్పాటు పనులను ఎలా పూర్తి చేయాలి అనే అంశంపై అధికారులకు ప్రణాళికలు రూపొందించి అమలు చేయాలని కలెక్టర్ ఆదేశించారు. నిర్మాణ పనుల్లో నాణ్యత విషయంలో ఎలాంటి రాజీ పడకూడదని హెచ్చరించారు.

నిరంతరం పర్యవేక్షణ కొనసాగించాలని, సమస్యలు ఎదురైతే వెంటనే పరిష్కరించే చర్యలు తీసుకోవాలని అధికారులకు దిశానిర్దేశం చేశారు. ఆరు బ్లాకుల్లో నిర్మించిన 192 ఇండ్లును అన్ని అర్హతలు గల లబ్ధిదారుల ఎంపిక ప్రక్రియను సజావుగా నిర్వహించేలా కలెక్టర్ అధికారులను ఆదేశించారు జిల్లా కలెక్టర్ వెంట పిడి హౌసింగ్ సంగప్ప, నాగర్ కర్నూల్ మున్సిపల్ కమిషనర్ నాగిరెడ్డి తదితరులు ఉన్నారు.

## వదిలివేయబడిన శిశువులకు రక్షణగా'క్రాడిల్ బేబీ'విభాగం ప్రారంభం

గద్వాల మే 01(ప్రజా జ్యోతి ప్రతినిధి): ఎవరూ లేని, వదిలివేయాలనుకున్న శిశువులను సంరక్షించేందుకు ప్రభుత్వం ప్రత్యేక చర్యలు చేపడుతున్నట్లు జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ తెలిపారు. ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99






రోజుల కార్యక్రమంలో భాగంగా మహిళా శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న చైల్డ్ సేఫ్టీ, ప్రొటెక్షన్, అడాప్షన్,ఆఫ్టర్ కేర్ వారోత్సవాల సందర్భంగా శుక్రవారం గద్వాల ప్రభుత్వ ఆసుపత్రిలో'క్రాడిల్ బేబీ' (ప్రతి శిశువుకు రక్షిత ఆశ్రయం)విభాగాన్ని కలెక్టర్ ప్రారంభించారు.ఈ సందర్భంగా ప్రత్యేక అవసరాలు కలిగిన పిల్లలకు ఏర్పాటు చేసిన 'బాల భరోసా'ప్రత్యేక వైద్య శిబిరాన్ని ఆయన సందర్శించి,చికిత్స పొందుతున్న చిన్నారులు మరియు వారి తల్లిదండ్రులతో మాట్లాడారు. వికలాంగ చిన్నారులకు అందుతున్న చికిత్స,ఇతర సదుపాయాల గురించి తెలుసుకున్నారు.నిబంధనల ప్రకారం సదరం సర్టిఫికెట్లు జారీ చేసి,వారికి వికలాంగ పెన్షన్ పొందే అవకాశం కల్పిస్తున్నట్లు తెలిపారు.

ప్రత్యేక అవసరాలు గల పిల్లల అభివృద్ధికి వ్యాయామం,ఇతర చికిత్సా విధానాలు ముఖ్యమని పేర్కొంటూ,వైద్యాధికారులు తగిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.మహబూబ్‌నగర్‌లోని డిఈఐసి ఆసుపత్రి నుంచి వారానికోసారి వైద్య సిబ్బంది గద్వాలకు వచ్చి సేవలు అందించాలని సూచించారు.వైద్యుల సూచనల మేరకు తల్లిదండ్రులు పిల్లలకు ఎక్సర్సైజులు చేయిస్తే వారు సాధారణ స్థితికి చేరుకునే అవకాశం ఉంటుందని చెప్పారు.ప్రభుత్వం అందిస్తున్న వైద్య సదుపాయాలను ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో డీడబ్ల్యూఓ సునంద,డీఎంహెచ్ఓ సంధ్య కిరణ్మయి,జిల్లా ప్రభుత్వ ఆసుపత్రి పర్యవేక్షకులు ఇందిర,డిసిపిఓ నరసింహా, వైద్యాధికారులు తదితరులు పాల్గొన్నారు.

# బాల్య వివాహాలను అరికడదాం

### ఆడపిల్లలు ఉన్నత చదువులు చదివేలా ప్రోత్సహించాలి: సిఐ రాంలాల్ రాథోడ్

మఖ్తల్ నియోజకవర్గ ప్రతినిధి, మే 01 (ప్రజా జ్యోతి): ఆడపిల్లలపై వివక్షను రూపుమాపాలని, బాల్యవివాహాలను అరికట్టాలని, అందుకు ప్రతిఒకరూ కంకణబద్ధులై ఉండాలని మఖ్తల్ సిఐ రాంలాల్ రాథోడ్ అన్నారు.




శుక్రవారం జిల్లా ఎస్పీ డాక్టర్ వినీత్ ఆదేశాల మేరకు 99 రోజుల "ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక" కార్యక్రమంలో భాగంగా మఖ్తల్ పోలీసులు నారాయణపేట జిల్లా మఖ్తల్ మండలం మంథన్ గోడ్ గ్రామంలో బాల్య వివాహాలపై ప్రత్యేక అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగింది.

ప్రజలకు లింగ వివక్షత నిర్మూలన, మహిళలపై జరుగుతున్న నేరాల నివారణ, పిల్లల హక్కుల పరిరక్షణ, బాల్య వివాహాలు, బాల కార్మిక వ్యవస్థ నిర్మూలన తదితర అంశాలపై అవగాహన కల్పించారు.

ఈ సందర్భంగా సిఐ రాంలాల్ రాథోడ్ మాట్లాడుతూ ఆడపిల్లలను రక్షించడం, చదివించడం వల్ల సమాజంలో ఉన్నత శిఖరాలను అధిరోహిస్తారన్నారు. సమాజంలో వస్తున్న మార్పుల కారణంగా ఆడపిల్లలు వివక్షకు గురవుతున్నారని, ఈ జాఢ్యాన్ని రూపుమాపాలంటే ముందు కుటుంబ వ్యవస్థలో మార్పురావాలన్నారు. అమ్మాయిలు ధైర్యంగా సమస్యలను ఎదురొని, బాగా చదువుకొని ఉన్నత స్థాయిలో ఉండాలని ఆకాంక్షించారు. పాఠశాలలలో విద్యార్థులకు చట్టాలపై అవగాహన, ప్రతి అంశంపై చర్చించగలిగే ధైర్యం ఉండాలన్నారు. అమ్మాయిలు తమ స్నేహితులు లేదా తోటి వారు సమస్యల్లో ఉన్నప్పుడు ధైర్యంగా ఎదురొనేందుకు తోడ్పాటు అందించాలని సూచించారు.

మహిళలను ఎవరైనా వేధిస్తే చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని తెలిపారు.

ప్రస్తుత సమాజంలో బాల్యవివాహాలు అరికట్టాలని ఎక్కడైనా బాల్యవివాహాలు జరిగితే సంబంధిత లోకల్ పోలీసులకు సమాచారం ఇవ్వాలని తెలిపారు.

చట్టపరంగా అమ్మాయిల వివాహ వయస్సు 18 సంవత్సరాలు, అబ్బాయిలకు 21 సంవత్సరాలు అని స్పష్టం చేశారు.

తల్లిదండ్రులు తమ పిల్లలను చిన్న వయస్సులో వివాహం చేయకుండా, వారి చదువు మరియు భవిష్యత్తుపై దృష్టి పెట్టాలని సూచించారు. అనంతరం ఎస్ఐ భాగ్యలక్ష్మి రెడ్డి మాట్లాడుతూ ఇది బాలల భవిష్యత్తును దెబ్బతీసే తీవ్రమైన సమస్య అని



తెలిపారు. బాల్యవివాహాల వల్ల బాలికల ఆరోగ్యం, విద్య, భవిష్యత్తు తీవ్రంగా ప్రభావితమవుతుందని చెప్పారు. పిల్లలను ప్రోత్సహించి ఉన్నత విద్యను అభ్యసించేలా చేయాలని, వారి ఆశయాలను గౌరవించాలని పేర్కొన్నారు. అలాగే వృద్ధ తల్లిదండ్రులను గౌరవంగా చూసుకోవాలని, కుటుంబ విలువలను కాపాడాలని తెలిపారు.

మహిళలపై వేధింపులు, గృహ హింస, మానవ అక్రమ రవాణా వంటి నేరాలపై అప్రమత్తంగా ఉండాలని, అనుమానాస్పద సంఘటనలు గమనించిన వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలని కోరారు. మహిళలు, బాలికలు ఎలాంటి సమస్యలు ఎదురైనా భయపడకుండా ముందుకు వచ్చి పోలీస్ సహాయం పొందాలని సూచించారు.

షి టీమ్ నంబర్..8712670398. 100 / 112 – అత్యవసర పోలీస్ సేవలు, 1091 – మహిళా హెల్ప్‌లైన్, 181 – మహిళల సహాయ కేంద్రం, 1098 – బాలల హెల్ప్‌లైన్ ఈ సందర్భంగా మహిళా భద్రత కోసం ప్రభుత్వం అందుబాటులో ఉంచిన హెల్ప్‌లైన్ నంబర్లను వినియోగించుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ రాజేందర్ గౌడ్, రెవిన్యూ ఆర్ ఐ భూపాల్ రెడ్డి, వ్యవసాయ అధికారి మిథున్ చక్రవర్తి, మాజీ జడ్పిటిసి లక్ష్మారెడ్డి, గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులకు కృష్ణయ్య గౌడ్, గ్రామ ప్రజలు, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

## "కాంగ్రెస్ పాలనలో రైతులపట్ల నిర్లక్ష్యం..?"

### వడ్ల కొనుగోలుపై ప్రభుత్వంపై మండిపడ్డ మాజీ మంత్రి శ్రీనివాస్ గౌడ్

మహబూబ్ నగర్, మే 1 (ప్రజా జ్యోతి బ్యూరో): హన్వాడ మండల పర్యటనకు వెళ్తూ మండల కేంద్రంలో వడ్లు అరబోసి కొనుగోలుకు ఎదురుచూస్తున్న రైతులతో మాజీ మంత్రి వి. శ్రీనివాస్ గౌడ్ మాట్లాడారు. ఈ సందర్భంగా ప్రభుత్వ వ్యవహార శైలిపై ఆయన తీవ్ర స్థాయిలో మండిపడ్డారు. మే 6న వరంగల్‌లో కేసీఆర్ రైతు సదస్సు నిర్వహిస్తున్నారని తెలిసిన వెంటనే అధికారులు వడ్ల కొనుగోలుపై హడావుడిగా చర్యలు ప్రారంభించడం ప్రభుత్వ నిర్లక్ష్యాన్ని బట్టబయలు చేస్తోందని ఆయన అన్నారు. "రైతులు పంట కోసి 15 రోజులు గడిచినా కొనుగోలు ప్రారంభం కాలేదు. ఇప్పుడు సభ పేరు చెప్పగానే కదలిక రావడం దేనికి సంకేతం?" అని ప్రశ్నించారు. ప్రభుత్వం



ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాలకే వడ్లు తీసుకురావాలి, తూర్పరా పట్టాలనే అమలుకాని నిబంధనలు పెట్టడం రైతులను ఇబ్బందులకు గురిచేస్తోందని విమర్శించారు. పాత విధానంలోనే సులభంగా వడ్లు కొనుగోలు చేయాలని డిమాండ్ చేశారు. ఇటీవల కురిసిన వర్షాలతో అనేక చోట్ల వడ్లు తడిసిపోవడంతో రైతులు తీవ్ర నష్టాన్ని ఎదుర్కొంటున్నారని, అయినప్పటికీ అధికారులు కొనుగోలు చేయడంలో ఆలస్యం చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. మక్కలు, జొన్నల కొనుగోలు కూడా ప్రారంభం కాకపోవడంతో రైతులు పండించిన పంటలను ఇళ్లలో, పొలాల్లోనే నిల్వ ఉంచుకోవాల్సి వస్తోందని అన్నారు. రైతుబంధు ఇస్తామని చెప్పిన ప్రభుత్వం ఇప్పటివరకు అమలు చేయలేదని, యూరియా సరఫరా కూడా సకాలంలో అందలేదని, సాగుకు సరిపడా విద్యుత్ ఇవ్వలేదని విమర్శించారు. "కష్టపడి పంట పండించిన రైతుకు కనీసం కొనుగోలు హామీ కూడా ఇవ్వలేకపోతే అది పాలన వైఫల్యం కాదా.?" అని ప్రశ్నించారు. వడ్ల కొనుగోలులో తరుగు పేరుతో అదనంగా రెండు కేజీలు తీసుకోవడం నిబంధనలకు విరుద్ధమని, మిల్లర్లు అధిక తరుగు తీసుకోకుండా అధికారులు కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు. వరంగల్‌లో రైతు డిక్లరేషన్ పేరిట ఇచ్చిన హామీలను కాంగ్రెస్ ప్రభుత్వం రెండున్నర సంవత్సరాలు దాటినా అమలు చేయలేదని, అన్నదాతలను మోసం చేసిందని ఆరోపించారు. ఈ మోసాలను ప్రజల ముందుకు తీసుకురావడానికే అదే వరంగల్‌లో రైతు సదస్సు నిర్వహించాలని నిర్ణయించారని తెలిపారు. ఈ కార్యక్రమంలో ముడా మాజీ చైర్మన్ గంజి వెంకన్న, హన్వాడ సీనియర్ నాయకులు కొండ లక్ష్మయ్య, శ్రీనివాసులు, జంబూలయ్య తదితరులు పాల్గొన్నారు.

## ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాన్ని వేగవంతం చేయాలి

### జిల్లా కలెక్టర్ రిజ్వాన్ భాషా షేక్

గద్వాల మే 01(ప్రజా జ్యోతి ప్రతినిధి): ఇందిరమ్మ పథకం కింద మంజూరైన ఇళ్లను లబ్ధిదారులు వేగవంతంగా పూర్తి చేసుకునేలా అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ ఆదేశించారు.శుక్రవారం ఐడీఓసి సమావేశ మందిరంలో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణ పనుల పురోగతిపై సంబంధిత అధికారులతో కలెక్టర్ సమీక్ష సమావేశం నిర్వహించారు.మండలాల వారీగా మంజూరైన ఇళ్లు,గ్రౌండింగ్,నిర్మాణ దశలు,పనుల పురోగతి,ఇంకా ప్రారంభం కాని ఇళ్లపై తీసుకున్న చర్యలను సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ,జిల్లాలో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం రాష్ట్రంలో చివరి స్థానంలో ఉండడం పట్ల ఆగ్రహం వ్యక్తం చేశారు.తక్షణమే పనుల పురోగతిని వేగవంతం చేసి లక్ష్యాలను సమయానికి పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు.ప్రతి మంగళవారం,గురువారం ఎంపీడీఓలు క్షేత్రస్థాయిలో నిర్మాణ ప్రదేశాలను సందర్శించి



లబ్ధిదారుల సమస్యలను తెలుసుకుని వెంటనే పరిష్కరించాలని సూచించారు.మొదటి విడతలో కేటాయించిన ఇళ్ల నిర్మాణాలు పూర్తి స్థాయిలో గ్రౌండింగ్ జరగాలని స్పష్టం చేశారు.నిర్మాణం ప్రారంభించని లబ్ధిదారుల మంజూరులను రద్దు చేసి,వారి స్థానంలో అర్హులైన కొత్త లబ్ధిదారులను ఎంపిక చేయాలని ఆదేశించారు.ఇందిరమ్మ కమిటీలతో సమన్వయం చేసుకుని ఆసక్తి ఉన్న అర్హులను గుర్తించాలని తెలిపారు.మార్క్ అవుట్ నుంచి బేస్‌మెంట్,స్లాబ్ దశల వరకు ప్రతి దశను కట్టుదిట్టంగా పర్యవేక్షిస్తూ పనులను వేగంగా పూర్తి చేయాలని ఆదేశించారు. ఈ విషయంలో నిర్లక్ష్యం వహించిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.పంచాయతీ కార్యదర్శుల పనితీరును ఎంపీడీఓలు సమగ్రంగా పర్యవేక్షించాలని సూచించారు. అలాగే ఐహెచ్ఎల్ టాయిలెట్లకు సంబంధించిన సాంక్షన్ ఆర్డర్లు వెంటనే జారీ చేసి,ఇల్లు పూర్తయ్యే సమయానికి టాయిలెట్ నిర్మాణం కూడా పూర్తయ్యేలా చర్యలు తీసుకోవాలని చెప్పారు.లబ్ధిదారులకు చెల్లింపులు ఆలస్యం కాకుండా సమయానికి చెల్లింపులు జరగాలని ఆదేశించారు.ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ నర్సింగరావు,హౌసింగ్ పీడీ శ్రీనివాసరావు,డీఆర్డీఓ మునాయిదా బేగం,ఆయా మండలాల ఎంపీడీఓలు,హౌసింగ్ డీఈలు,ఏఈలు తదితరులు పాల్గొన్నారు.

# శివ లింగ ప్రాణ ప్రతిష్ట కార్యక్రమంలో ముఖ్య అతిథిగా నర్సంపేట శాసనసభ్యులు దొంతి మాధవరెడ్డి





**అచ్చంపేట మే 1 (ప్రజా జ్యోతి) :** నర్సంపేట మున్సిపాలిటీ పరిధిలోని వల్లబ్ నగర్ శ్రీ భక్తాంజనేయ స్వామి దేవాలయం నందు వల్లబ్ నగర్ గ్రామ కమిటీ అభివృద్ధి ఆధ్వర్యంలోగత 5 రోజులుగా జరుగుతున్న శ్రీశ్రీశ్రీ మహాదేవ ప్రాణ ప్రతిష్ట మహోత్సవము పరిహార దేవత,ధ్వజస్తంభ ప్రతిష్ట మహోత్సవ కార్యక్రమాలలో భాగంగా. వల్లబ్ నగర్ గ్రామ అభివృద్ధి కమిటీ ఆహ్వానం మేరకు శివ లింగ ప్రాణ ప్రతిష్ట కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న నర్సంపేట శాసనసభ్యులు దొంతి మాధవరెడ్డి వారిని ఘన స్వాగతం పలికిన వేద పండితులు, వల్లబ్ నగర్ గ్రామ కమిటీ సభ్యులు, భక్తాంజనేయస్వామి దేవాలయ కమిటీ సభ్యులు. ఈ సందర్భంగా వారు అర్చకులు ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు శివలింగానికి అభిషేకాలు నిర్వహించి నర్సంపేట నియోజకవర్గం ప్రజలందరూ ఆయురారోగ్యాలతో, అష్టైశ్వర్యాలతో, సుఖసంతోషాలతో ఉండాలని కోరుకున్నారు. పూజా కార్యక్రమం అనంతరం వేద పండితులు ఎమ్మెల్యేకి తీర్థ ప్రసాదాలు అందించి, వేదాశీర్వచనం చేసారు. ఈ కార్యక్రమంలో వారి వెంట నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీనాయకులు, కార్యకర్తలు, పార్టీ శ్రేణులు తదితరులు పాల్గొన్నారు.

# కార్మికుల సంక్షేమమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యం

**– జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా**



**జనగామ జిల్లా ప్రతినిధి, మే 01 (ప్రజాజ్యోతి) :** కార్మికుల సంక్షేమమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యం అని జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా అన్నారు. శుక్రవారం, జిల్లా సమీకృత కలెక్టర్ కార్యాలయంలోని మెయిన్ కాన్ఫరెన్స్ హాల్లో 99 రోజుల ప్రజా పాలన – ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా కార్మిక, ఉపాధి, శిక్షణ, కర్మాగారాల శాఖ ఆధ్వర్యంలో మేడే వేడుకలు – 2026 ను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా ముఖ్య అతిథిగా హాజరై, జ్యోతి ప్రజ్వలన గావించి ఆరంభించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ముందుగా అందరికీ కార్మిక దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. కార్మికుల సంక్షేమమే సమాజ అభివృద్ధికి పునాది అని పేర్కొన్నారు. కర్మాగారాల్లో పని చేస్తున్న కార్మికులు ఎదుర్కొంటున్న వివిధ సమస్యలను గుర్తించి, వాటి పరిష్కారానికి కార్మిక సంఘాలు సమన్వయంతో పనిచేయాల్సిన అవసరం ఉందన్నారు. కార్మికులకు సరైన సబ్సిడీలు, బీమా సదుపాయాల సమస్యలను పరిష్కరించేందుకు తగిన చర్యలు తీసుకోవాలన్నారు. కార్మికుల హక్కుల పరిరక్షణలో కార్మిక సంఘాలు కీలక పాత్ర పోషిస్తున్నాయని, అన్ని సంఘాలు కలిసికట్టుగా పనిచేస్తే సమస్యలకు సమగ్ర పరిష్కారం సాధ్యమవుతుందని తెలిపారు. అలాగే ప్రతి కార్మికుడికి అవసరమైన సహాయం అందిస్తామని హామీ ఇచ్చారు. అంతకుముందు కార్మిక దినోత్సవాన్ని పురస్కరించుకొని కార్మికుల సంక్షేమం, కర్మాగారాల కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలు, కార్మిక సంఘాల పాత్రపై ప్రత్యేక శిక్షణ ఇచ్చి, అవగాహన కల్పించారు. అనంతరం కార్మికుల సాధనాలు, కార్యక్రమాల నివేదిక పుస్తకాన్ని వారు ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఏఎల్ఓ కుమారస్వామి, బీసీ సంక్షేమ శాఖ అధికారి నరసింహ రావు, ఏబీసీడీఓ రవీందర్, ఎస్సీ సంక్షేమ శాఖ అధికారి విక్రమ్, వివిధ కార్మిక సంఘాల ప్రతినిధులు, కార్మికులు, తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా ప్రపంచ కార్మిక దినోత్సవ మేడే ఉత్సవాల వేడుకలు



**ఎల్కతుర్తి మే 01 (ప్రజా జ్యోతి) :** భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ మండల సమితి ఆధ్వర్యంలో మేడే ఉత్సవాలను ఎల్కతుర్తి మండలంలోని గోపాల్పూర్ కేశవాపూర్ బావుపేట్ పెంచికల్పేట్ తదితర గ్రామాలతో పాటు ఎల్కతుర్తి మండల కేంద్రం అంబేద్కర్ సర్కిల్ వద్ద కార్మికుల పర్వదినం కార్మికుల హక్కుల దినం మేడేను ఘనంగా నిర్వహించారు. సిపిఐ మరియు వివిధ ప్రజా సంఘాల నాయకులు ఈ సమావేశంలో పాల్గొని 1986 మే 1 నాడు అమెరికాలోని చికాగో నగరంలో పని పరిస్థితుల మెరుగుదల కోసం వేతనాల పెంపు కోసం 8 గంటల పని దినాల కోసం పోరాడి అమరులైన ఎనిమిది మంది కార్మికులకు ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు కామ్రేడ్ ఉట్కూరి రాములు హాజరయ్యారు. సిపిఐ మండల కార్యదర్శి శనిగరపు రాజ్ కుమార్, జెండా ఆవిష్కరణ చేయడం జరిగింది. సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు ఉట్కూరి రాములు మాట్లాడుతూ, చికాగో నగరంలో ప్రారంభమైన కార్మికుల పోరాట ఫలితంగా ఈ జెండాగా ఆ జెండాలోని సుత్తి కొడవలి కార్మిక కర్షకులు ఐక్యత చిహ్నంగా ఏర్పడిందన్నారు. అదే స్ఫూర్తితో నేడు భారతదేశంలో కార్మిక చట్టాల మెరుగుదల రైతుల సంక్షేమం కోసం సిపిఐ ఆలు పెరుగని పోరాటం చేస్తుందన్నారు. మనమంతా కార్మికులు రైతుల హక్కుల కోసం నిరంతరం పోరాటం చేస్తూ పెట్టుబడి దారుల పాశవిక భూస్వాముల అణిచివేతను ఎదుర్కోవాలని ప్రజలకు పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో పార్టీ ప్రజాసంఘాల నాయకులు మర్రి శ్రీనివాస్, వేముల కృష్ణకర్, డి హెచ్ పి ఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి నిమ్మల మనోహర్, రేణి కుంట్ల సాంబయ్య, వామపక్ష పార్టీలు ఐక్యమై పోరాటాలు నిర్వహించి నూతన స్ఫూర్తిని ప్రజల్లో నింపాలని నరేంద్ర మోడీ ప్రవేశపెట్టిన పాశావికమైన లేబర్ కోడులను రద్దు చేయాలని డిమాండ్ చేశారు. ఎంతో ఉత్సాహవంతమైన వాతావరణంలో ప్రపంచ కార్మికులారా ఏకంకండి మేడే అమరవీరులకు జోహార్లు అర్పించారు. ఈ కార్యక్రమంలో తండ మొండయ్య, ఆరేపల్లి చంద్రమౌళి, వేముల కుమారస్వామి, వివిధ ప్రజా సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## మే డే ప్రపంచ కార్మిక దినోత్సవ వేడుకల్లో పాల్గొని

# జెండా ఆవిష్కరణ చేసిన మాజీ ఎమ్మెల్యే పెద్ది






**నర్సంపేట మే 1 (ప్రజాజ్యోతి) :** నర్సంపేట పట్టణంలోని వ్యవసాయ మార్కెట్ వద్ద జరిగిన మేడే ప్రపంచ కార్మిక దినోత్సవ వేడుకల్లో పాల్గొని జెండా ఆవిష్కరణ చేసిన నర్సంపేట మాజీ శాసనసభ్యులుపెద్ది సుదర్శన్ రెడ్డి నర్సంపేట పట్టణంలో బిఆర్టీయు ఆధ్వర్యంలో జరిగిన మేడే ఉత్సవాల్లో పాల్గొని జెండా ఆవిష్కరణ చేసి కార్మిక సోదరులకు మేడే శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ మే డే సందర్భంగా కార్మిక లోకానికి బీఆర్ఎస్, బి ఆర్ టి యు తరఫున ముందస్తుగా శుభాకాంక్షలు. పోరాట దృక్పథంతో ఎదిరించేటువంటి ఆలోచనతో మరోసారి పోరాటం చేయాల్సినటువంటి అవసరం ఉంది సందర్భంగా తెలంగాణ రాష్ట్రంలో కేంద్ర బిజెపి ప్రభుత్వం పాపిస్టు ప్రభుత్వం కార్మిక హక్కుల సాధించినటువంటి తర్వాత కార్మికులకు రక్షణ లేకుండా కార్మికులకు రక్షణ కల్పించినటువంటి కార్మిక చట్టాలను అనిచి వేసే విధంగా నాలుగు లేబర్ కోట్ల రూపంలో తీసుకువచ్చి రాష్ట్రాలలో అమలు చేయాలని చెప్పిన సందర్భంగా కేంద్ర ప్రభుత్వం బిజెపి రాష్ట్ర ప్రభుత్వం కాంగ్రెస్ నాలుగు లేబర్ కోర్ల అమలు చేసే ప్రయత్నం చేస్తున్నాయి. దాన్నిపూర్తిగా వ్యతిరేకిచ్చినటువంటి కార్మిక సంఘం బిఆర్టియు కెసిఆర్ నాయకత్వంలో ఉన్న బడినటువంటి కార్మిక వర్గం.. బిఆర్టియు ఎంత బలోపేతం అయితే నాలుగు లేబర్ కోడ్లను అంత బలంగా ఎదిరించవచ్చు ప్రధాన ప్రతిపక్షంగా బిఆర్ఎస్ అనుబంధ సంస్థగా బిఆర్టియు ఉందని తెలియజేస్తున్నాను రాష్ట్రంలో కార్మిక హక్కులను కాపాడుకోవడంలో కార్మికుల రక్షించడంలో,బిఆర్ఎస్,బి ఆర్ టి యు మరిన్ని పోరాటాలకు సిద్ధంగా ఉంది. మేడే సందర్భంగా నర్సంపేట నియోజకవర్గ ఉమ్మడి వరంగల్ జిల్లా తెలంగాణ రాష్ట్ర కార్మిక సోదరులందరికీ మరోసారి మేడే శుభాకాంక్షలు తెలియజేస్తున్నాను. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ కోఆర్డినేటర్,పట్టణ పార్టీ అధ్యక్షుడు, జిల్లా నాయకులు,బి ఆర్ టి యు అంగన్వాడి యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు, బిఆర్టియు జిల్లా అధ్యక్షులు, క్లస్టర్ బాధ్యులు, కౌన్సిలర్లు, మాజీ కౌన్సిలర్లు, మహిళా విభాగం బాధ్యులు,కార్మిక సంఘం నియోజకవర్గ జిల్లా నాయకులు,కార్మికులు,పట్టణ పార్టీ ముఖ్య నాయకులు, పాల్గొన్నారు.

# భద్రకాళీ ఆలయంలో ఆధ్యాత్మిక మహోత్సవాలకు ఘన ముగింపు

- చక్రతీర్థోత్సవం, ధ్వజావరోహణం, పుష్పయాగం వైభవంగా • భక్తి పరవశంలో మునిగిన భద్రకాళీ క్షేత్రం
- సంప్రదాయం, ఆధ్యాత్మికత కలయికగా బ్రహ్మోత్సవాలు • విశేష పూజలతో దేవస్థానం దివ్య కాంతి
- రూ.1 కోటి వ్యయంతో 30 అడుగుల రథ నిర్మాణానికి శ్రీకారం









**హనుమకొండ, మే 01 (ప్రజాజ్యోతి) :** చరిత్ర ప్రసిద్ధిగాంచిన శ్రీ భద్రకాళీ దేవస్థానంలో గత పన్నెండు రోజులుగా అత్యంత వైభవంగా నిర్వహించబడిన శ్రీ భద్రకాళీ భద్రేశ్వరుల కళ్యాణ బ్రహ్మోత్సవాలు గురువారం ఘనంగా ముగిశాయి. ఈ సందర్భంగా చక్రతీర్థోత్సవం (చక్రస్నానం), ధ్వజావరోహణం, ఘటాభిషేకం, పుష్పయాగం వంటి ప్రధాన కార్యక్రమాలు భక్తుల నడుమ ఆధ్యాత్మిక వాతావరణంలో నిర్వహించబడ్డాయి. గురువారం ఉదయం 4 గంటలకు అమ్మవారికి నిత్యాహ్నికం నిర్వహించి, అనంతరం స్నపనవిధి, విశేష పూజలు, పూర్ణాహుతి కార్యక్రమాలు శాస్త్రోక్తంగా జరిగాయి. తర్వాత సువాసినీమణులు కలిసి నిర్వహించిన చూర్ణోత్సవం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. పసుపు కొమ్ములు, సుగంధ ద్రవ్యాలతో సిద్ధం చేసిన చూర్ణాన్ని అమ్మవారికి సమర్పించి, చక్రతీర్థోత్సవంలో వినియోగించారు. ముఖ్య అర్చకులు వెంకటనాగరాజ శర్మ నేతృత్వంలో, వేముగంటి సుధాకర్ శర్మ ఆధ్వర్యంలో చక్రతీర్థోత్సవం వైభవంగా నిర్వహించగా, భారీగా తరలివచ్చిన భక్తులు దివ్యానుభూతిని పొందారు. అనంతరం భేరీతాడనం నిర్వహించి ధ్వజావరోహణం చేశారు. బ్రహ్మోత్సవాల్లో జరిగిన లోపాలు నివృత్తి చెందాలనే ఉద్దేశంతో శతఘటాభిషేకం నిర్వహించి, రాత్రి పుష్ప యాగాన్ని ఘనంగా నిర్వహించారు. పుష్పయాగంలో భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని భక్తి పరవశతలో మునిగిపోయారు. అర్చకులు దశార్చనారాధన నిర్వహించడం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. ఈ సందర్భంగా వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి స్వీయ ఖర్చుతో సుమారు రూ.1 కోట్ల వ్యయంతో 30 అడుగుల రథ నిర్మాణానికి శ్రీకారం చుట్టారు. ఇందులో భాగంగా రూ.45 లక్షలను అడ్వాన్స్‌గా చెల్లించి, మహారాష్ట్రలోని నాగపూర్ నుండి తెప్పించిన టేకు కలపతో రథ నిర్మాణ పనులను ప్రారంభించారు. శిల్పి గిర్మాజి ప్రవీణ్ చారి ఆధ్వర్యంలో ఈ పనులు కొనసాగనున్నాయి. దేవాలయ చైర్మన్ డా.బి.శివసుబ్రహ్మణ్యం, ధర్మకర్తలు తొనుపునూరి వీరన్న, గాదె శ్రవణ్ కుమార్ రెడ్డి, ఓరుగంటి పూర్ణచందర్, జారతి వెంకటేశ్వర్లు, బింగి సతీష్, పాలడుగుల ఆంజనేయులు, అనంతుల శ్రీనివాస్, మూగా శ్రీనివాసరావు తదితరులు, కార్యనిర్వహణాధికారి రామల సునీత మరియు ప్రధాన అర్చకులు పాల్గొని రథ నిర్మాణ పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆలయ ఈఓ రామల సునీత మాట్లాడుతూ, బ్రహ్మోత్సవాలు విజయవంతం కావడానికి సహకరించిన అధికారులు, దాతలు, భక్తులు, కుల సంఘాలు, అలాగే ఎలక్ట్రానిక్ మరియు ప్రింట్ మీడియా ప్రతినిధులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ బ్రహ్మోత్సవాలు భక్తి, సంప్రదాయం, ఆధ్యాత్మికత కలయికగా భక్తులకు చిరస్మరణీయ అనుభూతిని మిగిల్చాయి.

# మేడే స్ఫూర్తితో ఉద్యమించాలి

- 4 లేబర్ కోడ్‌లను రద్దు చేయాలి • సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షులు గడ్డం రమేష్
- సీపీఎం జిల్లా కమిటీ సభ్యులు ఈసంపెల్లి బాబు






**నర్సంపేట మే 1(ప్రజా జ్యోతి) :** మే డే స్ఫూర్తితో ప్రజలందరూ ఐక్యంగా ఉద్యమించాలని సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షులు గడ్డం రమేష్, సీపీఎం జిల్లా కమిటీ సభ్యులు ఈసంపెల్లి బాబు పిలుపునిచ్చారు. ప్రపంచ కార్మిక దినోత్సవం మేడే సందర్భంగా నర్సంపేట పట్టణంలోని 16 సెంటర్లలో, సీపీఎం,సీఐటీయూ,జెండా ఆవిష్కరణలు చేయడం జరిగింది. వరంగల్ రోడ్డు నుండి అంబేద్కర్ సెంటర్ వరకు భారీ ర్యాలీ నిర్వహించడం జరిగింది, అనంతరం అంబేద్కర్ సెంటర్ వద్ద 10 వార్డు కౌన్సిలర్ హన్మకొండ శ్రీధర్ అధ్యక్షతన సభ ఏర్పాటు చేయడం జరిగింది ఈ సభ కు ముఖ్యఅతిథిగా హాజరైన సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షులు గడ్డం రమేష్, సీపీఎం జిల్లా కమిటీ సభ్యులు ఈసంపెల్లి బాబు మాట్లాడుతూ చికాగోనగర పురవీధుల్లో పని గంటల తగ్గింపు కోసం జరిగిన విరోచిత పోరాటంలో కార్మికులు అసువులు బాసిన సందర్భంగా ఆనాడు కార్మికుల హక్కులకు గుర్తుగా ఎర్రజెండా వెలిసిందని ఆ పోరాటం కాలక్రమేనా ఎనిమిది గంటల పని దినాన్ని సాధించి పెట్టిందని కార్మికులతో 24 గంటలు పనిచేసే దాస్య సుంకలాల నుండి కార్మిక వర్గానికి విముక్తి కలిగించిన పోరాటమే మేడే అని ఆ మేడేను కార్మిక వర్గం ప్రజలందరూ కలిసి జరుపుకోవాలని వారి హక్కులకు భంగం వాటిల్లిన సందర్భంలో ఆ ప్రభుత్వాల మీద పోరాటాలు ఉద్యమాలు చేసి హక్కులను సాధించుకోవాలని ఆయన పిలుపునిచ్చారు భారతదేశానికి స్వతంత్రం వచ్చే 77 వసంతాలు గడిసిపోతున్న కేంద్రంలో ఉన్న బిజెపి ప్రభుత్వం ప్రభుత్వ రంగ సంస్థలను ఫ్యాక్టరీలను ప్రైవేటు వ్యక్తులకు దారా దత్తం చేస్తుందని అలాగే బిజెపి అధికారంలోకి వచ్చిన తర్వాత కార్మికుల శ్రమదోపిడి పెరిగిందని పెట్టుబడిదారీ వర్గాలకు కార్మికుల శ్రమను అదనంగా దోచిపెట్టడం కోసం కార్మిక చట్టాల సవరణతో పాటు ఎన్నో పోరాటాలతో సాధించుకున్న పని గంటల తగ్గింపును ఎనిమిది గంటల నుండి 12 గంటలకు పెంచిన ఘనత ఈ బిజెపి ప్రభుత్వానికి దక్కుతుందని అన్నారు రాష్ట్ర ప్రభుత్వం కార్మికుల హక్కులను కాలరాస్తూ ఆర్టీసీ కార్మికుల హక్కులను ఉపాధి హామీ కూలీలను పనులు దొరకకుండా నిధుల కోతల విధిస్తున్నాయి కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఉపాధి హామీ చట్టంలో ఉన్నటువంటి కూలీల హక్కులను హరించి వేస్తూ పాలన కొనసాగిస్తున్నాయని అందులో భాగంగా రాష్ట్ర ప్రభుత్వం ఉపాధి హామీ ఫీల్డ్ అసిస్టెంట్లను తొలగించి వారికి పని భద్రత లేకుండా చేస్తుందని అలాగే గ్రామపంచాయతీ కార్మికులు ఆశాలు, అంగన్వాడి ఇతర రంగాల కార్మికుల హక్కులను రాష్ట్ర ప్రభుత్వం పట్టించుకోవడంలేదని పెరిగిన ధరలకు అనుగుణంగా వారి వేతనాలు పెంచకపోవడం దారుణమని అన్నారు. అందుకే కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు కార్మిక ఉద్యోగ, రైతు ,కూలీ వ్యతిరేక విధానాలను అవలంబిస్తూ ప్రజల శ్రమ శక్తిని దోచుకు తింటున్నాయని పాలకవర్గంలో ఉన్నవాళ్లు వేల కోట్ల రూపాయలు సంపాదనకు తెగబడుతూ ప్రజలను అడ్డు విరుస్తూ రాజకీయ పబ్బం కడుపుకోవడం కోసం సంక్షేమ పథకాల పేరుతో ప్రజలను జో కొడుతున్నారని సంక్షేమ పథకాలు ఏ రోజు పేదలకు న్యాయం చేసేటివి కావాలని తాత్కాలిక ప్రయోజనాల కోసం ప్రజలు వెంపర్లాడకుండా దీర్ఘకాలిక సమస్యల సాధన కోసం రాబోయే రోజుల్లో విప్లవాన్ని జయప్రదం చేసుకోవడం కోసం ప్రజలందరూ ఐక్యంగా పోరాడి వారి హక్కులను కాపాడే కార్మిక వర్గానికి రాజ్యాధికారాన్ని ఇస్తే సమస్యలు పరిష్కారమవుతాయి అని ఆయన ప్రజలకు పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లాకమిటీ కోరబోయిన కుమార స్వామి పట్టణ కమిటీ సభ్యులు, గడ్డమీద బాలకృష్ణ,కందికొండ రాజు, హన్మకొండ సంజీవ, ఇప్ప సతీష్, బుర్రీ ఆంజనేయులు ఎండి ఫరీదా,వజ్జంతి విజయ,కలకోటి అనిల్,ఉదయగిరి నాగమణి, దాసరి నరేశ్ ,జగన్నాథం కార్తీక్,కార్మికులు అలువాల రాజు,యాకుబ్, రాజేందర్ కార్మికులు,డ్రైవర్లు తదితరులు పాల్గొన్నారు.

# పలివెల్పులలో ఘనంగా కార్మిక దినోత్సవ వేడుకలు



**హసన్‌పర్తి, మే 1(ప్రజాజ్యోతి) :** హసన్‌పర్తి మండలంలోని పలివెల్పుల గ్రామంలో కార్మిక దినోత్సవం సందర్భంగా శుక్రవారం ఘనంగా వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా సీపీఐ(ఎం) సీనియర్ నాయకుడు సారంపల్లి వాసుదేవరెడ్డి చేతుల మీదుగా జెండా ఆవిష్కరణ జరిగింది. ఈ సందర్భంగా వాసుదేవరెడ్డి మాట్లాడుతూ కార్మిక దినోత్సవం కార్మికుల పోరాటాలకు ప్రతీకగా నిలిచిందన్నారు. ప్రపంచవ్యాప్తంగా కార్మికుల హక్కుల కోసం జరిగిన త్యాగాల ఫలితమే ఈ రోజు అని పేర్కొన్నారు. ప్రస్తుతం దేశంలో కార్మికుల హక్కులు క్షీణిస్తున్నాయని, ప్రభుత్వాలు కార్మిక వ్యతిరేక విధానాలను అమలు చేస్తున్నాయని విమర్శించారు. కనీస వేతనాల పెంపు, ఉపాధి భద్రత కల్పన, కార్మిక సంక్షేమానికి ప్రాధాన్యత ఇవ్వాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కార్మిక వర్గం ఐక్యంగా పోరాడితేనే హక్కులు సాధ్యమవుతాయని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా కమిటీ సభ్యురాలు వేలు రజిత, మండల కమిటీ సభ్యులు మంద సుచందర్, వేలు సుమన్, సాధు సుధాకర్, ప్రవీణ్, షబ్బీర్, చందన, కావ్య, పద్మ, స్వాతి, తార, యేసుపాదం, ఇర్మియా, రాజు, వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

# ఎల్కతుర్తిలో కోర్టు స్థాపనకు మంజూరు

- మంత్రి పొన్నం ప్రభాకర్‌కి పాలాభిషేకం
- కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు ఎలిగేటి ఇంద్రసేనారెడ్డి



**ఎల్కతుర్తి మే 01 (ప్రజా జ్యోతి) :** ఎల్కతుర్తి మండలంలో జూనియర్ సివిల్ జడ్జ్ జుడిషియల్ మెజిస్ట్రేట్ ఆఫ్ ఫస్ట్ క్లాస్ కోర్టు స్థాపనకు తెలంగాణ ప్రభుత్వం ఆమోదం తెలిపిన సందర్భంగా రాష్ట్ర బీసీ మరియు రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్ పట్టుదల నిరంతర కృషికి ప్రశంసలు వెల్లువెత్తుతున్నాయి. శుక్రవారం డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కూడలి వద్ద ఎల్కతుర్తి మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో మంత్రికి పాలాభిషేకం నిర్వహించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు ఎలిగేటి ఇంద్రసేనారెడ్డి ఏఎంసి చైర్మన్ సూకినే సంతాజి, మాట్లాడుతూ, వేలేరు భీమదేవరపల్లి ధర్మసాగర్ కమలాపూర్ ఎల్కతుర్తి మండలాల ప్రజలకు ఈ కోర్టు ఎంతో ఉపయుక్తంగా ఉంటుందని తెలిపారు. ఇప్పటివరకు న్యాయ సేవల కోసం దూర ప్రాంతాలకు వెళ్లాల్సి వచ్చేదని ఇకపై స్థానికంగా అందుబాటులో ఉండే విధంగా కోర్టు ఏర్పాటు కావడం ప్రజలకు ఎంతో మేలు చేస్తుందని పేర్కొన్నారు. మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్ కృషి ఫలితంగా ఈ కోర్టు ఆమోదం పొందడం పట్ల ప్రాంత ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో పిసిసి సభ్యులు బొమ్మనపల్లి అశోక్ రెడ్డి, సింగిల్ విండో మాజీ చైర్మన్ గోలి రాజేశ్వరరావు, మాజీ ఎంపీపీ గోలి శ్యాంసుందర్ రెడ్డి, మాజీ సర్పంచ్ యాదగిరి గౌడ్, సర్పంచుల ఫోరం మండల అధ్యక్షుడు పుల్లూరి శ్రీధర్ రావు, సర్పంచులు బత్తిని రవీందర్ గౌడ్, ఘనబోయిన రాజు యాదవ్, గొల్లపల్లి సంపత్, ముప్పు శ్రీనివాస్, ఎల్కతుర్తి కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు శీలం అనిల్ కుమార్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ బండి సుధాకర్ గౌడ్ రావుల రమేష్, తౌటం నరేందర్, మన్నుర్తి రాజయ్య, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు డాక్టర్ బొల్లెపోగు రమేష్ బాబు, శనిగరం వెంకటేష్, బొంకూరి యాదగిరి, శనిగరం సాహూ, అడ్వకేట్ గడ్డం విష్ణువర్ధన్, గడ్డం సంజీవ్, బొజ్జ గోపాల్, కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# దామెర గ్రామంలో ఘనంగా మేడే వేడుకలు

- దేశ అభివృద్ధిలో కార్మికులే వెన్నెముక
- ముఖ్యఅతిథిగా బిజెపి మండల పార్టీ అధ్యక్షుడు మన్నుర్తి శ్రీకాంత్ యాదవ్





**ఎల్కతుర్తి మే 01 (ప్రజాజ్యోతి) :** ప్రపంచ కార్మిక దినోత్సవం మేడే సందర్భంగా ఎల్కతుర్తి మండలం దామెర గ్రామంలో కార్మిక సంఘాల ఆధ్వర్యంలో వేడుకలు అత్యంత ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి బిజెపి మండల అధ్యక్షుడు మన్నుర్తి శ్రీకాంత్ యాదవ్ ముఖ్య అతిథిగా హాజరై కార్మికులతో కలిసి జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా శ్రీకాంత్ యాదవ్ మాట్లాడుతూ, దేశ అభివృద్ధిలో కార్మికులే వెన్నెముక అని కొనియాడారు. కార్మికుల సంక్షేమం కోసం కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెడుతున్న పథకాలను వివరించారు. కార్మికుల హక్కుల రక్షణకు మరియు వారి కష్టానికి తగిన ప్రతిఫలం దక్కేల ప్రతి ఒక్కరు కృషి చేయాలి. బిజెపి పార్టీ ఎల్లప్పుడు శ్రమజీవుల పక్షాన నిలబడుతుంది అని ఆయన పేర్కొన్నారు. చికాగో అమరవీరులకు నివాళులర్పించిన అనంతరం స్థానిక కార్మికులను మన్నుర్తి శ్రీకాంత్ యాదవ్ ఆత్మీయంగా పలకరించి మేడే శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కార్మిక సంఘం అధ్యక్షుడు

## ఘనంగా శివన్నగూడలో మే డే వేడుకలు

### ఫ్రీ బస్సుతో మా కుటుంబ పోషణ కరువు
### ఆటో డ్రైవర్లను ప్రభుత్వం ఆదుకోవాలి

మర్రిగూడ,మే 01(ప్రజాజ్యోతి): మండలంలోని శివన్నగూడ గ్రామంలో ప్రపంచ కార్మిక దినోత్సవం మే డే వేడుకలను ఏఐటీయూసీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా జెండా ఆవిష్కరణ చేసి



ప్రపంచ కార్మికులారా ఏకం కండి అని నినాదాలు చేశారు. కార్మికుల హక్కుల కోసం పోరాడాలని వారు పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం ప్రవేశపెట్టిన మహిళలకు ఫ్రీ బస్సు వల్ల ఆటో గిరాకి లేక కుటుంబ పోషణ కరువైందన్నారు. ప్రభుత్వం ఆటో డ్రైవర్లని ఆదుకొని తగిన జీవన భృతి ఇవ్వాలన్నారు.ఈ కార్యక్రమంలో శివన్నగూడ సర్పంచ్ రాపోల్ యాదగిరి,లపంగి సుదర్శన్, లపంగి యాదయ్య, అధ్యక్షులు సిరిపంగి శ్రీకాంత్,ఉపాధ్యక్షులు కట్ట యాదయ్య, ఉపాధ్యక్షులు మహేష్,కార్యదర్శి లపంగి సాయి,కె.సుధీర్, దాసరి మహేందర్, చంద్రయ్య, కృష్ణయ్య,తదితరులు పాల్గొన్నారు.

## బాలలను పోషించలేని వారు ఉయ్యాలలో ఉంచాలి

### బాలలను అమ్మడం, కొనడం చట్టం రీత్యా నేరం
### సీడీపీఓ సక్కు భాయ్

మర్రిగూడ, మే 01(ప్రజా జ్యోతి ): ఆర్థిక ఇబ్బందులు ఇతర సమస్యల వల్ల బాలలను పోషించలేని వారు ఉయ్యాలలో ఉంచాలని,బాలలను అమ్మడం,కొనడం చట్టం రీత్యా నేరం అని, జేజే యాక్ట్ సెక్షన్ 80, 81



ద్వారా 3 నుండి 5 సంవత్సరాల జైలు శిక్,జరిమాన విధించబడుతుందని సీడీపీఓ సక్కు భాయ్ అన్నారు.99 రోజులు ప్రజా పాలనా ప్రగతి ప్రణాళిక భాగంగా మర్రిగూడ హాస్పిటల్ నందు ఉయ్యాల కార్యక్రమం ప్రారంభించడం జరిగింది.పిల్లలు కావాలనుకునే వారికీ ప్రభుత్వమే దత్తత ఇస్తుందని ఆమె పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో హాస్పిటల్ సూపడెంట్ శంకర్ నాయక్, మండల మెడికల్ ఆఫీసర్ డాక్టర్ షాలిని,ఐసీడీస్ సూపరవైజర్ వైష్ణవి, డీసీపీయూ సిబ్బంది రాము, హాస్పిటల్ సిబ్బంది, అంగన్వాడీ టీచర్స్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా మేడే ఉత్సవాలు

చింతలపాలెం, మే 1 (ప్రజా జ్యోతి) : ప్రపంచ కార్మికుల దినోత్సవం సందర్భంగా చింతలపాలెం మండల కేంద్రంలోని భారత కమ్యూనిస్టు పార్టీ కార్యాలయం (సోమిరెడ్డి వెంకటరెడ్డి భవన్) వద్ద మేడే ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు. సిపిఐ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన జెండాను రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు ఉస్తెల సృజన ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రభుత్వ మరియు ప్రైవేట్ రంగాలలో పనిచేస్తున్న కార్మికులు, కర్షకులకు మేడే శుభాకాంక్షలు తెలిపారు.



కేంద్రంలో అధికారంలో ఉన్న బీజేపీ ప్రభుత్వం కార్మిక చట్టాలను దెబ్బతీసే విధంగా నల్ల చట్టాలను తీసుకురావాలని చేస్తున్న ప్రయత్నాలను విరమించుకోవాలని డిమాండ్ చేశారు. కార్మికుల హక్కుల పరిరక్షణ కోసం సిపిఐ ఆధ్వర్యంలో నిరంతరం పోరాటాలు కొనసాగిస్తామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ మండల కార్యదర్శి చింతిరాల రవి, వార్డు సభ్యులు చిత్తలూరి వీరబాబు, వీరంరెడ్డి జ్యోతి వీరారెడ్డి, నాయకులు అబ్దుల్ భాషా, భీమిశెట్టి పద్మ, తాళ్లూరి సత్యనారాయణ, భీమిశెట్టి సత్యం, షేక్ జియాలుద్దీన్, దొంగల అంకరాజు, తోకల సైదులు, మైబు, శాగంరెడ్డి శ్రీనివాస్ రెడ్డి, ఉత్తల కొండారెడ్డి, చింతిరాల నాగేశ్వరరావు, చింతిరాల రామారావు, చిలక యేసు తదితరులు పాల్గొన్నారు.

## నకిరేకల్‌లో ఘనంగా మే డే వేడుకలు

నకిరేకల్, ప్రజా జ్యోతి : అంతర్జాతీయ కార్మిక దినోత్సవం సందర్భంగా ప్రభుత్వ విప్, నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం కార్మిక, కర్షక లోకానికి మే డే



శుభాకాంక్షలు తెలిపారు. శుక్రవారం నకిరేకల్ పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయం నుంచి భారీ ర్యాలీ నిర్వహించిన ఆయన, మెయిన్ సెంటర్, ప్రభుత్వ ఆసుపత్రి, బస్టాండ్ సమీపం మరియు గౌడ సంఘంలో వివిధ కార్మిక సంఘాల జెండాలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ మే డే అనేది అమెరికాలోని చికాగోలో కార్మికుల హక్కుల కోసం జరిగిన చారిత్రాత్మక పోరాటానికి గుర్తుగా ప్రపంచవ్యాప్తంగా నిర్వహిస్తున్న రోజని తెలిపారు.
కార్మికుల హక్కుల పరిరక్షణకు కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి ఉందని, సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలో ఆర్టీసీ కార్మికుల సమస్యలను పరిష్కరించామని చెప్పారు. కేంద్ర ప్రభుత్వం తీసుకొస్తున్న 12 గంటల పని దినం విధానాలకు వ్యతిరేకంగా పోరాటం కొనసాగుతుందని పేర్కొన్న ఆయన, రాష్ట్రంలో కార్మికులకు సంఘాలు ఏర్పాటు చేసుకునే హక్కును తిరిగి కల్పించామని అన్నారు. గత ప్రభుత్వం రాష్ట్రాన్ని అప్పుల ఊబిలోకి



నెట్టిందని, ప్రస్తుతం ప్రజా ప్రభుత్వం రాష్ట్రాన్ని అభివృద్ధి దిశగా నడిపిస్తోందని తెలిపారు. నియోజకవర్గంలో ఇప్పటికే 3500 ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేశామని, వచ్చే విడతలో నకిరేకల్ పట్టణంలో మరో 1000 ఇళ్లు ఇల్లు లేని పేదలకు అందజేస్తామని ఎమ్మెల్యే వెల్లడించారు. రేషన్ కార్డులు, సన్నబియ్యం, 200 యూనిట్ల ఉచిత విద్యుత్, రూ.500కే గ్యాస్ సిలిండర్, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం వంటి సంక్షేమ పథకాలను ప్రభుత్వం అమలు చేస్తోందని చెప్పారు. ఈ కార్యక్రమంలో వివిధ కార్మిక సంఘాల నాయకులు, కార్మికులు, ప్రజాప్రతినిధులు మరియు స్థానిక నాయకులు పాల్గొన్నారు.

## మల్లేపల్లిలో ఘనంగా మే డే వేడుకలు

మల్లేపల్లి ,మే 1(ప్రజా జ్యోతి): అంతర్జాతీయ కార్మిక దినోత్సవం సందర్భంగా మల్లేపల్లి పట్టణంలో మే డే వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ



సందర్భంగా ఐఎన్‌టీయూసీ జిల్లా ఉపాధ్యక్షుడు మేకల రాజేందర్ రెడ్డి కార్మిక, కర్షక లోకానికి శుభాకాంక్షలు తెలిపారు.పట్టణ కేంద్రంలోని మార్కెట్ యార్డు ముందు కార్మిక సంఘాల జెండాను కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు ఉట్కూరు వేమన్ రెడ్డి, సర్పంచ్ పసునూరి యుగేందర్ రెడ్డి తో కలిసి ఆవిష్కరించారు.ఈ సందర్భంగా రాజేందర్ రెడ్డి మాట్లాడుతూ, అమెరికాలోని చికాగోలో కార్మికుల హక్కుల కోసం జరిగిన చారిత్రాత్మక పోరాటానికి గుర్తుగా మే డేను ప్రపంచవ్యాప్తంగా నిర్వహిస్తున్నారని తెలిపారు. కార్మికుల హక్కుల పరిరక్షణకు కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి ఉందని, సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలో ఆర్టీసీ కార్మికుల సమస్యలను పరిష్కరించామని చెప్పారు.కేంద్ర ప్రభుత్వం తీసుకొస్తున్న 12 గంటల పని విధానాలకు వ్యతిరేకంగా పోరాటం కొనసాగుతుందని పేర్కొంటూ, రాష్ట్రంలో కార్మికులకు సంఘాలు ఏర్పాటు చేసుకునే హక్కును తిరిగి కల్పించామని అన్నారు. గత ప్రభుత్వం రాష్ట్రాన్ని అప్పుల ఊబిలోకి నెట్టిందని, ప్రస్తుతం ప్రజా ప్రభుత్వం అభివృద్ధి దిశగా రాష్ట్రాన్ని ముందుకు తీసుకెళ్తోందని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఐఎన్‌టీయూసీ జిల్లా జనరల్ సెక్రటరీ సైదాచారి, దుగ్గే వెంకన్న, పట్టణ అధ్యక్షుడు సురేందర్ రెడ్డి, పసునూరి చెన్నయ్య చారి, అందోజు కోటా చారి, గౌరోజు శివయ్య చారి, పసునూరి చంద్రశేఖర్, ఆడెపు శోభన్, అన్యపాక సంజీవ, సహదేవుడు, ఎల్లయ్య, బొంగురాల లక్ష్మయ్య, బొంత మహేందర్, రమావత్ శీను, మునావత్ శంకర్, అన్యపాక సురేష్, సూర్యనారాయణ, కేసాని రాజు, కొండపల్లి ఆంజనేయులు, యూనిస్ తదితర కార్మిక సంఘాల నాయకులు, కార్మికులు, ప్రజాప్రతినిధులు మరియు స్థానిక నాయకులు పాల్గొన్నారు.

## మేడే' స్ఫూర్తితో కార్మిక , కర్షక, ప్రజా వ్యతిరేక విధానాలపై పోరాడుదాం

ఆలేరు, మే 1, ప్రజాజ్యోతి: కార్మిక హక్కులను కాలరాస్తున్న బిజెపి విధానాలను ఎండ గడుదామని నాటి మేడే స్ఫూర్తితో హక్కుల రక్షణకై పోరాడుదామని సిపిఎం మండల కార్యదర్శి దూపటి వెంకటేష్ పిలుపునిచ్చారు.శుక్ర వారం యాదాద్రి భువనగిరి జిల్లా మండల వ్యాప్తంగా




'మేడే' సందర్భంగా శర్బన పురం , గొలనుకొండ గ్రామాల్లో జండావిష్కరణలు జరిగినాయి .అనంతరం ఏర్పాటు చేసిన సభలకు ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ కేంద్రంలో రెండోసారి అధికారంలోకి వచ్చిన బిజెపి కార్మిక వ్యతిరేక చట్టాలను తీసుకొస్తూ కార్మికులకు హక్కులు,అవకాశాలు లేకుండా చేస్తున్నారని ప్రాచీన యుగంలో శ్రామికులను శ్రమదోపిడి చేసుకున్న విధంగా నేటి సమాజంలో పని గంటల ను పెంచి పురాతన వ్యవస్థను తీసుకువచ్చేందుకు తీవ్రంగా కృషి చేస్తుందన్నారు పని గంటలు పెరగడంతో కార్మికులపై తీవ్రమైన భారం పడి వారు నిరుద్యోగులుగా మారుతున్నారని దీంతో నిరుద్యోగం మరింత తీవ్రమవుతుందన్నారు, కార్మికులకు పని గంటలను 8 నుండి 12 గంటలకుపెంచి కార్పొరేట్లకు పెట్టుబడుదారులకు అనుకూలంగావ్యవహరిస్తుందన్నారుదేశంలో సమ్మె చేసే హక్కు,పోరాడే హక్కు ప్రశ్నించే హక్కులు లేకుండా చేయడం కోసం అనేక కుట్రలను ముందుకు తెస్తుందని బిజెపి కార్మిక వ్యతిరేక విధానాలపై ఐక్యంగా పోరాడాలన్నారు.దేశంలో నిరుద్యోగం రోజురోజుకు పెరిగి ప్రజల ఆర్థిక పరిస్థితులు దెబ్బతింటున్నాయని రైతులు కూలీలుగా మారుతున్నారని విమర్శించారు .కేంద్ర బిజెపి ప్రభుత్వం పేదలను కొట్టి కార్పొరేట్లు, పెట్టుబడుదారుల బొజ్జ నింపుతుందన్నారు .అదేవిధంగా దేశంలో 50% మంది ప్రజల వద్ద 3% శాతం సంపద కూడా లేకుండా పోయిందన్నారు. మూడు నల్ల చట్టాలను తీసుకొచ్చి రైతులను కూలీలుగా మార్చే



ప్రయత్నాలు చేసిందని రైతాంగ తిరుగుబాటుతో వెనక్కు తగ్గిందన్నారు. దేశంలో రోజు కూలి 300 రూపాయలకు పడిపోయిందని ప్రజలు మూడు పూటల పౌష్టికాహారంతో కూడిన తిండి తినలేని పరిస్థితులు ఏర్పడ్డాయన్నారు అనేక పోరాటాల ఫలితంగా సాధించుకున్న జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకాన్ని నిధుల లేమితో నీరుగార్చే ప్రయత్నం చేస్తూ పథకాన్ని తొలగించే కుట్రలు చేస్తుందన్నారు ప్రజలు, కార్మికులు, కర్శకులు బిజెపి పాలనపై తిరగబడి వారి విధానాలను ఎండగట్టాలని మేడే స్ఫూర్తితో ఉద్యమించాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో మండల కార్యదర్శి వర్గ సభ్యులు సూదగాని సత్య రాజయ్య, సంగీరాజు, మధ్యబోయిన ఉప్పలయ్య , కారే రాజు , మాజీ సర్పంచ్ సైదాపురం నరసయ్య, మాజీ ఉప సర్పంచ్ గడ్డమీద నరేష్ బుగ్గ ఎర్రయ్య, బోడ హనుమంతు, సంఘీ ఉపేంద్ర,బద్దం ముత్తిరెడ్డి, సూదగాని నరేందర్ ,మల్లేష్,అంగడి శ్రీను, జహంగీర్,యాదగిరి అశోక్ ,శ్రీను, బాబు,శ్రీమాన్, హనుమంతు, తదితరులు పాల్గొన్నారు.



## ఘనంగా కార్మిక దినోత్సవ వేడుకలు

t హాలియా, మే1(ప్రజా జ్యోతి): ప్రపంచ కార్మికుల దినోత్సవం సందర్భంగా హాలియా పట్టణంలో ఐఎన్ టియూసి నియోజకవర్గ అధ్యక్షుడు షేక్ అన్వరుద్దీన్ ఆధ్వర్యంలో శుక్రవారం ఘనంగా నిర్వహించారు.ప్రధాన కూడలిలో కార్మికులతో కలసి ఐఎన్ టి యూ సి జెండా ఎగరవేశారు.వేడుకలకు మున్సిపల్ చైర్మన్ చింతల చంద్రారెడ్డి హాజరై మాట్లాడారు. కార్మికుల హక్కులను సాధించిన చికాగో అమరవీరుల ఆశయాలను కొనసాగించాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు కుందూరు వెంకటరెడ్డి, మున్సిపల్ వైస్ చైర్మన్ రాజా రమేష్ యాదవ్,కౌన్సిలర్ చెరుపల్లి ముత్యాలు,మార్కెట్ దడవాయి మండల అధ్యక్షుడు వెంకటయ్య, కార్పెంటర్ సంఘ అధ్యక్షులు కాతోజు ఎల్లయ్య చారి,కాంగ్రెస్ పార్టీ నాయకులు గడ్డం రమణయ్య,మైనార్టీ సెల్ మండల అధ్యక్షుడు షేక్ నసీరుద్దీన్, వాడాల లక్ష్మయ్య,చెన్న కృష్ణ, మైనుద్దీన్,సైదా తదితరులు పాల్గొన్నారు.

## పంచ పల్లములతో పూజలు అందుకున్న శ్రీ పెద్దమ్మ తల్లి

మోత్కూరు, మే 1 (ప్రజా జ్యోతి): వైశాఖ పౌర్ణమి పవిత్ర దినాన్ని పురస్కరించుకుని మోత్కూరు మున్సిపల్ కేంద్రంలోని కొత్త బస్టాండ్ సమీపంలో ఉన్న శ్రీ పెద్దమ్మ తల్లి అమ్మవారు పంచ పల్లములతో శుక్రవారం భక్తులచే పూజలు అందుకున్నారు. ఆలయ అర్చకులు పారునంది లక్ష్మణమూర్తి శర్మ పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ



వైశాఖ పౌర్ణమి, స్వాతి నక్షత్రంతో కూడిన శుక్రవారం అయినందున ఈరోజు పంచ పల్లములతో అనగా... రాగి, మేడి, మారేడు, జువ్వి, మామిడి ఆకులతో పెద్దమ్మతల్లిని ప్రత్యేకంగా అందంగా అలంకరించి పూజలు నిర్వహించడం జరిగిందని తెలిపారు. అనంతరం ఆలయంలో కుంకుమార్చన పూజలు మహిళలతో నిర్వహించడం జరిగిందని తెలిపారు. అనంతరం భక్తులకు మోత్కూరు మున్సిపల్ కేంద్రానికి చెందిన గాదెనబోయిన నాగరాజు, హేమలత దంపతులు భక్తులకు అన్న ప్రసాద వితరణ కార్యక్రమం నిర్వహించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో భక్తులు ఎడ్ల పద్మ, అబ్బయ్య, బుంగపట్ల సత్యనారాయణ, గాదెన బోయిన లక్ష్మీ తేజ, గాదేన బోయిన సాయి నక్షత్ర, సోమలక్ష్మి, భాగ్యమ్మ తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధించడం అభినందనీయం !

మోత్కూరు, మే 1 (ప్రజా జ్యోతి): ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధించడం అభినందనీయమని మోత్కూరు మున్సిపల్ వైస్ చైర్మన్ పల్లెర్ల వెంకన్న అన్నారు. ఇటీవల వెలువడిన పదవ తరగతి పరీక్ష ఫలితాల్లో మోత్కూరు మున్సిపల్ కేంద్రంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల విద్యార్థులు మండల స్థాయిలో అత్యధిక మార్కులు సాధించి ప్రతిభ కనబరిచిన సందర్భాన్ని



పురస్కరించుకొని శుక్రవారం ఉన్నత పాఠశాలలో అభినందన కార్యక్రమం ఏర్పాటు చేసి విద్యార్థులను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉపాధ్యాయుల కృషి, తల్లిదండ్రుల ప్రోత్సాహంతో ఈ విజయం సాధించి మోత్కూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు పేరు ప్రఖ్యాతలు తెచ్చినందుకు వారిని అవనందిస్తున్నట్లు తెలిపారు. ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు భవిష్యత్తులో నగదు పురస్కారాలు అందించనున్నట్లు ఆయన తెలిపారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు దేవినేని అరవింద రాయుడు అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ చైర్మన్ దబ్బెటి శైలజ, ఉపాధ్యాయులు ఇ.రాంప్రసాద్, ఎ.వెంకటాచారి, జి.రవి, జె.ప్రవీణ్, జె.రవికుమార్, టి ఉప్పలయ్య, ఎం అశోక్ , ఎండి నిజాం, విద్యార్థుల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

## అనాజిపురం ధాన్యం కొనుగోలు కేంద్రంలో బిజెపి నాయకుల అర్థ నగ్న ప్రదర్శన

మోత్కూరు, మే 1 (ప్రజా జ్యోతి): మోత్కూర్ మండలంలోని అనాజిపురం గ్రామంలో మండల కిసాన్ మోర్చా భీమిడి తిరుమలరెడ్డి ఆధ్వర్యంలో ఐకేపీ వద్ద కొనుగోలు కేంద్రాల నిర్లక్ష్య నిర్వహణపై రైతులతో కలిసి భారతీయ జనతా పార్టీ నాయకులు శుక్రవారం అర్థనగ్న



ప్రదర్శన నిర్వహిస్తూ నిరసన తెలిపారు. రైతులు పండించిన ధాన్యాన్ని వెంటనే కొనుగోలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు తుమ్మల మురళీధర్ రెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వ నిర్లక్ష్యం వల్ల రైతులు ఆరుగాలం కష్టపడి పండించిన పంటను అమ్ముకోలేక తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వం కూడా ఇదే విధమైన నిర్లక్ష్య ధోరణి అవలంబించడం వల్ల ప్రజలు తిరస్కరించారని, ప్రస్తుతం కాంగ్రెస్ ప్రభుత్వం అంతకంటే అధికంగా రైతులను ఇబ్బందులకు గురి చేస్తోందని విమర్శించారు. సుమారు 25 రోజుల ఆలస్యంగా ప్రారంభించిన ఐకేపీ కొనుగోలు కేంద్రాల్లో ఇప్పటి వరకు 86 ధాన్యం కుప్పల్లో కేవలం రెండు కుప్పలు మాత్రమే కొనుగోలు చేశారని ఆరోపించారు. ఈ కార్యక్రమంలో బిజెపి మండల అధ్యక్షులు గుదే మధుసూదన్ యాదవ్, జిల్లా నాయకులు గుజ్జ సోమ నరసయ్య, రైతులు తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులు ప్రణాళికతో కృషి చేస్తే విజయాలు సులభం

– ప్రిన్సిపల్ ఆర్ నర్సయ్య




**సిరికొండ ( ప్రజా జ్యోతి ) మే 1** విద్యార్థులు క్రమశిక్షణ, పట్టుదలతో చదివి పదవ తరగతిలో ఉన్నత మార్కులు సాధించడం అభినందనీయమని, లక్ష్యసాధన కోసం ప్రణాళికాబద్ధంగా కృషి చేస్తే విజయాలు సులభం అవుతాయని సత్యశోధక్ పాఠశాల ప్రిన్సిపాల్ ఆర్. నర్సయ్య అన్నారు. ఎస్.ఎస్.సి 2026 ఫలితాలలో విశిష్ట ప్రతిభ కనబరిచిన సత్యశోధక్ పాఠశాల విద్యార్థులను పాఠశాల ప్రాంగణంలో శుక్రవారం అభినందించడమైనది. పాఠశాలకు చెందిన కె. శ్రీనిధి 576, డి. శ్రీజ 572, కె. హర్షిత్ 571, ఎ. శ్రీకాంత్ 570, లతో పాటు 550 మార్కులకు పైగా సాధించిన 36 మంది విద్యార్థులకు ప్రత్యేక జ్ఞాపికలను అందించి సత్కరించడమైనది. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ ఆర్. నర్సయ్య మాట్లాడుతూ ప్రతి విద్యార్థి తన సామర్థ్యాన్ని గుర్తించి దానిని మెరుగుపరుచుకోవాలని, చదువుతో పాటు మంచి విలువలను అలవరచుకోవాలని సూచించారు. భవిష్యత్తులో ఉన్నత విద్యలో రాణించి సమాజానికి ఉపయోగపడే వ్యక్తులుగా ఎదగాలని ఆకాంక్షించారు. సమయాన్ని సద్వినియోగం చేసుకోవడం, క్రమశిక్షణతో చదవడం, గురువుల మార్గదర్శకత్వాన్ని పాటించడం విజయాలకు సోపానాలని అన్నారు. ఈ కార్యక్రమంలో విద్యార్థుల తల్లిదండ్రులు, పాఠశాల ఉపాధ్యాయులు పాల్గొని విజేతలను అభినందించడమైనది.

# ధర్పల్లిలో మే డే వేడుకలు

– మోడీ కార్మిక వ్యతిరేక విధానాలను ప్రతిఘటిద్దాం

– టియుసిఐ నాయకుడు ఆర్ రమేష్



**ధర్పల్లి, మే 01(ప్రజా జ్యోతి)** అంతర్జాతీయ కార్మిక దినోత్సవం సందర్భంగా ధర్పల్లి మండలంలో ట్రేడ్ యూనియన్ సెంటర్ ఆఫ్ ఇండియా టియుసిఐ ఆధ్వర్యంలో మే డే వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా టియుసిఐ ఎర్రజెండాను మండల అధ్యక్షుడు ఓడేట్టి ఆశన్న ఆవిష్కరించారు. కార్యక్రమానికి హాజరైన టియుసిఐ నిజామాబాద్ రూరల్, కామారెడ్డి జిల్లా సంయుక్త కమిటీ కార్యదర్శి ఆర్. రమేష్ మాట్లాడుతూ, మే డే అనేది ప్రపంచ కార్మికుల హక్కుల కోసం జరిగిన చారిత్రక పోరాటాలకు ప్రతీక అని పేర్కొన్నారు. చికాగో కార్మికుల పోరాట స్ఫూర్తితో ప్రపంచ శ్రామిక వర్గం ఐక్యంగా ముందుకు సాగిందన్నారు. ప్రస్తుతం ప్రపంచీకరణ పేరుతో కార్మికుల హక్కులు హరించబడుతున్నాయని, కేంద్రంలోని మోడీ ప్రభుత్వం కార్మిక వ్యతిరేక విధానాలను అమలు చేస్తోందని విమర్శించారు. కార్మిక వర్గం ఐక్యంగా ఉద్యమించి తమ హక్కులను సాధించుకోవాలని పిలుపునిచ్చారు. ప్రపంచ శాంతి, సామాజిక న్యాయం కోసం ప్రజలు ముందుకు రావాలని, మే డే స్ఫూర్తిని ప్రతి ఇంటికి తీసుకెళ్లాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఐ(ఎంఎల్) మాస్ లైన్ జిల్లా నాయకులు, టియుసిఐ నాయకులు ఆర్. దామోదర్, సాయిలు, సంతోష్, గంగారెడ్డి, భోజన్న, సులోచన, సాయవ్వ, రజిత, శారద, లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# జిల్లా ఆసుపత్రిలో 'బాల భరోసా' కార్యక్రమం నిర్వహణ







**కామారెడ్డి ప్రతినిధి మే 01. (ప్రజాజ్యోతి)** మహిళలు, పిల్లలు, దివ్యాంగులు, వయోవృద్ధుల సంక్షేమ శాఖ, కామారెడ్డి జిల్లా ఆధ్వర్యంలో మహిళాభివృద్ధి, శిశు సంక్షేమ శాఖ--పోషణ అభియాన్, ఆరోగ్య శాఖ--ఆర్బిఎస్కే సంయుక్తంగా ప్రజాపాలన--ప్రగతి నివేదిక 99 రోజుల కార్యాచరణలో భాగంగా శుక్రవారం జిల్లా ఆసుపత్రిలో 'బాల భరోసా' కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ మాట్లాడుతూ, 0–5 సంవత్సరాల లోపు చిన్నారుల్లో పెరుగుదల లోపాలు, అంగవైకల్యాలు, మానసిక సమస్యలను ప్రారంభ దశలోనే గుర్తించి తగిన వైద్య సేవలు, రిఫరల్, సూచనలు అందించడం ద్వారా వారిని సాధారణ స్థితికి తీసుకురావచ్చని తెలిపారు. జిల్లాలోని 13 ఆర్ బి ఎస్ కే బృందాలు అంగన్వాడీ కేంద్రాలను సందర్శించి, అంగన్వాడీ టీచర్లు 42 ప్రశ్నల ఆధారంగా గుర్తించిన చిన్నారులకు వైద్య పరీక్షలు నిర్వహించాయి. అవసరమైన వారికి జిల్లా ఆసుపత్రికి రిఫర్ చేసి మెరుగైన వైద్య సేవలు అందించేందుకు చర్యలు చేపట్టడం జరుగుతున్నదని కార్యక్రమం మొదటి రోజున జిల్లా ఆసుపత్రిలో 31 మంది రిఫర్ అయిన చిన్నారులకు అవసరమైన చికిత్స, మందులు అందజేశారు. చిన్నారుల పెరుగుదల లోపాలకు గల కారణాలను కలెక్టర్ అడిగి తెలుసుకొని సంబంధిత అధికారులకు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా సంక్షేమ అధికారిణి ప్రమీల, జిల్లా వైద్య ఆరోగ్య అధికారి రవీందర్, ఆర్డీవో ఎన్ వి గిరి, ఆర్ బి ఎస్ కే వైద్యులు, ఆసుపత్రి సూపరింటెండెంట్ వెంకటేశ్వర్ రావ్, ఆర్ బి ఎస్ కే రోహిత్, సిపిఓలు, సూపర్వైజర్లు, డిసిపిఓ, పోషణ అభియాన్ కోఆర్డినేటర్, అంగన్వాడీ టీచర్లు, ఆసుపత్రి సిబ్బంది, చిన్నారుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## ఇస్రోజీవాడిలో ఉపాధి హామీ

# పనులు ప్రారంభించిన గ్రామ సర్పంచ్

– శ్యామల బాపయ్య చేనులో పంఫండ్‌కు ముగ్గు పోసి పనుల ప్రారంభం

– సోమవారం నుంచి గ్రామంలో ఉపాధి పనులు

– డిమాండ్ ఫారాలు జీపీ కార్యాలయంలో అందుబాటులో సర్పంచ్ చిందం మల్లేష్



**కామారెడ్డి రూరల్ మే 1 ప్రజా జ్యోతి** కామారెడ్డి మండలం, ఇస్రోజీవాడి గ్రామీణ కార్మికులకు ఉపాధి కల్పిస్తూ గ్రామాభివృద్ధికి తోడ్పడే మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకం పనులకు ఇస్రోజీవాడి గ్రామంలో ఘనంగా శ్రీకారం చుట్టారు. శుక్రవారం గ్రామానికి చెందిన శ్యామల బాపయ్య చేనులో పంఫండ్‌కు ముగ్గు పోయడం ద్వారా పనుల ప్రారంభ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ చిందం మల్లేష్ మాట్లాడుతూ గ్రామంలోని ఉపాధి అవసరమున్న ప్రతి అర్హుడికి పని కల్పించడమే లక్ష్యమని తెలిపారు. సోమవారం నుండి గ్రామంలో ఉపాధి హామీ పనులు ప్రారంభం కానున్నాయని, ఇంకా డిమాండ్ నమోదు చేయని కార్మికులు వెంటనే గ్రామ పంచాయతీ కార్యాలయంలో డిమాండ్ ఫారాలు తీసుకుని సమర్పించాలని సూచించారు. గ్రామ ప్రజలు ఉపాధి అవకాశాలను వినియోగించుకుని తమ కుటుంబ ఆర్థిక పరిస్థితిని మెరుగుపరుచుకోవాలని ఆయన కోరారు. గ్రామ పంచాయతీ కార్యాలయంలో డిమాండ్ ఫారాలు అందుబాటులో ఉంచినట్లు తెలిపారు. ఉపాధి పనుల ద్వారా గ్రామాభివృద్ధి పనులు వేగవంతమవుతాయని, అదే సమయంలో కార్మికులకు ఉపాధి భరోసా లభిస్తుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ సిద్ధం స్వామి, గ్రామ పంచాయతీ సెక్రెటరీ కల్పన, ఉపాధి హామీ టి.ఏ., గ్రామ పాలకవర్గ సభ్యులు, గ్రామ ప్రజలు, అజిత్, సంతోష్, నవీన్, ప్రణీత్, శ్యామల బాబు తదితరులు పాల్గొన్నారు. ఉపాధి హామీ పనుల ప్రారంభంతో గ్రామ కార్మికుల్లో ఆనందం నెలకొంది. పనుల అమలుతో గ్రామ అభివృద్ధి వేగవంతం అవుతుందని స్థానికులు ఆశాభావం వ్యక్తం చేశారు.

## సిరికొండ మే-డే స్ఫూర్తితో మోడీ

# కార్మిక వతిరేక విధానాలకు వ్యతిరేకంగా పోరాడుదాం

– సిపిఐ (ఎంఎల్) మాస్ లైన్ రాష్ట్ర నాయకులు పి రామకృష్ణ





**సిరికొండ( ప్రజా జ్యోతి ) మే 1** మే-డే స్ఫూర్తితో మోడీ కార్మిక వతిరేక విధానాలకు వ్యతిరేకంగా పోరాడుదాం. అని సిపిఐ(ఎంఎల్) మాస్ లైన్ రాష్ట్ర నాయకులు పి రామకృష్ణ పిలుపును ఇచ్చారు. శుక్రవారం నాడు 140వ మేడే దినోత్సవ సందర్భంగా సిరికొండ మండలం లోని గడ్కోల్ గ్రామం సిపిఐ(ఎంఎల్) మాస్ లైన్ – ట్రేడ్ యూనియన్ సెంటర్ అఫ్ ఇండియా (టియుసిఐ) ఆధ్వర్యంలో మేడే ఉత్సవాలు నిర్వహించడం జరిగింది. కార్యక్రమంలో ఎర్రజెండా ను పార్టీ గ్రామ కార్యదర్శి ఎం లింబాద్రి ఎగరవేయగా సిపిఐ(ఎంఎల్) మాస్ లైన్ రాష్ట్ర నాయకులు పి రామకృష్ణ అంతర్జాతీయ శ్రామిక ప్రజల సంఘీబావ దినోత్సవమే మేడే అని , పెట్టుబడిదారీ వ్యవస్థను అంతం చేసే మే-డే స్ఫూర్తిని ప్రపంచ శ్రామిక ప్రజలకు అందించాలని, ప్రపంచవ్యాప్తంగా శ్రామిక ప్రజలు తమ హక్కుల కోసం పోరాటం చేస్తూ శ్రమ దోపిడి నుండి శాశ్వత విముక్తి లక్ష్యంతో చికాగో కార్మికులు పోరాడి విజయం సాధించిన రోజు మేడే అని అన్నారు. ప్రపంచ కార్మికులారా ఏకంకండి అని కారల్ మార్క్స్ , ఏంగిల్స్ ఇచ్చిన పిలుపును దేశ దేశాల్లోని కార్మికులు అందుకొని కార్మిక వర్గ పోరాటాలు నిర్వహించారు. మేడే స్ఫూర్తిని అందుకొని ముందుకుపోయిన అనేక దేశాలు అభివృద్ధిని సాధించాయని అన్నారు. సోషలిస్టు విప్లవాలు జాతి విముక్తి పోరాటాలు నిర్వహించి విజయవంతమైన పోరాటాలు అనేకం ఉన్నాయని అన్నారు. కానీ నేడు ప్రపంచీకరణ పేరుతో సామ్రాజ్యవాద దోపిడీ తీవ్రతరం అయిందని, కార్మికుల హక్కులపై ప్రభుత్వాలు ఉక్కు పాదాన్ని మోపుతున్న ఈ క్రమంలో అంతర్జాతీయ కార్మిక దినోత్సవం అని సేవకు ప్రజల్లోకి తీసుకెళ్లాల్సిన అవసరం ఎంతైనా ఉందని నేడు భారత్ లో మోడీ ప్రభుత్వం అనుసరించే కార్మిక వ్యతిరేక విధానాల అమలును ప్రతిఘటిస్తూ, అమెరికా యుద్ధోన్మాద చర్యలు ప్రపంచ పీడత ప్రజలకు, వెనుకబడిన దేశాలకు తీవ్ర ముప్పు అని, ప్రపంచ శాంతి కోసం ప్రజలు ముందుకు వచ్చి పోరాడాలని మే-డే స్ఫూర్తిని ప్రజలు అందుకొని ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో టి యు సి ఐ జిల్లా ప్రధానకార్యదర్శి ఆర్ రమేష్ ప్రసంగించగా సిపిఐ(ఎం ఎల్) మాస్ లైన్, టియుసిఐ నాయకులు బి బాబన్న, ఆర్ దామోదర్, బి కిషోర్, ఎం నారగౌడ్, బి సర్పంచ్, ఎస్ కిశోర్, ఎం అనిస్, పి ఎల్లయ్య, కె రాంజీ, ఎస్ గంగాధర్, ఎస్ అక్షయ్, కె ఆశిస్, తదితరులు పాల్గొన్నారు.

**విప్లవాభి వందనాలతో ఎం అనిస్ నాయకులు ట్రేడ్ యూనియన్ సెంటర్ ఆఫ్ ఇండియా (టియుసిఐ) సిరికొండ మండల కమిటీ**

# వరి ధాన్యాన్ని కొనుగోలు చేయాలని రైతుల ఆందోళన









**ఇందల్వాయి ( ప్రజా జ్యోతి ) మే. 1** ఇందల్వాయి మండల కేంద్రంలోని ఎల్లారెడ్డిపల్లి గ్రామపంచాయతీ పరిధిలో రైతులు తీవ్ర ఆందోళనకు దిగారు. తమ వరి ధాన్యాన్ని కోసి దాదాపు 15 రోజులు గడిచినా ఇప్పటికీ తూకం వేయడానికి అధికారులు ముందుకు రాకపోవడంపై రైతులు ఆగ్రహం వ్యక్తం చేశారు. “ఇది సిగ్గుచేటు” అంటూ రైతులు రోడ్డుపై బైఠాయించి నిరసన తెలిపారు. పంట కోసిన అనంతరం ధాన్యం కొనుగోలు ప్రక్రియ ఆలస్యమవుతుండటంతో రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. వర్షాలు పడే ప్రమాదం, ధాన్యం నాణ్యత తగ్గే పరిస్థితులు ఉండటంతో రైతుల ఆందోళన మరింత పెరిగింది. సమస్యను పలుమార్లు అధికారుల దృష్టికి తీసుకెళ్లినా స్పందన లేకపోవడంతో చివరకు రోడ్డుపైకి వచ్చామని రైతులు తెలిపారు. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ సుజాత శేఖర్ తీవ్ర ఆవేదన వ్యక్తం చేస్తూ డీజిల్ పోసుకుని ఆత్మహత్యకు ప్రయత్నించగా, అక్కడ ఉన్న పోలీసులు వెంటనే అడ్డుకుని ప్రమాదాన్ని తప్పించారు. ఈ ఘటనతో ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. రైతులు పోలీసుల మధ్య వాగ్వాదం చోటుచేసుకుంది. అనంతరం రైతులు “కలెక్టర్ డౌన్ డౌన్”, “ఎమ్మార్వో డౌన్ డౌన్”, “డీసీఓ డౌన్ డౌన్” అంటూ నినాదాలు చేస్తూ తమ నిరసనను వ్యక్తం చేశారు. ఈ సమస్యపై స్పందించిన అధికారులు, వరి ధాన్యాన్ని తక్షణమే తూకం వేయాలని ఐకేపీ సిబ్బంది సొసైటీ ప్రతినిధులను కోరినట్లు సమాచారం. ‘‘ప్రభుత్వాలు మారుతున్నాయి కానీ రైతు బతుకు మాత్రం మారడం లేదు” అంటూ రైతులు ఆవేదన వ్యక్తం చేశారు. తమ సమస్యలను పట్టించుకునే నాయకుడు ఎవరూ లేరని, రైతు జీవితం ప్రశ్నార్థకంగా మారిందని వాపోయారు. తక్షణమే ధాన్యం కొనుగోలు ప్రక్రియ ప్రారంభించకపోతే తీవ్రమైన పరిణామాలు ఎదుర్కోవాల్సి ఉంటుందని హెచ్చరించారు. ఈ నిరసన కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ సుజాత శేఖర్. ఉప సర్పంచ్ అశోక్ వీడీసీ సభ్యులు, గ్రామ పెద్దలు పెద్ద సంఖ్యలో రైతులు పాల్గొన్నారు.

## నోరులేని మూగజీవాలకు

# పశుగ్రాసం అందించిన పిట్లం అశోక్



**బాన్సువాడ ఆర్‌సి, ఏప్రిల్ 01 (ప్రజా జ్యోతి)** మానవత్వం ఇంకా బ్రతికే ఉందని నిరూపించే ఘటన బీర్కూర్‌లో చోటుచేసుకుంది. బీర్కూర్ గ్రామానికి చెందిన యువకుడు పిట్లం అశోక్ (బంగారం) నోరులేని మూగజీవాల పట్ల తన కరుణను చాటుతూ గోశాలకు పశుగ్రాసం అందించి ఆదర్శంగా నిలిచారు. అశోక్ తన స్వంత ఖర్చుతో రూ.10,000 విలువైన పశుగ్రాసాన్ని కొనుగోలు చేసి బాన్సువాడ మండలం తిర్మలాపూర్ గోశాలకు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, మూగజీవాల సంరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత అని, తమవంతు సహాయం చేయడం ద్వారా సమాజానికి మంచి సందేశం ఇవ్వాలనే ఉద్దేశంతో ఈ కార్యక్రమాన్ని చేపట్టినట్లు తెలిపారు. స్థానిక యువకులు మరియు గ్రామస్తులు అశోక్ సేవలను ప్రశంసిస్తూ, ఇలాంటి సేవా కార్యక్రమాలు మరింత మంది యువతకు ప్రేరణగా నిలవాలని ఆకాంక్షించారు. పిట్లం అశోక్ చేసిన ఈ చిన్న సహాయం గోశాలలో ఉన్న పశువులకు ఎంతో ఉపశమనం కలిగించడమే కాకుండా, సమాజంలో సేవా భావాన్ని పెంపొందించేలా ఉందని గ్రామస్తులు అభినందించారు.

# కార్మిక సంఘ ఆధ్వర్యంలో ఘనంగా మే డే వేడుకలు

**నాగిరెడ్డిపేట్,మే1(ప్రజాజ్యోతి):** ప్రపంచ కార్మిక దినోత్సవం సందర్భంగా మండల కేంద్రంలోని శ్రీమన్ననారాయణ తాపీమేస్త్రి భవన నిర్మాణ కార్మిక సంఘం ఆధ్వర్యంలో శుక్రవారం మేడే వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీమన్ననారాయణ తాపీమేస్త్రి అధ్యక్షుడు కిషన్ జెండాను ఆవిష్కరించారు. ఆయన మాట్లాడుతూ పోరాడి సాధించుకున్న హక్కులను కాపాడుకోవాలంటే కార్మికులంతా ఐకమత్యంగా ఉన్నప్పుడు మాత్రమే సాధ్యమవుతుందని అన్నారు . ఈ కార్యక్రమంలో సంఘ సభ్యులు ఓంకార్, సత్యనారాయణ, కొండా యాదగిరి, ఎరుకల శ్రీను, మాల్యాద్రి తదితరులు పాల్గొన్నారు.




# రుద్రూర్‌లో ఘనంగా మేడే వేడుకలు



**రుద్రూర్, మే 1 (ప్రజా జ్యోతి) :** రుద్రూర్ మండల కేంద్రంలో సీఐటీయూ,సిపిఎం ఆధ్వర్యంలో శుక్రవారం మేడే వేడుకలను ఘనంగా నిర్వహించారు. బస్టాండ్ సమీపంలో జెండా ఆవిష్కరించారు. అనంతరం వారు మాట్లాడుతూ..కార్మిక హక్కుల పరిరక్షణ,సంక్షేమం కోసం ఐక్యంగా పోరాడాల్సిన అవసరాన్ని నాయకులు వివరించారు. ఈ కార్యక్రమంలో సిఐటియు రుద్రూర్ మండల అధ్యక్షులు బందెల భీమయ్య, గ్రామ పంచాయితీ కార్మికుల మండల అధ్యక్షులు మాచుకూరి అశోక్, నెల్లూరు లక్ష్మణ్, రవికాంత్, బందేల హన్మండ్లు,గైనీ వెంకటీ, బొజడి గంగాధర్, సుంకరి రెడ్డి, నీరడి శంకర్, రుద్రూర్ మండల గ్రామ పంచాయతీ కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

## వైభోవోపేతంగా శ్రీ లక్ష్మీ పద్మావతి

# వెంకటేశ్వర స్వామి కళ్యాణ మహోత్సవం



**రుద్రూర్, మే 1(ప్రజా జ్యోతి):** రుద్రూర్ మండల కేంద్రంలోని శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయంలో శుక్రవారం శ్రీ లక్ష్మి పద్మావతి సమేత వెంకటేశ్వర స్వామి కళ్యాణ మహోత్సవాన్ని అంగరంగ వైభవంగా నిర్వహించారు. ప్రతి సంవత్సరం వైశాఖ పౌర్ణమి నాడు కళ్యాణం మహోత్సవాన్ని నిర్వహించడం ఆనవాయితీగా వస్తుందని ఆలయ కమిటీ సభ్యులు అన్నారు. కళ్యాణం అనంతరం అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో పండితులు శ్రీనివాస్ శర్మ,నరహరి బాబా, ఆలయ కమిటీ సభ్యులు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# ఐక్యమత్యమే కార్మికుల ఆయుధం!

– (ఆర్టీసీ విశ్రాంత రవాణా పర్యవేక్షకులు మాటూరి శాఖయ్య)



నర్సాపూర్ (ప్రజాజ్యోతి) ఐక్యమత్యంతోనే కార్మిక హక్కుల సాధన సాధ్యమని ఆర్టీసీ విశ్రాంత రవాణా పర్యవేక్షకులు మాటూరి శాఖయ్య పేర్కొన్నారు. శుక్రవారం అంతర్జాతీయ కార్మిక దినోత్సవం సందర్భంగా నర్సాపూర్ డిపో ప్రధాన ద్వారం వద్ద కార్మిక జెండాను ఆవిష్కరించి, అమరవీరుల త్యాగాలను స్మరిస్తూ నివాళులర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. సంస్థ ప్రగతి చక్రం సాఫీగా సాగడంలో కార్మికులు చిందించే చెమట చుక్కే కీలకమని కొనియాడారు. కష్టపడే ప్రతి చేతికి గౌరవం దక్కాలని, అప్పుడే సమాజం అభివృద్ధి చెందుతుందని ఆకాంక్షించారు. కార్మికులంతా విభేదాలను వీడి ఐక్యంగా ఉంటేనే సమస్యల పరిష్కారం సులభతరం అవుతుందన్నారు. కార్యక్రమంలో డిపో జేఏసీ చైర్మన్ వెంకట్ గౌడ్, సిబ్బంది నాగరాజు గౌడ్, శ్రీనివాస్, గోపాల్, ప్రేమ్ కుమార్, డ్రైవర్లు, కండక్టర్లు, డిపో మెకానికులు తదితరులు పాల్గొని 'కార్మిక ఐక్యత వర్ధిల్లాలి' అంటూ నినదించారు.

# ఘనంగా మే డే వేడుకలు

– ఐఎన్‌టియుసి అధ్యక్షులు చిట్కుల మహిపాల్ రెడ్డి



మనోహరాబాద్, మే జూ1( ప్రజా జ్యోతి ) మండలంలోని ఐ ఎన్ టి యు సి యూనియన్ అధ్యక్షులు చిట్కుల మహిపాల్ రెడ్డి, దండుపల్లి ఐ టి ఎల్ పరిశ్రమ ముందు కార్మికులతో కలిసి యూనియన్ జెండా ఆవిష్కరించారు. శుక్రవారం, ఇందు టోల్ ప్లాంజ వద్ద యూనియన్ జండా ఎగరవేసి కార్మికులతో కలిసి స్వీట్లు పంచుకున్నారు. చిట్కుల మైపాల్ రెడ్డి మాట్లాడుతూ కార్మికులకు ఎల్లవేళలా అందుబాటులో ఉంటూ సేవ చేస్తానని కార్మికులకు ఎలాంటి ఇబ్బందులు ఉన్న ముందుండి పోరాడుతానని కార్మికులు ఎప్పుడు ఎవరు అధైర్య పడవద్దు అని కార్మికుల పక్షాన నేనున్నానని చిట్కుల మహిపాల్ రెడ్డి గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో వెంకటేష్, సురేష్, రవీందర్ గౌడ్, కార్మిక సంఘాలు తదితరులు పాల్గొన్నారు.

# నియంతృత్వ పోకడలపై ఎర్రజెండా గర్జన



నర్సాపూర్, మే 1 (ప్రజాజ్యోతి) కేంద్ర ప్రభుత్వం కార్మిక హక్కులను కాలరాస్తూ అనుసరిస్తున్న నియంతృత్వ పోకడలను నిరసిస్తూ సీఐటీయూ గర్జించింది. శుక్రవారం పట్టణంలో నిర్వహించిన 140వ మేడే వేడుకల్లో సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షులు కడారి నాగరాజు మాట్లాడుతూ.. 4 లేబర్ కోడ్‌లను వెంటనే రద్దు చేయాలని, పోరాడి సాధించుకున్న 29 చట్టాలను కొనసాగించాలని డిమాండ్ చేశారు. కేంద్ర ప్రభుత్వం కులమతాల పేరిట విభజన రాజకీయాలు చేస్తోందని మండిపడ్డారు. పోరాడితే పోయేది బానిస సంకెళ్లు తప్ప ఏమీ లేవని, హక్కుల సాధనకు కార్మికులు ఏకం కావాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా కోశాధికారి నర్సమ్మ, నాయకులు అన్నపూర్ణ, పుష్ప, రాములు, రిజ్వానా, భీమేష్, నర్సింలు, సురేష్ తదితరులు పాల్గొన్నారు.

# మున్సిపల్ కమిషనర్‌గా సాయికుమార్ బాధ్యతల స్వీకరణ



నర్సాపూర్, మే 1 (ప్రజాజ్యోతి) నర్సాపూర్ పురపాలక సంఘం నూతన కమిషనర్‌గా చెరుకు సాయికుమార్ శుక్రవారం బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పట్టణ అభివృద్ధికి, ప్రజల సమస్యల పరిష్కారానికి నిరంతరం కృషి చేస్తానని పేర్కొన్నారు. పారిశుధ్యం, మంచినీటి సరఫరా వసతుల కల్పనకు ప్రాధాన్యత ఇస్తానని తెలిపారు. మున్సిపల్ సిబ్బంది, వార్డు కౌన్సిలర్లు, ప్రజల సహకారంతో పట్టణాన్ని ఆదర్శవంతంగా తీర్చిదిద్దుతానని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు.

# ఘనంగా మేడే వేడుకలు



నంగునూరు మే1(ప్రజా జ్యోతి):- 140 వ మేడే పురస్కరించుకుని మండల పరిధిలోని పాలమాకుల నంగునూరు గ్రామాలతో పాటు వివిధ గ్రామాల్లో శుక్రవారం ఘనంగా మేడే వేడుకలు నిర్వహించారు. హమాలి,గ్రామ పంచాయతీ కార్మికులు సీఐటీయూ జెండాలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా సీఐటీయూ మండల నాయకులు అనరాజు ఎల్లయ్య మాట్లాడుతూ సంఘటితంగా పోరాడితే సాధ్యం కానిది ఏమి లేదన్నారు. ఆయా గ్రామాల్లో భవన నిర్మాణ కార్మికులు,హమాలి సంఘం,గ్రామ పంచాయతీ కార్మికులు మేడే జెండాలు ఎగురవేశారు.మేడే పురస్కరించుకుని స్వీట్లు, పండ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో నంగునూరు మండల కేంద్రంలో కార్మికులు దేవులపల్లి బాల్ రాజు, గాడిచర్ల సంతు , తిరుపతి, కిషన్, బడె రాజయ్య,ఎల్లదాస్,అప్పీసు అంజి,దాసరి కిషన్,తిరుపతి, చంద్రయ్య, శ్రీనివాస్,బాల్ నర్సవ్వ,పెర్మని యాదగిరి,నర్సింహులు, ఆయా గ్రామాల తాజా, మాజీ ప్రజాప్రతినిధులు, వివిధ పార్టీల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

### బాల భరోసాతో

# పిల్లల ఆరోగ్య భద్రతకు బలమైన పునాది




సిద్దిపేట, మే 01, (ప్రజాజ్యోతి): బాలల ఆరోగ్యం, భద్రతపై ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ చూపుతోందని, తల్లిదండ్రులు పిల్లల అభివృద్ధిపై అప్రమత్తంగా ఉండాలని జిల్లా సంక్షేమ అధికారి శారద సూచించారు. జిల్లాలో 99 రోజుల ప్రజాపాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా ఏప్రిల్ 27 నుండి మే 2 వరకు నిర్వహిస్తున్న బాలల భద్రత, రక్షణ , మాదకద్రవ్యాలకు వ్యతిరేక సంక్షేమ వారం కార్యక్రమాల్లో భాగంగా మహిళా శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో శుక్రవారం జిల్లా ప్రభుత్వ ఆసుపత్రిలో ప్రత్యేక అవగాహన , స్క్రీనింగ్ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని జిల్లా సంక్షేమ అధికారి శారద ఆధ్వర్యంలో నిర్వహించగా, "బాల భరోసా" కార్యక్రమంపై తల్లిదండ్రులు, ప్రజలకు సమగ్ర అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, బాల భరోసా వంటి కార్యక్రమాలు పిల్లల భవిష్యత్తుకు బలమైన పునాది వేస్తాయని తెలిపారు. జిల్లాలోని దుబ్బాక, చేర్యాల, గజ్వేల్, హుస్నాబాద్, సిద్దిపేట ప్రాంతాల నుండి వచ్చిన 0 నుండి 5 సంవత్సరాల చిన్నారులకు న్యూరో డెవలప్మెంట్ , శారీరక అభివృద్ధి లోపాలపై సమగ్ర పరిశీలన చేపట్టారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రభుత్వ ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ సంగీత షా, ఇంచార్జ్ డీఎంహెచ్ఓ డాక్టర్ వినోద్ బాబ్జి, హెచ్ఓడీ డాక్టర్ సురేష్, ఆర్ఎంఓ డాక్టర్ జ్యోతి తదితర వైద్య నిపుణులు పాల్గొన్నారు.

# హక్కుల సాధన కోసం అందరూ ఐక్యంగా కృషి చేయాలి

– కార్మికులు, రైతులు లేనిదే సమాజం ముందుకు సాగదు

– తెలంగాణ మజ్దూర్ యూనియన్ రాష్ట్ర కార్యదర్శి మేడి రాధాకిషన్ రావు





మెదక్ (ప్రజాజ్యోతి ) మే 01 : కార్మికులు మరియు రైతులు లేనిదే సమాజం ముందుకు సాగదని అన్నారు. కార్మికుల శ్రమ ఎప్పటికీ వృథా కాకుండా, తమ హక్కుల సాధన కోసం అందరూ ఐక్యంగా కృషి చేయాలని తెలంగాణ మజ్దూర్ యూనియన్ రాష్ట్ర కార్యదర్శి మేడి రాధాకిషన్ రావు పిలుపునిచ్చారు. మేడే సందర్భంగా మెదక్ టిజీఎస్ఆర్టీసీ డిపోలో మేడే జెండాను ఆవిష్కరించడం జరిగింది. ఈ కార్యక్రమానికి కాంగ్రెస్ సీనియర్ నాయకులు మైనంపల్లి హన్మంతరావు , మెదక్ జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు అంజనేయులు గౌడ్ , స్థానిక మున్సిపల్ చైర్మన్, వైస్ చైర్మన్ కానుగు భూపతి రాజు, నరేశ్ గౌడ్, స్థానిక కౌన్సిలర్లు మరియు నాయకులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా అతిథులు మాట్లాడుతూ, కార్మికుల కృషి వల్లే సమాజానికి పురోగతి సాధ్యమవుతుందని పేర్కొన్నారు. కార్మికులు ఐక్యంగా ఉండి తమ సమస్యలను పరిష్కరించు కునే దిశగా ముందుకు సాగాలని, ప్రభుత్వం ఎల్లప్పుడూ టీజీఎస్ఆర్టీసీ కార్మికులకు అండగా ఉంటుందని తెలిపారు. అలాగే కార్మికులందరికీ మేడే శుభాకాంక్షలు తెలియజేశా రు. ఈ సందర్భంగా తెలంగాణ మజ్దూర్ యూనియన్ రాష్ట్ర కార్యదర్శి మేడి రాధాకిషన్ రావు మాట్లాడుతూ, . ఇటీవల జరిగిన చారిత్రాత్మక మూడు రోజుల కార్యక్రమంలో కార్మికుల ఐక్యతను అభినందించా రు.అదేవిధంగా రాష్ట్ర ప్రభుత్వం టీజీఎస్ఆర్టీసీ కార్మికుల పక్షాన నిలబడి, వారి సమస్యలను పరిష్కరించే దిశగా అనుకూల నిర్ణయాలు తీసుకుంటున్నందుకు హర్షం వ్యక్తం చేశారు.రిటైర్డ్ కార్మిక నాయకులు సుభాష్ చంద్రబోస్ ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయడంలో సహకరించినం దుకు మెదక్ డిపో కార్మికుల పక్షాన కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో మెదక్ డిపో కార్మిక నాయకులు కొత్త రాజు, సర్దన కిష్టయ్య, సకిలం శ్రీనివాస్, అంజనేయులు, ఎన్. ఎస్.నారాయణ, సత్యం, శేఖర్, శ్రీనివాస్, దేవయ్య తదితరులు మరియు పెద్ద సంఖ్యలో కార్మికులు పాల్గొని మేడే కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# కార్మికుల సంక్షేమమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యం

– కార్మికుల కష్టాలను గుర్తిస్తూ, వారి సంక్షేమం కోసం ప్రభుత్వం కట్టుబడి ఉంది

– జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్













మెదక్ (ప్రజాజ్యోతి ) 01 మే, జిల్లా సమీకృత కలెక్టర్ కార్యాలయంలోని మెయిన్ కాన్ఫరెన్స్ హాల్లో 99 రోజుల ప్రజా పాలన – ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా కార్మిక, ఉపాధి, శిక్షణ, కర్మాగారాల శాఖ ఆధ్వర్యంలో శుక్రవారం మేడే వేడుకలు – 2026 ను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి అదనపు కలెక్టర్ నగేష్,కార్మిక శాఖ సహాయ కమిషనర్ శ్రీమతి సాహితి, జడ్పి సీఈఓ ఎల్లయ్య తో కలిసి కలెక్టర్ ప్రతిమా సింగ్ ముఖ్య అతిథిగా హాజరై, జ్యోతి ప్రజ్వలన గావించి ఆరంభించారు. కలెక్టర్ మాట్లాడుతూ ముందుగా అందరికీ కార్మిక దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. కార్మికుల సంక్షేమమే సమాజ అభివృద్ధికి పునాది అని పేర్కొన్నారు. కర్మాగారాల్లో పని చేస్తున్న కార్మికులు ఎదుర్కొంటున్న వివిధ సమస్యలను గుర్తించి, వాటి పరిష్కారానికి కార్మిక సంఘాలు సమన్వయంతో పనిచేయాల్సిన అవసరం ఉందన్నారు.కార్మికులకు సరైన సబ్సిడీలు, బీమా సదుపాయాల సమస్యలను పరిష్కరించేందుకు తగిన చర్యలు తీసుకోవాలన్నారు. కార్మికుల హక్కుల పరిరక్షణలో కార్మిక సంఘాలు కీలక పాత్ర పోషిస్తున్నాయని, అన్ని సంఘాలు కలిసికట్టుగా పనిచేస్తే సమస్యలకు సమగ్ర పరిష్కారం సాధ్యమవుతుందని తెలిపారు.అలాగే ప్రతి కార్మికుడికి అవసరమైన సహాయం అందిస్తామని హామీ ఇచ్చారు. అంతకుముందు కార్మిక దినోత్సవాన్ని పురస్కరించుకొని కార్మికుల సంక్షేమం, కర్మాగారాల కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలు, కార్మిక సంఘాల పాత్రపై ప్రత్యేక శిక్షణ ఇచ్చి, అవగాహన కల్పించారు. అనంతరం కార్మికుల సాధనాలు, కార్యక్రమాల నివేదిక పోస్టర్స్ ను ఆవిష్కరించారు.కార్మిక శాఖలో పనిచేస్తున్న ఉద్యోగులను ప్రశంసించారు .ఈ కార్యక్రమంలో సంబంధిత పరిశ్రమల శాఖ యాజమాన్యం ఐ.టీ.సీ ఫ్యాక్టరీస్.సిబ్బంది కార్మిక శాఖ అధికారులు పాల్గొన్నారు.

# కార్మిక హక్కులు కాపాడేది ఎర్రజెండానే

– కార్మిక వ్యతిరేక విధానాలపై అలుపెరుగని పోరాటం

– రైతు సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు ఆముదాల మల్లారెడ్డి





సిద్దిపేట అర్బన్, మే1 (ప్రజాజ్యోతి):- కార్మిక హక్కులను కాపాడేది ఎర్ర జెండా మాత్రమేనని రైతు సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు ఆముదాల మల్లారెడ్డి అన్నారు. శుక్రవారం రోజున ప్రపంచ కార్మిక దినోత్సవం సందర్భంగా సిఐటియు ప్రజా సంఘాల ఆధ్వర్యంలో ముస్తాబాద్ చౌరస్తా నుండి బి జి ఆర్ చౌరస్తా మీదుగా కార్మిక కర్షక భవనం వరకు బైకు ర్యాలీ నిర్వహించారు. అనంతరం మే డేని పురస్కరించుకొని కార్మిక కర్షక భవన్ వద్ద జెండా ఎగరవేశారు. ఈ సందర్భంగా మల్లారెడ్డి మాట్లాడుతూ నేడు కేంద్ర రాష్ట్రప్రభుత్వాలు అనుసరిస్తున్న కార్మిక వ్యతిరేక విధానాల తిప్పికొట్టేది ఏకైక జెండా ఎర్రజెండా అని అందుకు కార్మిక వర్గం ఐక్యతతో మేడే స్ఫూర్తితో పోరాటాలను ఉధృతం చేయాలని అన్నారు. ప్రపంచ కార్మిక దినోత్సవం సందర్భంగా కార్మిక హక్కులను కాపాడుతామంటూ అన్ని పార్టీల అనుబంధ కార్మిక సంఘాలు ఊకదంపుడు ఉపన్యాసం చేస్తుంటాయి కానీ ఆచరణలో పెట్టుబడిదారుల ప్రయోజనాలు కాపాడడానికి మాత్రమే బిజెపి, కాంగ్రెస్, బిఆర్ఎస్ పార్టీలు ఉన్నాయని అన్నారు. కేంద్రంలో ప్రభుత్వం ఉన్న బిజెపి పార్టీ తన అధికార బలంతో కార్మిక వర్గానికి ఉన్న 29 చట్టాలు రద్దుచేసి వాటి స్థానంలో కార్మిక వర్గ హక్కులను కాలరాసే నాలుగు లేబర్ కోడ్ లను తెచ్చిందని అన్నారు. మోసపూరిత విధానాలను ప్రజలు కార్మిక వర్గం అప్రమత్తంగా ఉండి కార్మిక వర్గ చైతన్యంతో పెట్టుబడుదారి వ్యవస్థకు వ్యతిరేకంగా పోరాడినపుడు మాత్రమే మే డే స్ఫూర్తితో మనం ముందుకు సాగుతామని అన్నారు. సిఐటియు కార్మిక వర్గ ప్రయోజనాలు కాపాడే దాంట్లో దేశవ్యాప్తంగా ముందు బాగాన నిలబడిందని రాబోయే కాలంలో మరిన్ని పోరాటాలను ఐక్య విశాల ఉద్యమాలు నిర్మిస్తారని తెలిపారు. సిఐటియు జిల్లా కార్యదర్శి గోపాల్ స్వామి మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న కార్మిక వర్గ వ్యతిరేక విధానాలపై కార్మిక వర్గం చైతన్యంతో పోరాడాల్సిన అవసరం ఉందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శులు చొప్పరి రవికుమార్, సింగిరెడ్డి చంద్రారెడ్డి, మామిడాల కనకయ్య సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు కాటం మధు , సిఐటియు ప్రజా సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# పదిలో మెరిసిన మోడల్ స్కూల్ పాఠశాల విద్యార్థులు

- 56 మంది విద్యార్థులు పరీక్షకు హాజరు కాగా
- 51 మంది విద్యార్థులుఉత్తీర్ణత
- మోడల్ స్కూల్‌లో 91శాతం ఉత్తీర్ణిత సాధించిన విద్యార్థులు
- టిజీఎంఎస్ ప్రిన్సిపాల్ అనిలా



**బషీరాబాద్, మే 1 ప్రజా జ్యోతి :** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన పదవ తరగతి పరీక్ష ఫలితాల్లో టీజీఎస్ ప్రభుత్వ పాఠశాలలో చదివిన విద్యార్థులు సత్తాచాటారని బషీరాబాద్ మోడల్ స్కూల్ ప్రిన్సిపల్ అనిలా తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వికారాబాద్ జిల్లా బషీరాబాద్ మండలం టీజీఎస్ మోడల్ స్కూల్లో 2026 సంవత్సరంలో 56 మంది విద్యార్థులు పరీక్షకు హాజరు కాగా 51 మంది విద్యార్థులు ఉత్తీర్ణత సాధించడం జరిగింది. అనుభవంతులైన ఉపాధ్యాయుల చేత విద్యార్థులకు పాటలు బోధించడం విద్యార్థులు శ్రద్ధతో చదవడంతో మోడల్ స్కూల్ కు తల్లిదండ్రులకు పేరు ప్రఖ్యాతలు తీసుకురావడం చాలా సంతోషమని అన్నారు, మోడల్ స్కూల్ మొదటి స్థానంలో స్ఫూర్తి 484, మహేందర్ 472 రెండవ స్థానం ,యు అనిల్ కుమార్ 465 మూడవ స్థానం సాధించడం జరిగింది,మొత్తం విద్యార్థుల ఉత్తీర్ణత శాతం 91 సాధించినట్లు మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ అనిలా తెలిపారు. మంచి మార్కులు సాధించిన విద్యార్థులకు స్కూల్ ప్రిన్సిపాల్, ఉపాధ్యాయ బృందం విద్యార్థులను అభినందించడం జరిగింది. టీజీ ఎంఎస్ బషీరాబాద్ ఇంటర్మీడియట్ ఎంపీసీ, బైపిసి, సిఇసి, ఎంఇసి/ఏసీఈ, కోర్సులు ఉన్నాయి టెన్త్ పాస్ అయిన విద్యార్థులు ఇంటర్మీడియట్ కు అడ్మిషన్ కావాలని ప్రిన్సిపల్ అనిలా తెలిపారు.

# ఉప్పల్‌లో దూదేకుల సంఘం ఆధ్వర్యంలో చలివేంద్రం ఏర్పాటు

- ముఖ్యఅతిథి ఉప్పల్ మాజీ కార్పొరేటర్ మందుముల రజితపరమేశ్వర్ రెడ్డి





**ఉప్పల్ మే 1 ప్రజాజ్యోతి :** చలివేంద్రం ని ఏర్పాటు చేసిన ఉప్పల్ డివిజన్ దూదేకుల సంఘం నాయకులు దూదేకుల సంఘం వారు వేసవిలో దాహం తీర్చేందుకు చలివేంద్రం ఏర్పాటు చేయడం ఆభినందయ మని రజత పరమేశ్వర్ రెడ్డి అన్నారు. ఉప్పల్ నియోజకవర్గం నల్ల చెరువు దగ్గర ఏర్పాటు చేసిన చలివేంద్రం ను రజితపరమేశ్వర్ రెడ్డి ప్రారంభించారు ఈ సందర్భంగా రజిత పరమేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ వేసవిలో ప్రజల దాహార్తిని తీర్చేందుకు ముందుకు వచ్చిన దూదేకుల సంఘం ను అభినందిస్తున్నట్లు చెప్పారు చలివేంద్రం ఏర్పాటు చేయడం గొప్ప విషయమని అన్నారు. ఉప్పల్ ప్రజలు చలివేంద్రాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సల్ల ప్రభాకర్ రెడ్డి,నాగూర్ బాషా, పిరాంబి, పకీరయ్య, సిద్దయ్య, హుస్సేన్, పెద్ద పిరయ్య, చిన్న పిరయ్య, పిరయ్య, కాసిం వల్లి, సిద్ధమ్మ, రామ్ రెడ్డి, రాజు, చిన్న పిరయ్య, పెంచులమ్మ మల్లికార్జున్, దుర్గయ్య, నాయబ్ రసూల్ తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ లక్ష్మీ దుర్గ ఎంటర్‌ప్రైజ్స్ మదర్ డైరీ ఘన ప్రారంభం



**ఉప్పల్, మే 1 ప్రజాజ్యోతి :** మల్కాజ్‌గిరి మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని బోడుప్పల్ సర్కిల్ క్రిష్ణా నగర్ కాలనీ పరిదిలో నూతనంగా ఏర్పాటు చేసిన"శ్రీ లక్ష్మీ దుర్గ ఎంటర్‌ప్రైజ్స్"మదర్ డైరీ అవుట్‌లెట్‌ను ఫీర్జాదిగూడ కాంగ్రెస్ అధ్యక్షుడు తుంగతుర్తి రవి ముఖ్య అతిథిగా హాజరై నిర్వాహకులు జక్కు భగీరథ్ రెడ్డితో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలకు నాణ్యమైన పాల ఉత్పత్తులు అందుబాటులోకి రావడం ఆనందదాయకమని అన్నారు. ఇటువంటి అవుట్‌లెట్లు స్థానికులకు ఉపాధి అవకాశాలు కల్పించడంతో పాటు వినియోగదారులకు నమ్మకమైన ఉత్పత్తులు అందిస్తాయని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ప్రెస్ క్లబ్ ప్రతినిధులు స్థానిక నాయకులు, కార్యకర్తలు, వ్యాపారవేత్తలు, కాలనీ వాసులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

నిర్వాహకులు అతిథులను సత్కరించి కార్యక్రమాన్ని విజయవంతం చేసినందుకు అందరికీ కృతజ్ఞతలు తెలిపారు.

# మైనారిటీ వెల్ఫేర్ గురుకుల పాఠశాల విద్యార్థిని మౌన్య శ్రీ అమ్మానాన్నలను సన్మానించిన ప్రజావాణి స్వచ్ఛంద సంస్థ (ఉప్పల్)






**ఉప్పల్ మే 1 ప్రజాజ్యోతి :** మైనారిటీ వెల్ఫేర్ గురుకుల పాఠశాల కుషాయిగూడ స్కూల్ నందు టెన్త్ క్లాస్‌లో 600 మార్కులకు గాను 591 మార్కులు తెచ్చుకొని ఉత్తీర్ణత సాధించిన మౌన్యశ్రీ తండ్రి పేరు గంధముల అరవింద్ సుజాత (జిహెచ్ఎంసి కార్మికులు) శుభోదయ కాలనీ కుషాయిగూడ నివాసులు ప్రజావాణి స్వచ్ఛంద సంస్థ నాయకులు వారి ఇంటి వద్దకు వెళ్లి మౌన్య శ్రీ తో పాటు వారి అమ్మానాన్నలను సన్మానించడం జరిగినది ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పై చదువుకు సంబంధించిన విద్య కొరకు ప్రజావాణి స్వచ్ఛంద సంస్థ నాయకులు సహాయం చేస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఎర్రం శ్రీనివాస్, పిల్లి వెంకట్, తెడ్డు రవీందర్రావు పాల్గొన్నారు.

# ఘనంగా 140వ అంతర్జాతీయ కార్మిక దినోత్సవం





- కార్మిక హక్కుల పరిరక్షణకు
- సిపిఎం జిల్లా కార్యవర్గ సభ్యులు ఎం.వెంకటయ్య పిలుపు

**పరిగి, మే 01 (ప్రజాజ్యోతి) :** 40వ అంతర్జాతీయ కార్మిక దినోత్సవం సందర్భంగా పరిగి పట్టణంలో సిపిఎం, సీఐటీయూ ఆధ్వర్యంలో ఘనంగా కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా పరిగి లేబర్ అడ్డా వద్ద సిపిఎం జిల్లా కార్యవర్గ సభ్యులు ఎం. వెంకటయ్య సిపిఎం జెండాను ఎగురవేశారు. అలాగే సీఐటీయూ ఆధ్వర్యంలో ఆర్టీసీ కార్మికులు బస్ డిపో ముందు, అంబేద్కర్ విగ్రహం వద్ద, మున్సిపల్ కార్యాలయం ముందు, కరెంట్ ఆఫీస్ ముందు, తుంకుల గడ్డ ప్రాంతాలలో సిపిఎం జెండాలను ఎగురవేసి మే డే వేడుకలను జరుపుకున్నారు. ఈ సందర్భంగా సిపిఎం జిల్లా కార్యవర్గ సభ్యులు ఎం. వెంకటయ్య, సీఐటీయూ జిల్లా అధ్యక్షులు రామకృష్ణ మాట్లాడుతూ, మే డే అనేది ప్రపంచ కార్మిక వర్గ పోరాటాల ప్రతీక అని అన్నారు. 1886లో అమెరికాలోని చికాగోలో 8 గంటల పని దినం కోసం కార్మికులు చేసిన చారిత్రాత్మక పోరాట ఫలితంగానే మే 1ను అంతర్జాతీయ కార్మిక దినోత్సవంగా జరుపుకుంటున్నామని తెలిపారు. ఈ సందర్భంగా కేంద్రంలోని భారతీయ జనతా పార్టీ ప్రభుత్వంపై తీవ్ర విమర్శలు చేశారు. అనేక పోరాటాల ద్వారా సాధించుకున్న 29 కార్మిక చట్టాలను రద్దు చేసి నాలుగు లేబర్ కోడ్స్‌గా కుదించడం వల్ల కార్మికులకు తీవ్రమైన నష్టం జరుగుతోందని అన్నారు. ఈ కోడ్స్ ద్వారా కార్మికుల హక్కులు బలహీనపరచబడి, కార్పొరేట్ శక్తులకు అనుకూలంగా విధానాలు అమలు చేస్తున్నారని విమర్శించారు. అలాగే మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ చట్టంను నిర్వీర్యం చేయడం ద్వారా గ్రామీణ పేదల ఉపాధిని దెబ్బతీస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. కేంద్ర ప్రభుత్వం తీసుకొస్తున్న నూతన విద్యుత్ చట్టం, నూతన విత్తన చట్టాలు ప్రజలకు అలాగే రైతులకు నష్టం కలిగించేలా ఉన్నాయని తెలిపారు. అదేవిధంగా రాష్ట్ర ప్రభుత్వంపై కూడా విమర్శలు చేస్తూ, కార్మికులు, కూలీలు, పేద ప్రజల సమస్యలను పట్టించుకోవడం లేదని, ఇచ్చిన హామీలను అమలు చేయడంలో విఫలమవుతోందని ఆరోపించారు. ధరల పెరుగుదల, నిరుద్యోగం, కార్మిక సమస్యలపై రాష్ట్ర ప్రభుత్వం స్పష్టమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. కార్మికుల ఐక్యతతోనే హక్కులు సాధ్యమవుతాయని, మే డే స్ఫూర్తితో అన్ని వర్గాల కార్మికులు సంఘటితంగా పోరాటం కొనసాగించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమాలలో ఎండీ హబీబ్, సత్యయ్య, రఘురామ్, ఆర్టీసీ కార్మికులు మాక్బుల్, రఘు, మున్సిపల్ నాయకులు కిష్టయ్య, నర్సిములు, నరేష్, రమేష్, ఎస్పీయం కార్మికులు ఆనంద్, జంగయ్య, అంగన్వాడీ టీచర్స్ మంజుల, స్వరూప, ఆశ వర్కర్స్ పద్మ, అంజి, కిష్టయ్య కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

# మదనపల్లిలో బాల పంచాయతీ సభ







## - దత్తతపై అవగాహన కార్యక్రమం

**వికారాబాద్ ప్రతినిధి, మే 1(ప్రజాజ్యోతి) :**

తెలంగాణ ప్రభుత్వ 99 రోజుల ప్రజా పాలన--ప్రగతి ప్రణాళికలో భాగంగా వికారాబాద్ జిల్లా మదనపల్లి గ్రామ ప్రభుత్వ పాఠశాలలో మిషన్ వాత్సల్య పథకం ఆధ్వర్యంలో బాల పంచాయతీ సభతో పాటు చట్టబద్ధ దత్తత, పెంపుడు సంరక్షణపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జిల్లా సంక్షేమ అధికారిణి బి. కృష్ణవేణి హాజరై మాట్లాడుతూ, గ్రామస్థాయిలో బాల పంచాయతీలు నిర్వహించడం ద్వారా పిల్లల సమస్యలను గుర్తించి, వారి హక్కుల అమలుకు దోహదం చేయాలని సూచించారు. చట్టబద్ధ దత్తతపై ప్రజలు అవగాహన కలిగి ఉండాలని, అక్రమ దత్తతలకు దూరంగా ఉండాలని తెలిపారు. గ్రామ సర్పంచ్ విజయలక్ష్మి బాలసభలను క్రమం తప్పకుండా నిర్వహించి పిల్లల హక్కులను కాపాడుతామని తెలిపారు. సీఐ రఘు కుమార్ తల్లిదండ్రులు పిల్లలకు ఆదర్శంగా ఉండాలని సూచించారు. డి సి పి ఓ శ్రీకాంత్ చట్టబద్ధ దత్తత విధానాలను వివరించి, అవసరమైన వారు సంబంధిత శాఖను సంప్రదించాలని కోరారు. జిల్లా పంచాయతీ అధికారి సంధ్యారాణి ప్రతి ఆరు నెలలకు గ్రామసభలు నిర్వహించి వాటిలో బాలసభలకు ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు. జైపాల్ రెడ్డి బాలికలు హెచ్‌పీవీ వ్యాక్సిన్ తీసుకోవాలని, అవసరమైతే 1098, 100 నంబర్లకు కాల్ చేయాలని తెలిపారు. సాయంత్రం కలెక్టర్ దీపక్ తివారి సమక్షంలో దత్తత హెల్ప్ డెస్క్‌ను ప్రారంభించారు. కార్యక్రమంలో వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ అధికారి రెడ్డి, యంగిస్తాన్ ఫౌండేషన్ ప్రతినిధులు, ఉపాధ్యాయులు, అంగన్వాడీ సిబ్బంది, గ్రామస్తులు పాల్గొన్నారు.

# భయపెట్టి బెదిరించి జర్నలిస్టులను అణిచివేయలేరు

- నిజాలను నిర్భయంగా వ్రాయడంలో ముందు వరుసలో ఉంటాం - జర్నలిస్టులపై భౌతిక దాడులకు పాల్పడిన వారిని కఠినంగా శిక్షించాలి.
- ప్రభుత్వం తక్షణమే స్పందించి మీడియా కమిషన్ వేయాలి - జర్నలిస్టుల హత్య, దాడులపై తక్షణమే విచారణ చేపట్టాలి
- జర్నలిస్టుల స్వేచ్ఛకు భంగం వాటిల్లకుండా రక్షణ చట్టాన్ని ఏర్పాటు చేయాలి.
- జర్నలిజాన్ని అణచివేయాలనుకున్న ఎందరో కాలగర్భంలో కలిసిపోయారు.
- ఖబర్దార్ అక్రమార్కులారా అంటూ హెచ్చరించిన తెలుగు జర్నలిస్టుల సంక్షేమ సంఘం వ్యవస్థాపక అధ్యక్షులు మేడవరపు రంగనాయకులు.
- టీజేఎస్ఎస్ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు గజ్జల శ్రీనివాస్.







**అబ్దుల్లాపూర్ మెట్టు మే 01 (ప్రజాజ్యోతి) :** అరచేతిని అడ్డుపెట్టి సూర్యకాంతిని ఆపాలనుకోవడం, జర్నలిస్టులపై దాడులకు పాల్పడి తమ అక్రమాలను కొనసాగించు కోవాలనుకోవడం రెండు భ్రమే అవుతాయని, సమాజ శ్రేయస్సు కోరి వాస్తవాలను పత్రికల్లో వ్రాసి సమాజాన్ని మేల్కొల్పుతున్న జర్నలిస్టులపై దాడులకు పాల్పడిన ఎందరో అక్రమార్కులు కాలగర్భంలో కలిసిపోయిన ఘటనలు కోకొల్లలని.. ఖబర్దార్ అక్రమార్కు లారా అంటూ హెచ్చరించారు తెలుగు జర్నలిస్టుల సంక్షేమ సంఘం వ్యవస్థాపక అధ్యక్షులు(టీజేఎస్ఎస్) మేడవరపు రంగనాయకులు, తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు గజ్జల శ్రీనివాస్ హెచ్చరించారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో జర్నలిస్టులపై జరుగుతున్న వరుస దాడులు హత్యలను నిరసిస్తూ తెలుగు జర్నలిస్టుల సంక్షేమ సంఘం తెలంగాణ శాఖ ఆధ్వర్యంలో ట్యాంక్ బండ్ వద్ద ఉన్న అంబేద్కర్ విగ్రహం ముందు భారీ నిరసన కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అక్రమార్కులపై నిర్భయంగా వాస్తవాలను పత్రికలో వ్రాస్తున్న జర్నలిస్టులు ఏబీఎన్ ఆంధ్రజ్యోతి జర్నలిస్ట్ జగన్మోహన్ రెడ్డి ఆటవిక హత్య, సాక్షి జర్నలిస్ట్ శ్రీనివాసరావు పై భౌతిక దాడులకు పాల్పడడం పిరికిపందచర్యగా వారు అభివర్ణించారు. జర్నలిస్టుల స్వేచ్ఛను హరిస్తున్న అక్రమార్కుల పై చట్టపరంగా కఠిన చర్యలు చేపట్టి న్యాయాన్ని గెలిపించి భవిష్యత్తులో ఇలాంటి దురదృష్టకర సంఘటనలు పునరావృతం కాకుండా చూడాలని వారు పోలీసు శాఖకు విజ్ఞప్తి చేశారు. జర్నలిస్టుల రక్షణకు ప్రభుత్వం వెంటనే మీడియా కమిషన్ ఏర్పాటు చేయాల న్నారు. హత్యకు గురైన జర్నలిస్టుల కుటుంబాలను ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం అన్ని విధాలుగా ఆదుకోవాలని, ఆర్థిక భరోసా కల్పించాలని, కుటుంబంలో ఒకరికి ఉద్యోగం ఇవ్వాలని డిమాండ్ చేశారు. నిరసన కార్య క్రమంలో రాష్ట్ర నాయకులు గడ్డం సత్యనారాయణ, గిలకత్తుల శ్రీనివాస్, కోలా ప్రవీణ్, వేముల రమేష్, దార్ల శ్రీనివాస్, బాలరాజు తదితరులు పాల్గొని జర్నలిస్టులపై దాడులకు వ్యతిరేకంగా నినదించి, పత్రికా స్వేచ్ఛను హరించే శక్తులపై పోరాటాన్ని తీవ్రతరం చేస్తామని వారు స్పష్టం చేశారు.

# ఏకో పార్క్( డంపింగ్ యార్డ్) ప్రతిపాదనకు వ్యతిరేకంగా బండ రావిరాల గ్రామస్తుల తీర్మానం

ప్రభుత్వం ఏకో టౌన్ ప్రతిపాదన ఉపసంహరించుకోకపోతే ఉద్యమిస్తాం



**అబ్దుల్లాపూర్ మెట్టు మే 01(ప్రజాజ్యోతి) :** అబ్దుల్లాపూర్ మెట్టు మండలం పరిధిలోని బండ రావిరాల గ్రామ సర్పంచ్ కందికంటి విజయ్ కుమార్ అధ్యక్షతన శుక్రవారం గ్రామపంచాయతీ కార్యాలయంలో బండ రావిరాల గ్రామంలోని సర్వే నెంబర్ 268లో 494 ఎకరాలలో ఏకో పార్క్ (డంపింగ్ యార్డ్) ఏర్పాటు చేయడాన్ని వ్యతిరేకిస్తూ అత్యవసర గ్రామ సభ నిర్వహించారు. ఈ సందర్భంగా సర్పంచ్ కంది కంటి విజయ్ కుమార్ మాట్లాడుతూ ఈ ప్రాజెక్ట్ వల్ల గ్రామ ప్రజలకు కలిగే ఇబ్బందులను వివరించి గ్రామ అభివృద్ధికి హాని కలిగించే ఏ నిర్ణయాన్నైనా పార్టీలకు అతీతంగా మనమంతా కలిసి వ్యతిరేకించాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు. ఈ సమావేశంలో గ్రామ ప్రజలందరూ కలిసి ఏకో టౌన్ (డంపింగ్ యార్డు) ప్రతిపాదనకు వ్యతిరేకంగా గ్రామసభలో ఏకగ్రీ వంగా తీర్మానం చేయడం జరిగింది. తెలంగాణ ప్రభుత్వం ఏకో టౌన్(డంపింగ్ యార్డ్) ప్రతిపాదనను ఉపసంహరించుకోకపోతే తమ పోరాటాన్ని ఉధృతం చేస్తామని హెచ్చరించారు. బండ రావిరాల గ్రామం తో పాటుగా పరిసర గ్రామాల ప్రజల ఆరోగ్యం పై ఏకో టౌన్ తీవ్ర ప్రభావం చూపుతుందన్నారు. వాయు కాలుష్యం జల కాలుష్యంతో సరికొత్త రోగాలు పుట్టుకొస్తాయన్నారు,ఈ ప్రాంతమంతా ప్రజలు నివసించలేని పరిస్థితులు దాపురిస్తాయన్నారు. బండ రావిరాల గ్రామ పరిరక్షణకు తాము ఏ పోరాటానికైనా ముందుండి తమ పిల్లల భవిష్యత్తుకు అండగా ఉంటామన్నారు. జనావాసాలకు దూరంగా ఏర్పాటు చేయవలసిన డంపింగ్ యార్డ్ గ్రామాల మధ్యలో ఏర్పాటు చేయడం ఏంటని వారు ప్రశ్నించారు. ఈ కార్యక్రమం లో ఉప సర్పంచ్ దూస శంకర్, వార్డ్ సభ్యులు నేమురగోముల మహేష్, కోదాస్ మణెమ్మ, కన్నె భరత్, ఎడవెల్లి సుష్మిత రమేష్, ఏర్పుల హరికృష్ణ, కందికంటి అనూష ప్రవీణ్,కొత్త అరుణ్ కుమార్, కంది కంటి నర్సింగ్ రావు, గ్రామ నాయకులు మోలుగు అర్జున్,గ్రామ యువజన నాయకులు గుండ్ల సతీష్ యాదవ్,గ్రామ ప్రజలు, యువజన నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# ప్రమాదాలను అరికట్టేందుకు రహదారుల అభివృద్ధి : ఎమ్మెల్యే టీఆర్ఆర్

- పరిగి - వికారాబాద్ నాలుగు లైన్ల రహదారి పనులను పరిశీలించిన ఎమ్మెల్యే




**పరిగి, మే 01 (ప్రజాజ్యోతి) :** పరిగి నుంచి వికారాబాద్ వరకు నిర్మిస్తున్న నాలుగు లైన్ల రహదారి పనులను పరిగి ఎమ్మెల్యే డాక్టర్ టి.రామ్మోహన్ రెడ్డి పరిశీలించారు. రహదారి ఇరువైపుల మట్టి, కంకర పనులు శరవేగంగా జరుగుతున్నాయని, అలాగే రహదారి మధ్యలో నిర్మిస్తున్న బ్రిడ్జ్ పనులు కూడా వేగంగా పురోగమిస్తున్నాయని సంభందిత అధికారులు ఎమ్మెల్యేకు తెలిపారు. నాణ్యతలో ఎలాంటి లోపాలు లేకుండా వేగవంతంగా పూర్తి చేయాలని సూచిస్తూ ఈ సందర్భంగా ఎమ్మెల్యే టీఆర్ఆర్ మాట్లాడుతూ ఈ రహదారిపై అలాగే పరిగి-షాద్నగర్ మార్గంలో గతంలో అనేక మంది ప్రమాదాల్లో ప్రాణాలు కోల్పోయారని తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన అనంతరం ఎమ్మెల్యేగా గెలిచిన వెంటనే పరిగి నుండి వికారాబాద్ వరకు నాలుగు లైన్ల రహదారి నిర్మాణ పనులు,అలాగే పరిగి నుండి షాద్నగర్ వరకు నాలుగు లైన్ల రహదారి పనులు వేగంగా కొనసాగుతున్నాయని చెప్పారు. ఇవే కాకుండా లాల్ పహాడ్ నుండి చిట్టెంపల్లి వరకు డబుల్ రోడ్డు, గడిసింగాపూర్ నుండి రంగారెడ్డిపల్లి వరకు డబుల్ రోడ్డు పనులు జరుగుతున్నాయని వివరించారు. ప్రమాదాల్లో ప్రజలు ప్రాణాలు కోల్పోకుండా ఉండేందుకు రహదారి నిర్మాణ పనులను వేగవంతంగా చేపడుతున్నామని ఎమ్మెల్యే తెలిపారు.

# దేశ అభివృద్ధికి కార్మికులే బలం

కలెక్టర్ దీపక్ తివారి




**వికారాబాద్ ప్రతినిధి, మే 0 1(ప్రజా జ్యోతి) :** సమాజ నిర్మాణంలో కార్మికుల పాత్ర అపారమని, వారి కృషి ద్వారానే దేశ అభివృద్ధి సాధ్యమవుతుందని జిల్లా కలెక్టర్ దీపక్ తివారి అన్నారు. శుక్రవారం కలెక్టరేట్ సమావేశ హాల్లో కార్మిక శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన అంతర్జాతీయ కార్మిక దినోత్సవ కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పరిశ్రమల అభివృద్ధికి కార్మికులే కీలకమని, యజమానులు చట్టప్రకారం కనీస వేతనాలు చెల్లిస్తూ వారి జీవన ప్రమాణాలను మెరుగుపరచాలని సూచించారు. 14 సంవత్సరాల లోపు పిల్లలను ప్రమాదకర పరిశ్రమల్లో పనిచేయించడం నేరమని హెచ్చరించారు. యువతకు వృత్తి నైపుణ్య శిక్షణ ద్వారా ఉపాధి అవకాశాలు పెంచాలని కోరారు. కార్మిక శాఖ అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. కార్మికుల సేవలను గుర్తిస్తూ వారి హక్కులు, సంక్షేమంపై యజమానులు ప్రత్యేక దృష్టి సారించాలని పేర్కొన్నారు. ఈ సందర్భంగా విశేష సేవలకు గుర్తింపుగా సరళ బయ్యని (రాడికల్ బయో అర్గానిక్స్ లిమిటెడ్)కు ఉత్తమ యాజమాన్య అవార్డు ప్రదానం చేశారు. యాదయ్యకు ఉత్తమ అధికారిగా, షేక్ రహమాన్‌కు రక్షిత బాలుడు ప్రత్యేక పురస్కారం అందించారు. కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ వెంకటాచారి, జడ్పీ సీఈఓ సుదీర్, సహాయ కార్మిక కమిషనర్ వాల్య తదితరులు పాల్గొన్నారు.

# బాధితులకు త్వరిత న్యాయం లక్ష్యం

- ఎస్పీ స్నేహ మెహ్రా



**వికారాబాద్ ప్రతినిధి, మే 01 (ప్రజాజ్యోతి) :** జిల్లా పోలీస్ కార్యాలయంలో నిర్వహించిన "ప్రజావాణి" కార్యక్రమంలో జిల్లా ఎస్పీ స్నేహ మెహ్రా, బాధితులను స్వయంగా కలుసుకుని వారి సమస్యలను వినిపించుకు న్నారు. ప్రజల ఫిర్యాదులను వేగంగా పరిష్కరించి వారికి న్యాయం చేయడం పోలీస్ శాఖ ప్రధాన లక్ష్యమని ఆమె తెలిపారు. వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ఫిర్యాదులపై స్పందిస్తూ సంబంధిత ఎస్‌హెచ్‌ఓలతో నేరుగా మాట్లాడి కేసుల పురోగతిపై ఆరా తీశారు. చట్టపరమైన సమస్యలను ఆలస్యం చేయకుండా పారదర్శకంగా విచారణ చేసి బాధితులకు న్యాయం చేయాలని అధికారులను ఆదేశించారు. వృద్ధుల భద్రతపై ప్రత్యేక దృష్టి సారించామని, వృద్ధులను నిర్లక్ష్యం చేసే లేదా వేధించే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ప్రజావాణిలో వచ్చిన ప్రతి ఫిర్యాదును కంప్యూటరైజ్ చేసి పరిష్కారం వరకు పర్యవేక్షించే విధానం అమలు చేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో పోలీస్ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# మే 5న జాబ్ మేళా..

## నిరుద్యోగ యువత సద్వినియోగం చేసుకోవాలి..

### జిల్లా కలెక్టర్ చిత్రా మిశ్రా

కరీంనగర్ బ్యూరో, మే 1( ప్రజాజ్యోతి ):
ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99వ రోజుల కార్యక్రమంలో భాగంగా జిల్లాలోని నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశాలను కల్పించేందుకు మే 5వ తేదీన మెగా జాబ్ మేళాను నిర్వహించనున్నట్లు జిల్లా కలెక్టర్ చిత్రా మిశ్రా తెలిపారు. నిరుద్యోగ యువత ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.శుక్ర వారం కలెక్టర్ తన కార్యాలయంలో టాస్క్, ఎంప్లాయిమెంట్, ఇండస్ట్రియల్, స్పోర్ట్స్ శాఖల అధికారుల సమక్షంలో జాబ్ మేళా పోస్టర్‌ను విడుదల చేశారు.
ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ నిరుద్యోగ యువతకు ఉపాధి కల్పించాలనే ఉద్దేశంతో జాబ్ మేళా నిర్వహిస్తు న్నామని తెలిపారు. జిల్లాలోని నిరుద్యోగ యువతీ యువకులు తమ ప్రతిభను ప్రదర్శించి మంచి ఉద్యోగాలను పొందాలని కలెక్టర్ సూచించారు. ఈ కార్యక్రమంలో డి వై ఎస్ ఓ శ్రీనివాస్ గౌడ్ జిల్లా ఉపాధి కల్పనా అధికారి తిరుపతిరావు అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## తాటిపల్లిలో క్రీడా మైదానం ఏర్పాటు చేయాలి

జగిత్యాల రూరల్, మే 1(ప్రజాజ్యోతి):
గ్రామ యువత శారీరక దృఢత్వానికి, క్రీడల్లో రాణించడానికి గ్రామంలో ప్రత్యేకంగా ఒక ఆట స్థలాన్ని కేటాయించాలని కోరుతూ తాటిపల్లి గ్రామ



యువకులు శుక్రవారం సర్పంచ్‌కు వినతి పత్రం సమర్పించారు.ఈ సందర్భంగా యువకులు మాట్లాడుతూ.. గ్రామంలో ప్రతిభావంతులైన క్రీడాకారులు ఉన్నప్పటికీ, సరైన మైదానం లేక ఇతర గ్రామాలకు లేదా ఖాళీ ప్రదేశాల కోసం వెతకాల్సి వస్తోందని ఆవేదన వ్యక్తం చేశారు. గ్రామంలోని ప్రభుత్వ ఖాళీ స్థలాన్ని క్రీడల కోసం కేటాయించి, దానిని అభివృద్ధి చేస్తే యువత చెడు వ్యసనాలకు దూరంగా ఉండి క్రీడలపై దృష్టి సారిస్తారని వారు పేర్కొన్నారు.వినతి పత్రాన్ని స్వీకరించిన సర్పంచ్ సానుకూలంగా స్పందించారు. గ్రామ పంచాయతీ పరిధిలో అందుబాటులో ఉన్న స్థలాలను పరిశీలించి, ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లి త్వరలోనే ఆట స్థల ఏర్పాటుకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు.
ఈ కార్యక్రమంలో గ్రామ యువజన సంఘం సభ్యులు మరియు పలువురు క్రీడాకారులు పాల్గొన్నారు.

## అప్పన్న స్వామి ఆలయంలో పౌర్ణమి అన్నప్రసాద వితరణ..

జగిత్యాల రూరల్, మే 1(ప్రజాజ్యోతి):
జగిత్యాల రూరల్ మండలం తాటిపెల్లి గ్రామంలో వెలసిన కలియుగ దైవం శ్రీ అప్పన్న స్వామి ఆలయంలో ప్రతి నెల పౌర్ణమిని,పురస్కరించుకుని నిర్వహించే



అన్నప్రసాద వితరణ కార్యక్రమం శుక్రవారం అత్యంత భక్తిశ్రద్ధలతో జరిగింది, గ్రామస్థులు, భక్తుల సహకారంతో ఇకనుండి ప్రతి నెల పౌర్ణమి రోజునఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తామని,స్వామి వారి సన్నిధిలో జరిగే ఈ అన్నదాన కార్యక్రమానికి దాతలు తమ వంతు సహకారం అందించాలని ఆలయ కమిటీ సభ్యులు కోరారు. పుట్టినరోజులు, వివాహ వార్షికోత్సవాలు లేదా పెద్దల జ్ఞాపకార్థం అన్నదానం చేయదలచిన వారు ఆలయ కమిటీని సంప్రదించవ చ్చని,ప్రతి నెల పౌర్ణమి పర్వదినాన్ని పురస్కరించుకుని భక్తులు అధిక సంఖ్యలో తరలివచ్చి స్వామి వారిని దర్శించుకోవాలని, అనంతరం అన్నప్రసాదాన్ని స్వీకరించి ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరడమైనది.

## టీ జి డి ఏ అధ్యక్షునిగా డా.అమరేశ్వర్ ఎన్నిక

మెట్ పల్లి, మే 1, ప్రజా జ్యోతి:
జిల్లా కేంద్రంలో బుధవారం నిర్వహించిన తెలంగాణ ప్రభుత్వ వైద్యుల అసోసియే షన్ ఎన్నికల్లో అధ్యక్షునిగా మెట్ పల్లి పట్టణంలోని ప్రభుత్వ సామాజిక ఆసుపత్రికి చెందిన సివిల్ సర్జన్ యం డి డా.అమరే శ్వర్ ఎన్నికయ్యారు. ప్రధాన కార్యదర్శిగా డా.జైపాల్ రెడ్డి, ట్రెజరర్ గా డా.నవీన్, ఉపాధ్యక్షు లుగా డా.చైతన్య సుధ,డా.పవన్, డా.జ్యోష్ణ రాణి లతో పాటు మిగతా కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్ష పదవికి మాత్రమే ఎన్నికలు జరగగా మిగతా కార్యవర్గం మొత్తం ఏకగ్రీవంగా ఎన్నిక అయ్యారు.ఎన్నికల రిటర్నింగ్ అధికారిగా డా.అరుణ ఎన్నికలను నిర్వహించారు. అనంతరం నూతనంగా ఎన్నిక అయిన అధ్యక్షులు డా.అమరేశ్వర్ మాట్లాడుతూ వైద్యుల సమస్యలపై ప్రత్యేకంగా పోరాడతామని తెలిపారు.ఎన్నికలు స్నేహ పూర్వక వాతావరణంలో జరిగాయని అన్నారు.మన పోరాటం అంత సమస్యలతో అని అందరి సహకారం సూచనలతో ముందుకు వెళ్తామని అన్నారు.



# కార్మికులకు అండగా ఉంటాం

## ప్రభుత్వ పథకాలపై కార్మికులకు అవగాహన పెంచాలి

## బాల కార్మికులు లేని జిల్లాగా తీర్చిదిద్దాలి: కలెక్టర్ చిత్ర మిశ్రా వెల్లడి

కరీంనగర్ బ్యూరో, మే 1 (ప్రజాజ్యోతి):
సమాజ అభివృద్ధిలో కీలకమైన కార్మికుల ఆరోగ్యం, భద్రతకు అన్ని విధాలుగా అండగా ఉంటామని కలెక్టర్ చిత్రా మిశ్రా భరోసాని చ్చారు. శుక్రవారం కలెక్టరేట్ ఆడిటోరి



యంలో కార్మిక, ఉపాధి శిక్షణ, కర్మాగారాల శాఖ ఆధ్వర్యంలో మే డే వేడుకలు నిర్వహించారు.
ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. అర్హులైన భవన నిర్మాణ రంగ కార్మికులను వెల్ఫేర్ బోర్డు కింద నమోదు చేయించాలని అధికారులను ఆదేశించారు. కార్మికులకు ప్రభుత్వం అందించే పథకాలు, నైపుణ్య శిక్షణ కార్యక్రమాలు, అందించే ఆర్థిక సాయం వారికి తెలిసేలా అవగాహన సదస్సులు ఏర్పాటు చేయాలని సంబంధిత అధికారులకు సూచించారు.బాయిలర్స్, ఫ్యాక్టరీ డిపార్ట్మెంట్ అధికారులు తరచుగా పరిశ్రమలను తనిఖీ చేస్తూ ప్రమాదాలు జరగకుండా చర్యలు చేపట్టాలని పేర్కొన్నారు. నమోదు కాని పరిశ్రమలు గుర్తించి చట్ట పరిధిలోకి వచ్చేలా చూడాలన్నారు.
వీధి వ్యాపారులు, గ్రిగ్, మున్సిపల్ తదితర విభాగాల్లో పనిచేస్తూ అసంఘటిత కార్మికులుగా నమోదు కాకుండా ఉంటే వెంటనే నమోదు చేయించాలని అధికారులను ఆదేశించారు.కార్మికులకు ఈఎస్ఐ ద్వారా అందుతున్న వైద్య సేవలు వివరిస్తూ.. కార్మికులు– యజమాని మధ్య మంచి వాతావరణం ఉండేలా చూడాలన్నారు.18–40 ఏళ్ల కార్మికులను పి ఎం ఎస్ వై ఎం కింద నమోదు చేయించాలన్నారు. ఆపరేషన్



ముస్కాన్ లో మాత్రమే కాకుండా తరచుగా తనిఖీలు నిర్వహిస్తూ బాల కార్మికులు లేని జిల్లాగా కరీంనగర్ ను తీర్చిదిద్దాలని వివరించారు. కార్మికుల పిల్లలకు అందించే విద్య, అంగన్వాడి కేంద్రాల సేవలు వివరించా లన్నారు. ఉపాధి కల్పన శాఖ అందించే నైపుణ్య శిక్షణను సద్వినియోగం చేసుకొని ఉద్యోగాలు పొందాలని కార్మికులకు సూచించారు. నైపుణ్యాలు కలిగిన కార్మికులకు టామ్ కామ్ ద్వారా విదేశాల్లో ఉద్యోగాలు కల్పిస్తున్నట్లు వివరించారు. మానకొండూరు ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ మాట్లాడుతూ★ కాంగ్రెస్ ప్రభుత్వం కార్మికుల ఆరోగ్యం, కుటుంబ భద్రతకు పెద్దపీట వేస్తుందన్నారు. ఏటీసీ ( అడ్వాన్స్ టెక్నాలజీ సెంటర్ ద్వారా నైపుణ్యాలు కల్పిస్తూ జపాన్, జర్మనీ, ఆస్ట్రేలియా తదితర దేశాల్లో ఉద్యోగాలు కల్పిస్తున్నట్లు వివరించారు. మ్యాన్ హోల్ లో మనుషులకు బదులు యంత్రాలు ఉపయోగించేలా చర్యలు చేపడతామని పేర్కొన్నారు. స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ అశ్విని తానాజీ వాకడే మాట్లాడుతూ కార్మికులకు అన్ని వసతులు కల్పించాలన్నదే లేబర్ డే ఉద్దేశమన్నారు. అన్ని వర్గాల కార్మికుల హక్కులు రక్షించాలని పేర్కొన్నారు. మేయర్ శ్రీనివాస్ మాట్లాడుతూ కార్మికుల శ్రమతోనే దేశం, రాష్ట్రం, నగరం అభివృద్ధి చెందుతుందన్నారు. శానిటేషన్ కార్మికుల నగరాన్ని శుభ్రం చేస్తుండటంతోనే మనం ఆరోగ్యంగా ఉంటున్నామని వివరించారు. వారి భద్రత, బీమా, సంక్షేమం కోసం ప్రత్యేక చర్యలు చేపడుతున్నట్లు వివరించారు. వేతన సవరణ చేపట్టి జీతాలు పెంచుతామని పేర్కొన్నారు.డిప్యూటీ మేయర్ సునీల్ రావు మాట్లాడుతూ★ కార్మికుల సంక్షేమానికి కలిసి క ట్టుగాక ృషిచేద్దామ నిపేర్కొన్నారు. అ ంత కు ముందు రాష్ట్ర కార్మిక శాఖ రూపొందించిన బ్రోచర్ ఆవిష్కరించారు. అనంతరం బెస్ట్ ఎంప్లాయిమెంట్ అవార్డులు, బెస్ట్ మేనేజ్మెంట్ అవార్డు, స్పెషల్ కేటగిరి పురస్కారాలు అందించారు. ఈ సందర్భంగా సంస్కృతిక కళాకారుల నృత్యాలు అలరించాయి.ఈ సమావేశంలో రెవెన్యూ అదనపు కలెక్టర్ శ్రీనివాసరెడ్డి, ఉమ్మడి కరీంనగర్ జిల్లా డిప్యూటీ లేబర్ కమిషనర్ కోలా ప్రసాద్, జిల్లా ఎంప్లాయిమెంట్ ఆఫీసర్ తిరుపతిరావు, ఫ్యాక్టరీ ఇన్స్పెక్టర్ గంగాధర్ రెడ్డి, మేయర్ కొలగాని శ్రీనివాస్, ఐటిఐ కళాశాల ప్రిన్సిపల్ అశోక్, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

# ఘనంగా 141వ మేడే వేడుకలు..

## పతాకావిష్కరణ చేసిన ఎశమేని గణేష్.. కార్మిక హక్కుల సాధనకే మేడే స్ఫూర్తి

## మేడేను ప్రభుత్వ అధికారికంగా నిర్వహించడం అభినందనీయం

మెట్‌పల్లి, మే 1, ప్రజా జ్యోతి:
పట్టణంలోని వెల్లుల్ల రోడ్‌లో జగిత్యాల జిల్లా ఏఐటీయూసీ భవన నిర్మాణ కార్మిక సంఘం ఆధ్వర్యంలో 141వ అంతర్జాతీయ కార్మిక దినోత్సవ వేడుకలు ఘనంగా



నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా భవన నిర్మాణ కార్మిక సంఘం అధ్యక్షుడు ఎశమేని గణేష్ మేడే పతాకాన్ని ఆవిష్కరించి కార్మికులకు శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం ఏఐటీయూసీ జిల్లా నాయకులు ఎండి ఉస్మాన్‌తో కలిసి సీనియర్ కార్మికులను శాలువాలతో సన్మానించి వారి సేవలను కొనియాడారు. పతాకావిష్కరణ అనంతరం డీజే ఏర్పాటు చేసి కార్మికులు ఉత్సాహంగా నృత్యాలు చేస్తూ పట్టణ ప్రధాన వీధుల గుండా భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీ కార్మిక ఐక్యతను ప్రతిబింబిస్తూ ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది.ఈ సందర్భంగా ఎశమేని గణేష్ మాట్లాడుతూ ప్రపంచ కార్మికుల హక్కుల కోసం జరిగిన చారిత్రాత్మక పోరాటాల ఫలితమే మేడే అని పేర్కొన్నారు. ఎనిమిది గంటల పని విధానం, సముచిత వేతనం, కార్మిక సంక్షేమం వంటి హక్కులు అనేక త్యాగాల ఫలితంగా సాధించబడినవని గుర్తు చేశారు. కార్మిక సంక్షేమానికి ప్రతీకగా నిలిచిన మేడే వేడుకలను ప్రభుత్వం అధికారికంగానిర్వహించడంఅభినంద నీయమని అన్నారు. అదే సమయంలో కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన నాలుగు లేబర్ కోడ్‌లు కార్మిక హక్కులను బలహీనపరిచే ప్రమాదం ఉందని, కార్మిక వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా కార్మికులు ఐక్యంగా పోరాడాల్సిన అవసరం ఉందని పిలుపునిచ్చారు.భవన నిర్మాణ కార్మికుల సంక్షేమ బోర్డు ద్వారా కార్మికులకు అందాల్సిన సంక్షేమ పథకాలు పారదర్శకంగా అమలు కావాలని, అసంఘటిత రంగ కార్మికులకు సామాజిక భద్రత కల్పించాలని డిమాండ్ చేశారు. మేడే కేవలం ఒక వేడుక మాత్రమే కాదని, కార్మిక ఐక్యతకు, హక్కుల పరిరక్షణకు, సమానత్వ సమాజ నిర్మాణానికి ప్రతీక అని స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ నాయకులు, హమాలీ సంఘం ప్రతినిధులు, భవన నిర్మాణ కార్మికులు, మహిళా కార్మికులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## మే డే సందర్భంగా మొలంగూర్ గ్రామంలో జెండా ఎత్తి వేడుకలు,

శంకరపట్నం , మే 1 (ప్రజా జ్యోతి)
కరీంనగర్ జిల్లాశంకరపట్నం, మొలంగూర్ లో కార్మికుల పోరాటాలకు గుర్తుగా జరుపుకునే మే డేను పురస్కరించుకొని మే 1 న మొలంగూర్ గ్రామాల్లో ఘనంగా వేడుకలు నిర వ్వహించారు. కార్మిక సంఘాల నాయకులు, పార్టీ శ్రేణులు ఎర్రజెండా ఎగురవేసి నివాళుల ర్పించారు. జెండా ఆవిష్కరణమండల కేంద్రంలోని కార్మిక సంఘం కార్యాలయం వద్ద సీఐటీయూ, ఏఐటీయూసీ నాయకులు ఎర్రజెండా ఎగురవేశారు. 1886లో చికాగో కార్మికుల త్యాగాలను గుర్తు చేసుకున్నారు కార్మికులు ర్యాలీ నిర్వహించారు. "కార్మిక ఐక్యత వర్ధిల్లాలి8 గంటల పని దినం సాధించాంఅంటూ నినాదాలు చేశారు. మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన సభలో కార్మిక నాయకులు మాట్లాడుతూ కనీస వేతనం, పని భద్రత, ఈఎస్ఐ, పీఎఫ్ హక్కులపై అవగాహన కల్పించారు, గ్రామాల్లో వేడుకలు తాడికల్, మొలంగూర్, అంబారిపేట గ్రామాల్లో కార్మికులు, హమాలీలు సమావేశమై జెండా ఎత్తారు. మే డే అంటే కార్మికుల హక్కుల కోసం ప్రాణత్యాగం చేసిన అమరవీరుల త్యాగాలకు గుర్తు. 8 గంటల పని దినం, కనీస వేతనం సాధించిన రోజు ఇది. ప్రస్తుతం ప్రైవేటు రంగంలో కార్మికులకు భద్రత లేదు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కార్మిక చట్టాలను పరిరక్షించాలి అని అన్నారు కార్మిక సంఘాల నాయకులు, కూలీలు, హమాలీలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ పూదర్ రాజు ఉపసర్పంచ్ దండు రాజేష్ మాజీ సర్పంచులు దండు సాయిలు మోరే శ్రీనివాస్ నాంపల్లి శంకర్ అన్ని పార్టీ నాయకులు పాల్గొన్నారు




# చికాగో వీరుల పోరాట స్ఫూర్తితోనే శ్రమజీవులకు స్వేచ్ఛ

## మే డే వేడుకల్లో వేములవాడ మున్సిపల్ చైర్మన్ పుల్కం రాజు – కార్మిక సంఘాలతో కలిసి ఎర్రజెండా ఆవిష్కరణ

వేములవాడ, మే1,ప్రజాజ్యోతి :
వేములవాడపట్టణంలో అంతర్జా తీయ కార్మిక




దినోత్సవం (మే డే) సందర్భంగా వేములవాడ మున్సిపల్ కార్యాలయం వద్ద వేడుకలు అత్యంత ఘనంగా నిర్వహించారు.
ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన వేములవాడ మున్సిపల్ చైర్మన్ పుల్కం రాజు, ఎర్రజెండాను ఆవిష్కరించి, శ్రమజీవులందరికీ హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజే శారు. చికాగో పోరాట స్ఫూర్తిని గుర్తుచేస్తూ..
ఈ సందర్భంగా చైర్మన్ పుల్కం రాజు ప్రసంగిస్తూ, మే డే చరిత్రను, దాని వెనుక ఉన్న త్యాగాలను సవివరంగా గుర్తుచేశారు. "మే 1 అంటే కేవలం ఒక సెలవు దినం కాదు, అది శ్రమజీవుల పోరాటాల చరిత్ర. 1886 మే 1న అమెరికాలోని చికాగో నగరంలో '8 గంటల పని దినం' కోసం వేలాది మంది కార్మికులు చేసిన సమ్మె ప్రపంచ చరిత్రను మలుపు తిప్పింది.
హేమార్కెట్ మారణకాండలో అనేకమంది కార్మికులు తమ ప్రాణాలను త్యాగం చేశారు. వారి ఆనాటి పోరాటం, వారి త్యాగాల వల్లే నేడు ప్రపంచవ్యాప్తంగా కార్మికులు ఎనిమిది గంటల పని, పని భద్రత, కనీస వేతనాలు వంటి హక్కులను పొందగలుగుతున్నారు. చికాగో కార్మికుల ఆ స్ఫూర్తిని మనం ఎప్పటికీ మరువకూడదు," అని ఆయన ఉద్ఘాటించారు. చైర్మన్ తన ప్రసంగంలో దేశాభివృద్ధిలో కార్మికుల పాత్రను కొనియాడారు. "దేశం అభివృద్ధి చెందుతోందంటే, పట్టణాలు, నగరాలు శుభ్రంగా, సుందరంగా ఉన్నాయంటే దానికి కారణం కార్మికుల కష్టం, వారి చెమటే. సమాజ నిర్మాణానికి కార్మికులే వెన్నెముకగా నిలుస్తున్నారు.
వారికి గౌరవప్రదమైన జీవితం కల్పించడం ప్రభుత్వాల బాధ్యత," అని స్పష్టం చేశారు. కార్మికుల సంక్షేమానికి కాంగ్రెస్ ప్రభుత్వం, స్థానిక శాసనసభ్యులు ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ సహకారంతో ఎల్లప్పుడూ కట్టుబడి ఉంటామని, వారి హక్కుల కోసం ప్రభుత్వం చిత్తశుద్ధితో పనిచేస్తుందని ఆయన హామీ ఇచ్చారు.
మే డే స్ఫూర్తిని కొనసాగిస్తూ, కార్మికులం దరూ ఐక్యంగా ఉండాలని చైర్మన్ పిలుపుని చ్చారు. చట్టబద్ధమైన పోరాటాల ద్వారానే తమ హక్కులను మరింత బలోపేతం చేసుకో వాలని, అలాగే సమాజ అభివృద్ధిలో కూడా చురుకైన భాగస్వాములు కావాలని కోరారు.
కార్మికులకు ఎలాంటి సమస్యలు వచ్చినా, మున్సిపల్ యంత్రాంగం మరియు తాను స్వయంగా పరిష్కరించడానికి సిద్ధంగా ఉన్నామని ఆయన భరోసానిచ్చారు ఈ కార్యక్రమంలో స్థానిక కౌన్సిలర్లు, సిఐటియు నాయకులు, వివిధ మున్సిపల్ విభాగాల కార్మికులు మరియు శ్రమజీవులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

### నాగులవంచ గ్రామంలో ఘనంగా

## అంతర్జాతీయ కార్మికుల దినోత్సవం వేడుకలు



**చింతకాని మే01ప్రజాజ్యోతి ప్రతినిధి:** మండల పరిధిలో నాగులవంచ గ్రామంలో శుక్రవారం నాడు అంతర్జాతీయ కార్మికుల దినోత్సవం ఘనంగా నిర్వహించారు. జెండా ఆవిష్కరణ అనంతరం కార్మిక నాయకులు మాట్లాడుతూ . అంతర్జాతీయ కార్మికుల దినోత్సవం, లేదా( మే డే ), ప్రతి సంవత్సరం మే 1వ తేదీన ప్రపంచవ్యాప్తంగా జరుపుకుంటారు. ఇది కార్మికుల పోరాటాలు, త్యాగాలు మరియు ఐక్యతను స్మరించుకునే రోజు, అలాగే 8 గంటల పని విధానం కోసం కార్మికులు చేసిన చారిత్రక పోరాటాన్ని ఇది గుర్తు చేసుకునే రోజు. చరిత్రలో 1886 మే 1న, అమెరికాలోని షికాగోలో కార్మికులు 8 గంటల పనిదినం కోసం చేసిన సమ్మె మరియు హేమార్కెట్ సంఘటనకు నివాళిగా ఈ రోజును జరుపుకుంటారు ప్రాముఖ్యత అంటే ఇది శ్రామికుల హక్కులను, వారి కృషిని గౌరవించే రోజు. కార్మికుల ఐక్యతను ఇది చాటిచెబుతుంది. భారతదేశంతో సహా ప్రపంచంలోని అనేక దేశాలలో, మే 1న ప్రభుత్వ సెలవుదినంగా ఉ ంటుంది. ఈ రోజున కార్మిక సంఘాలు కవాతులు, సభలు మరియు ప్రదర్శనలు నిర్వహించి, కార్మికుల సమస్యలను, హక్కులను తెలియజేస్తాయి. కార్మికుల చెమట, త్యాగం వల్లే ప్రపంచం అభివృద్ధి పథంలో సాగుతుందని, వారి శ్రమకు తగిన గుర్తింపు ఇవ్వాలని ఈఅంతర్జాతీయ కార్మికుల దినోత్సవం గుర్తు చేస్తుందని తెలియపరిచినారు

## తిర్లాపురం గ్రామంలో అంతర్జాతీయ కార్మికుల దినోత్సవం వేడుకలు



**చింతకాని మే01ప్రజాజ్యోతి ప్రతినిధి :** మండల పరిధిలో తిర్లాపురం గ్రామంలో శుక్రవారం నాడు అంతర్జాతీయ కార్మికుల దినోత్సవం ఘనంగా నిర్వహించారు. తిర్లాపురం గ్రామపంచాయతీ కార్మికులు ఐతం సీత రాములు మరియు చాపలమడుగు సైదులు జండా ఆవిష్కరణ చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా తిర్లాపురం గ్రామ సర్పంచ్ చాపల మడుగు వీరబాబు హాజరయ్యారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ...అంతర్జాతీయ కార్మికుల దినోత్సవం, లేదా( మే డే ), ప్రతి సంవత్సరం మే 1వ తేదీన ప్రపంచవ్యాప్తంగా జరుపుకుంటారు. ఇది కార్మికుల పోరాటాలు, త్యాగాలు మరియు ఐక్యతను స్మరించుకునే రోజు, అలాగే 8 గంటల పని విధానం కోసం కార్మికులు చేసిన చారిత్రక పోరాటాన్ని ఇది గుర్తు చేసుకునే రోజు. చరిత్రలో 1886 మే 1న, అమెరికాలోని షికాగోలో కార్మికులు 8 గంటల పనిదినం కోసం చేసిన సమ్మె మరియు హేమార్కెట్ సంఘటనకు నివాళిగా ఈ రోజును జరుపుకుంటారు ప్రాముఖ్యత అంటే ఇది శ్రామికుల హక్కులను, వారి కృషిని గౌరవించే రోజు. కార్మికుల ఐక్యతను ఇది చాటిచెబుతుంది. భారతదేశంతో సహా ప్రపంచంలోని అనేక దేశాలలో, మే 1న ప్రభుత్వ సెలవుదినంగా ఉంటుంది. ఈ రోజున కార్మిక సంఘాలు కవాతులు, సభలు మరియు ప్రదర్శనలు నిర్వహించి, కార్మికుల సమస్యలను, హక్కులను తెలియజేస్తాయి. కార్మికుల చెమట, త్యాగం వల్లే ప్రపంచం అభివృద్ధి పథంలో సాగుతుందని, వారి శ్రమకు తగిన గుర్తింపు ఇవ్వాలని ఈఅంతర్జాతీయ కార్మికుల దినోత్సవం గుర్తు చేస్తుందని తెలియపరిచారు . ఈ కార్యక్రమంలో తిర్లాపురం గ్రామ సర్పంచ్ చాపల మడుగు వీరబాబు, చాపల మడుగు సైదులు, ఐతం సీతరాములు, బల్లి చిన్న వీరయ్య, నాయుడు శ్రీనివాసరావు, గోగుల వెంకటేశ్వర్లు, మూడవ వార్డు సభ్యులు బల్లి రామకృష్ణ, ఐతం జోసెఫ్ , బెల్లంకొండ కళ్యాణ్, తుడుం వెంకటేశ్వర్లు, చాపల మడుగు పెద్దబ్బాయి,చాపల మడుగు నరేష్, నరాల వెంకటేష్, నాలుగో వార్డ్ సభ్యులు చాపలమడుగు మధు, కొమ్ము కోటయ్య, కొమ్ము చందర్రావు, అయితం వెంకటేశ్వర్లు,తదితరులు పాల్గొన్నారు.

### ఇందిరమ్మ ఇంటి గృహప్రవేశ

## ముఖ్యఅతిథిగా సర్పంచ్ కంచం ద్రౌపతి కోటేశ్వరరావు



**చింతకాని మే01ప్రజాజ్యోతి ప్రతినిధి:** మత్కేపల్లి గ్రామంలో ఎన్నో ఏళ్లుగా సొంతింటి కల కోసం ఎదురుచూసిన మొక్క రాములు భాగ్యమ్మ దంపతుల కల ఈరోజు నిజమైంది. కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం అందించిన "ఇందిరమ్మ ఇల్లు" పూర్తయ్యి, ఆ దంపతులు ఆనందోత్సాహాల మధ్య గృహప్రవేశ కార్యక్రమం నిర్వహించారు. ఈ శుభ సందర్భానికి గ్రామ సర్పంచ్ కంచం ద్రౌపతి ముఖ్య అతిథిగా హాజరై, దంపతులకు శుభాకాంక్షలు తెలియజేశారు. పేదింటి కలను సాకారం చేసి, ఎన్నో ఏళ్ల ఆశలను నెరవేర్చిన ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క , ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికు , ఇందిరమ్మ కమిటీ చైర్మన్ కంచం కోటేశ్వరరావు మరియు గ్రామ కాంగ్రెస్ కమిటీ కి మొక్క రాములు దంపతులు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ పాలకవర్గ సభ్యులు వలమల వెంకట్రామయ్య, బోల్లికొండ మధు, జిల్లపల్లి పెద్ద పుల్లయ్య, కొల్లి కవిత, మత్కేపల్లి మార్కెట్ కమిటీ డైరెక్టర్ నర్సింశెట్టి శ్రీనివాసరావు, మండల కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు బోలకొండ రామారావు, మాజీ సొసైటీ డైరెక్టర్ వలమల రామారావు, సిపిఎమ్ పార్టీ నాయకులు పగడాల బాబురావు, కటికల రమేష్, అమరగా

## కేసీఆర్‌ను మళ్లీ ముఖ్యమంత్రిగా చూడాలని తెలంగాణ ప్రజల ఆకాంక్ష

– కాంగ్రెస్ హామీల అమలుపై ప్రజల్లో తీవ్ర అసంతృప్తి

– దుమ్ముగూడెం బీఆర్ఎస్ జనరల్ బాడీ సమావేశంలో మాజీ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్




**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, మే 1 (ప్రజాజ్యోతి):** తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలు చేయడంలో పూర్తిగా విఫలమైందని, ప్రజల్లో తీవ్ర అసంతృప్తి నెలకొన్న నేపథ్యంలో మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్‌ను మళ్లీ ముఖ్యమంత్రిగా చూడాలనే ఆకాంక్ష ప్రజల్లో బలపడుతోందని మాజీ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ పేర్కొన్నారు. శుక్రవారం దుమ్ముగూడెం మండలంలోని లక్ష్మీనగరం గ్రామంలో నిర్వహించిన దుమ్ముగూడెం, చర్ల, భద్రాచలం మండలాల బీఆర్ఎస్ పార్టీ జనరల్ బాడీ సమావేశంలో మాజీ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్, బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు రేగా కాంతారావు ముఖ్య అతిథులుగా పాల్గొని మాట్లాడారు. ఈ సందర్భంగా పువ్వాడ అజయ్ కుమార్ మాట్లాడుతూ రాష్ట్రంలో కాంగ్రెస్ పాలన ప్రజల అంచనాలను అందుకోలేకపోయిందన్నారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలు అమలు కాకపోవడంతో ప్రజల్లో తీవ్ర నిరాశ నెలకొన్నదని పేర్కొన్నారు. రాష్ట్రంలో భూ దందాలు, అక్రమ మైనింగ్ పెరిగిపోయాయని, పేదల ఇళ్ల కూల్చివేతలు ఆందోళన కలిగిస్తున్నాయని విమర్శించారు. తెలంగాణ రాష్ట్ర సాధన కోసం పోరాడి, రాష్ట్రాన్ని అభివృద్ధి దిశగా నడిపించిన కేసీఆర్‌పై కాంగ్రెస్ నాయకులు అనవసర ఆరోపణలు చేస్తూ ప్రజలను తప్పుదారి పట్టించే ప్రయత్నం చేస్తున్నారని ఆరోపించారు. రానున్న రోజుల్లో ప్రజలను చైతన్య పరచి పార్టీని మరింత బలోపేతం చేయాలని పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. జిల్లా అధ్యక్షుడు రేగా కాంతారావు మాట్లాడుతూ గ్రామస్థాయిలో పార్టీని మరింత బలోపేతం చేసి ప్రజా సమస్యలపై పోరాటాలను ఉధృతం చేయాలని నాయకులు, కార్యకర్తలకు సూచించారు. కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో రావులపల్లి రాంప్రసాద్, మానే రామకృష్ణ, సాగి వాసురాజు, రేసు లక్ష్మీ, ప్రబోధ్ కుమార్, కణితి రాముడు, జానీ పాషా, దొడ్డి తాతారావు, ఐనవోలు పవన్ కుమార్, అకోజు సునీల్, రేపాక పూర్ణచంద్రరావు, అపకా వీర్రాజు, రావులపల్లి పృథ్వీ, లంక శివ, జోగా బుజ్జి, కొత్త మల్లేశ్వరరావు, వాగి కృష్ణ, తునికి కామేష్, వాగి ఖాదర్ బాబు, మడకం జోగయ్య, గుండి రవి తదితరులు పాల్గొన్నారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన అంబటి



**చింతకాని మే01ప్రజాజ్యోతి ప్రతినిధి :** నాగులవంచ కు చెందిన మల్లెల వెంకన్న, పకీరమ్మ దంపతుల పెద్ద కుమార్తె ప్రియాంక వివాహం కోదుమూరు జ్యోతి ఫంక్షన్ హాల్ లో శుక్రవారం ఘనంగా నిర్వహించారు. లిఈ సందర్భంగా మామిడాల నాగరాజు, ప్రియాంక నూతన వధూవరులను చింతకాని మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఉ మత్కేపల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ అంబటి వెంకటేశ్వరరావు,మత్కేపల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్ బందెల నాగార్జున, నాగులవంచ సర్పంచ్ నారగాని రాంబాయి, ఉప సర్పంచ్ అంబటి శరత్, దేవాలయ కమిటీ చైర్మన్ ముత్తినేని వెంకటేశ్వర్లు, మాజీ చైర్మన్ నారగాని శ్రీనివాసరావు, మాజీ సర్పంచ్ కంభం వీరభద్రం, మేకల వెంకటేశ్వర్లు, సిలివేరు సైదులు, వెచ్చా మంగయ్య, మద్ధినేని వెంకటేశ్వరరావు,అనగాని రామారావు , జొన్నలగడ్డ మల్లయ్య, సుధాకర్, వంకాయలపాటి రమణ లు ఆశీర్వదించారు.

# ఘనంగా మే డే ఉత్సవాలు

– కార్మికుని రక్తంతో ఎరుపెక్కిన జెండానే ఎర్రజెండా – సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు సరెడ్డి పుల్లారెడ్డి



**మణుగూరు, మే 01, (ప్రజాజ్యోతి) :** 141వ మే డే ఉ త్సవాలను సిపిఐ, ఏఐటీయూసీ ఆధ్వర్యంలో మండల, పట్టణ పరిధిలో ఘనంగా నిర్వహించారు. శుక్రవారం గ్రామ గ్రామాన బస్తీలలో, శాఖలలో, కార్మిక వాడల్లో సుమారు 50 మే డే జెండాలను ఎగురవేశారు. ముందుగా బొగ్గు ముఠా రజబ్ అలీ కార్యాలయం ఎదుట సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు సరెడ్డి పుల్లారెడ్డి మే డే జెండా ఎగరవేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... 1886లో అమెరికా దేశం చికాగో నగరంలో ఆనాడు కార్మికులను 16 గంటలు పని చేయించడమే కాకుండా వెట్టి చాకిరి చేయించేవారు. 16 గంటల పని విధానాన్ని రద్దు చేసి, 8 గంటల పని విధానాన్ని కొనసాగించాలనే డిమాండ్ తో చికాగో నగరంలో పెద్ద ఎత్తున కార్మికులు నిరసన, ఆందోళన కార్యక్రమాల్లో పాల్గొన్నారు. అప్పుడు జరిగినటువంటి కాల్పులలో భాగంగా అనేకమంది కార్మికులు ప్రాణాలు కోల్పోయారని ఆవేదన వ్యక్తం చేశారు. వారు చిందించిన రక్తంతో ఆనాడు అంతర్జాతీయంగా కార్మికులకు మద్దతుగా ఆందోళనలు కొనసాగాయన్నారు. వారి రక్తతర్పణతో ప్రభుత్వం దిగివచ్చి మే ఒకటవ తేదీని కార్మిక దినంగా లేబర్ డే గా ఎనిమిది గంటల పని విధానాన్ని అమలు చేసిన రోజుగా మే డే నిర్వహించుకుంటున్నామని తెలిపారు. నాటి నుండి కార్మికుల త్యాగంతో మే డే జరుపుకుంటున్నామని, నేడు 141వ మే డే జరుపుకోవడం సంతోషంగా ఉందని అన్నారు. ఈ 141 సంవత్సరాలలో కార్మికులు ఎన్నో పోరాటాలు, ఉద్యమాలు కొనసాగించి కార్మిక సంక్షేమం కోసం వారి హక్కుల కోసం నిరంతరం పోరాటాలు చేసి 44 చట్టాలను సాధించుకున్నారని పేర్కొన్నారు. వీటిని కావాలని ఇప్పుడు ఉన్నటువంటి కేంద్ర ప్రభుత్వం అణిచివేయాలనే ధోరణితో 44 చట్టాలను రద్దుచేసి, నాలుగు బార్కోడ్లుగా తయారు చేయాలని సంకల్పించిందని తెలిపారు. దీనిని కార్మిక వర్గం ఐక్యంగా తిప్పికొట్టాలని వారు పిలుపునిచ్చారు. ఆటో యూనియన్ ఏఐటీయూసీ కార్యాలయం వద్ద మే డే జెండాను మహిళా సమైక్య జిల్లా కార్యదర్శి మున్నా లక్ష్మీకుమారి ఎగరవేశారు. గుమస్తాల సంఘం కార్యాలయం ఎదుట ఏఐటీయూసీ జిల్లా ఉపాధ్యక్షులు ఆర్. లక్ష్మీనారాయణ మే డే జెండాను ఎగరవేశారు. సిపిఐ కార్యాలయం మీద మే డే జెండాను మణుగూరు పట్టణ కార్యదర్శి దుర్గ్యాల సుధాకర్ ఎగరవేసారు. సమితి సింగారం పంచాయతీ పరిధిలో సిపిఐ మండల కార్యదర్శి జక్కుల రాజబాబు ఎగరవేయగా పాత పోలీస్ కాలనీలో ఏఐటియుసి మణుగూరు మండల కార్యదర్శి గడ్డం వెంకటేశ్వర్లు మే డే జెండాను ఎగరవేశారు. ఈ మే డే జెండా కార్యక్రమాలలో సిపిఐ సీనియర్ నాయకులు ఎస్కే సర్వర్, జిల్లా సమితి సభ్యులు ఎడారి రమేష్, సొందే కుటుంబరావు, సిపిఐ సీనియర్ నాయకులు రుద్ర నాగరాజు, మాజీ సర్పంచ్ బాడిస సతీష్, ఉప సర్పంచ్ పులిగిల్ల రమేష్,, పట్టణ సహాయ కార్యదర్శి తోటరమేష్, చింతల దశరథం, కొత్తపల్లి సీతారాములు, ఎస్వి. నాయుడు, కన్నెబోయిన ప్రసాద్, గుమస్తా సంఘం ఆర్గనైజింగ్ కార్యదర్శి రఘువరన్, భీమరాజు కృష్ణ, బొగ్గు ముఠా సంఘం కార్యదర్శి యాకూబ్, శ్రీకాకుళం వీరమల్లు, లింగస్వామి, ఆటో యూనియన్ అధ్యక్షులు ఎంఏ.రాజు, మహిళా సమైక్య మండల కార్యదర్శి బోలగాని సమ్మక్క, కోడిమెల సుజాత, ఎస్డి ఉమర్, బోసెట్టి సంపత్, పడిదల పగడయ్య, నోముల రవి, రామారావు, యనమల సుధాకర్, సదానందం ,మంద కోటి, చల్ల కాంతారావు, మండల రమేష్, రుణావత్ మంగమ్మ ,అలివేలు, రామకోటి కనతాల కోటయ్య, మామిడిపల్లి శీను నరసింహారావు తదితరులు పాల్గొన్నారు.

## అంగన్వాడి కేంద్రంలో సరుకులు పంపిణీ



**చింతకాని మే01ప్రజాజ్యోతి ప్రతినిధి :** మండల కేంద్రంలోని అంగన్వాడి సెంటర్లో మే నెల మొత్తం. వేసవి సెలవులు దృష్ట్యా గర్భిణీ, బాలింతలకు ప్రీస్కూల్ పిల్లలకు 6-3 పిల్లలకి టి హెచ్ ఆర్ పంపిణీ చేసారు. అనంతరం ఏఎల్ఎంసి కమిటీ మీటింగ్ ఏర్పాటు చేసి కమిటీ సభ్యులకి సరుకులు పంపిణీ చేసే క్వాంటిటీ గురించి వివరించారు. ఎండాకాలంలో తీసుకునే జాగ్రత్తలు గురించి తల్లులకు వివరించారు. మరియు పిల్లలను బరువులు తీసి తల్లిదండ్రులకు పోషణ స్థాయి గురించి వివరించారు. గర్భిణీ బాలింతలకి ప్రీస్కూల్ పిల్లలకి సరుకులు పంపిణీ చేసారు. ఈ కార్యక్రమంలో చింతకాని గ్రామ సర్పంచ్ కిలారు మనోహర్ బాబు, వార్డు సభ్యులు కిలారు బాబురావు, వేముల కొండలరావు (ఆకాష్ ), అంగన్వాడి టీచర్లు, ఆయాలు, తల్లిదండ్రులు, పిల్లలు, తదితరులు పాల్గొన్నారు.

## మేడే పోరాట స్ఫూర్తితో లేబర్ కోడ్స్ రద్దుకై పోరాడుదాం

– టియూసిఐ జిల్లా అధ్యక్షులు అమర్లపూడి అప్పారావు




**చింతకాని మే 01ప్రజాజ్యోతి ప్రతినిధి :** చికాగో అమరవీరుల,మేడే స్ఫూర్తి తో కార్మికులకు నష్టం చేసే లేబర్ కొడ్స్ రద్దుకై పోరాడుదాం (టియుసిఐ) జిల్లా అధ్యక్షులు అమర్లపూడి అప్పారావు పిలుపునిచ్చారు. 140 వ మేడే సందర్భంగా చింతకాని మండల కేంద్రంలో టి యు సి ఐ ఆధ్వర్యంలో జెండా ఆవిష్కరణ చేసి ర్యాలీ నిర్వహించడం జరిగింది. ఈ వేడుకలను పురస్కరించుకొని జిల్లా అధ్యక్షులు అమర్లపూడి అప్పారావు మాట్లాడుతూ శ్రమకు తగ్గ వేతనాలు,పని పరిస్థితుల మెరుగుదల, పనిగంటలను తగ్గింపులకై కార్మిక వర్గం పోరాడాలని,మే ఒకటి 1886న అమెరికాలోని చికాగో లో 8 గంటల పని దినాన్ని డిమాండ్ చేస్తూ కార్మికులు నిరసనలు,ఆందోళనలు చేపట్టారని,పెట్టుబడిదారి వర్గం ఈ శాంతియుత ప్రదర్శనలపై కాల్పులు జరిపిందని,కార్మికులు తూటాలకు బలయ్యారని తిరుగుబాటు నాయకులను ఉరి తీసారని కేసులు పెట్టి తీవ్ర అణిచివేతకు పాల్పడి జైలు శిక్షలు విధించారనీ,ఈ కార్మికుల బలిదానాల రక్త దర్పణులతో మే డే చరిత్ర లో నిలిచిపోయిందని అన్నారు. పెరుగుతున్న ధరలకు అనుగుణంగా వేతనాలు పెంచాలని డిమాండ్ చేసారు. కార్పొరేట్ పెట్టుబడి దారులకు కార్మికుల రక్తాన్ని దారబోసే చట్టాలను కేంద్రం చేస్తూ, కార్మికులను బానిసలుగా మారుస్తున్నదని,లేబర్ కోడ్స్ రద్దుకై పోరాటాన్ని ఉధృతం చేయాలనే పిలుపుతో 140 వ మే డే విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయతీ వర్కర్స్ యూనియన్ మండల మాజీ అధ్యక్షులు తాళ్లూరి వెంకటేశ్వర్లు,ప్రస్తుత అధ్యక్ష, కార్యదర్శులు (టియుసిఐ) మోచర్ల సూర్య ప్రకాష్,భహాటం ఫణిరాజు,మండల నాయకులు కొప్పుల నాగేశ్వరరావు,శంకర్, తేజ,పడిశాల గోపి, మాతంగి రాము,జగ్గయ్య,ఖాసిం, నరసరావు,రామారావు,భవన నిర్మాణ కార్మికులు ప్రభాకర్, ఆదేపు కోటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## శ్రమ జీవులకు స్ఫూర్తి మే" డే "

ఘనంగా మే" డే" దినోత్సవాన్ని జరుపుకున్న కార్మిక లోకం







**అశ్వారావుపేట, మే 01, ప్రజాజ్యోతి:** అంతర్జాతీయ కార్మిక దినోత్సవం మే "డే"ను అశ్వారావుపేట నియోజకవర్గ వ్యాప్తంగా కార్మికులు ఘనంగా జరుపుకున్నారు. వివిధ కార్మిక సంఘాల ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమాల్లో పెద్ద సంఖ్యలో కార్మిక సోదరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా నియోజకవర్గ కేంద్రంలోని ప్రధాన రహదారులలో పలు కార్మిక సంఘాలు ర్యాలీలు నిర్వహించిన కార్మిక సంఘాల నాయకులు కార్మిక హక్కుల పరిరక్షణ, సంక్షేమం, కనీస వేతనాల అమలు, పని గంటల నియంత్రణ, భద్రతా ప్రమాణాల పెంపు వంటి అంశాలను వివరించారు. కార్మికుల కష్టానికి గౌరవం ఇవ్వాలని, వారి జీవన ప్రమాణాలు మెరుగుపడేందుకు ప్రభుత్వం మరిన్ని సంక్షేమ చర్యలు చేపట్టాలని వారు కోరారు. సమాజ అభివృద్ధిలో శ్రమజీవుల పాత్ర ఎంతో కీలకమని, వారి గుర్తుకే విషయంలో ప్రభుత్వాలు ముందుచూపుతో వ్యవహరించాలన్నారు. ఈ కార్యక్రమంలో పలు సంఘాల ప్రతినిధులు, కార్మికులు, ప్రజలు పాల్గొన్నారు.

## ఘనంగా 141వ మే డే వేడుకలు





**పాలేరు ఆర్.సి మే 01ప్రజా జ్యోతి** భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ కూసుమంచి మండల సమితి ఆధ్వర్యంలో కూసుమంచి మండలం గైగొల్లపల్లి ఎస్సీ కాలనీ ,.లాల్ సింగ్ తండా తుమ్మల తండా లో 141వ మే డే వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సిపిఐ కూసుమంచి మండల కార్యదర్శి భూక్య నరసింహ జెండాను ఎగరేసి అనంతరం ఆయన మాట్లాడుతూ 1886 చీకాగో నగరం లో 8 గంటల పని దినం కోసం జరిగిన పోరాటాలు ప్రాణాలర్పించిన అమరవీరుల త్యాగాల గుర్తుగా ప్రతి ఏటా మే 1న ప్రపంచ కార్మికుల దినోత్సవం జరుపుకోవడం జరుగుతుందని ఆయన కొనియాడారు. ఈ కార్యక్రమంలో పార్టీ సీనియర్ నాయకులు సంఘ బత్తుల ఉపేందర్ రెడ్డి, కత్రోజ్ పాండురంగ చారి, జిల్లా సమితి సభ్యులు గుండెపోగు మల్లేష్, మండల సహాయ కార్యదర్శి జిల్లా లింగయ్య, గైగోల్లపల్లి గ్రామ శాఖ కార్యదర్శి తెలు పిచ్చయ్య ,లాల్ సింగ్ తండా గ్రామ శాఖ కార్యదర్శి భూక్య శ్రీకాంత్ ,భూక్య ప్రసాద్, భూక్యా ప్రశాంత్, భూక్య వీరన్న, జిల్లా నాగయ్య గుండెపంగు మధు, తుమ్మల తండా గ్రామ శాఖ కార్యదర్శి భూక్య మంగ్య వెంకటేష్, వీరయ్య తదితరులు పాల్గొన్నారు.

### భద్రాచలంలో భరతనాట్యం

## ఉచిత శిక్షణ శిబిరం ప్రారంభం



**భద్రాచలం టౌన్, మే 1, ప్రజా జ్యోతి:** సంస్కృతి, సంప్రదాయల మేళవింపు శాస్త్రీయ నృత్యం అని, పిల్లలు విదేశీ మోజులో పడకుండా భరతనాట్యం, కూచిపూడి లాంటి శాస్త్రీయ నృత్యం నేర్చుకోవాలని ప్రముఖ సంఘ సేవకులు పాకాల దుర్గా ప్రసాద్, లయన్స్ క్లబ్ అధ్యక్షురాలు కమల రాజశేఖర్, రోటరీ క్లబ్ అధ్యక్షురాలు వరలక్ష్మి పేర్కొన్నారు. శుక్రవారం స్థానిక అయ్యప్ప దేవాలయంలో లయన్స్, రోటరీ, వాసవి క్లబ్స్, ఐ ఎం ఏ ప్రముఖ సంఘ సేవకులు దుర్గా ప్రసాద్, భద్రాద్రి కా మహారాజ్, శ్రీ నృసింహ సేవా వాహిని ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన భరత నాట్యం, కూచిపూడి ఉచిత వేసవి శిక్షణ శిబిరాన్ని వారు ప్రారంభించారు. శ్రీరామ నృత్యాలయం గురువుణి భాగ్యశ్రీ సాయి శిక్షణ ఇవ్వగా 80 మంది విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు. 40 రోజులు సాగే ఈ శిక్షణను వినియోగించుకోవాలని నిర్వాహకులు కోరారు.

## ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రజా పాలన

### ప్రగతి ప్రణాళికను పకడ్బందీగా అమలు చేయాలి

### అధికారులకు మంత్రి తుమ్మల నాగేశ్వర్ రావు ఆదేశం

ప్రజా జ్యోతి, సంగారెడ్డి స్టాఫ్ రిపోర్టర్: రాష్ట్ర నీటిపారుదల, పౌర సరఫరాల శాఖమంత్రి ఉత్తంకుమార్ రెడ్డి, రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు, ఉన్నతాధికారులతో కలిసి హైదరాబాద్ నుండి శుక్రవారం వీడియో కాన్ఫరెన్స్ ద్వారా అన్ని జిల్లాల కలెక్టర్లు, అదనపు కలెక్టర్లు, సంబంధిత శాఖల అధికారులతో ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యాచరణ అమలు,



నీట్ పరీక్ష నిర్వహణ, ధాన్యం కొనుగోలు, ప్రజావాణి అంశాలపై మంత్రి తుమ్మల నాగేశ్వర్ రావు సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర మంత్రి మాట్లాడుతూ ప్రభుత్వం చేపట్టిన ప్రజావాణి ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణను పకడ్బందీగా అమలు చేయాలని తెలిపారు. మే 4–9 వరకు రైతు వారోత్సవాలలో నేల నమూనాల సేకరణ, ఉద్యాన & నూనెగింజల పంటల ప్రోత్సాహం, రుణాలపై అవగాహన, డ్రోన్ ప్రదర్శనలు, సౌరశక్తి వినియోగం, పశుసంవర్ధక–మత్స్య రంగం అభివృద్ధి, నీటి వనరుల సమర్థ వినియోగంపై కార్యక్రమాలు నిర్వహించాలని సూచించారు. ధాన్యం కొనుగోళ్లలో ట్యాబ్ ఎంట్రీలు, రవాణా, గోనె సంచులు, కార్మికులు వంటి అంశాలపై ప్రత్యేక దృష్టి పెట్టాలని సూచించారు.ఉపాధి హామీ పథకంలో కూలీలకు పూర్తి స్థాయిలో పని దినాలు కల్పించాలని, పని ప్రదేశాల్లో తాగునీరు, నీడ, ప్రథమ చికిత్స వంటి సదుపాయాలు తప్పనిసరిగా ఏర్పాటు చేయాలని సూచించారు.ఈ నెల 4 నుండి రెవెన్యూ డివిజనల్ స్థాయి లో ప్రజావాణి కార్యక్రమం నిర్వహించాలని కలెక్టర్లకు సూచించారు. మే 3 న జరగనున్న నీట్ పరీక్ష సజావుగా, కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్ల మధ్య నిర్వహించాలని,అందుకు అవసరమైన చర్యలు తీసుకోవాలని సూచించారు. స్వీయ గణనపై విస్తృత ప్రచారం, సిబ్బందికి శిక్షణ పూర్తి చేయాలని తెలిపారు.జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ మాట్లాడుతూ, జిల్లాలో రైతు వారోత్సవాలు, ధాన్యం కొనుగోలు, ఉపాధి హామీ, ప్రజావాణి, నీట్ పరీక్ష నిర్వహణను సమన్వయంతో విజయవంతంగా నిర్వహిస్తామని తెలిపారు.ఈ వీసిలో జిల్లా నుండి అడిషనల్ కలెక్టర్లు మాధురి,పాండు,డీఆర్ డి ఓ జ్యోతి,వి వ్యవసాయ, హార్టికల్చర్, పశు సంవర్ధక,సివిల్ సప్లైస్ ,తదితర అధికారులు పాల్గొన్నారు.

## స్కామ్ రోడ్ల టెండర్లలో గోల్‌మాల్

మొదటిపేజీ తరువాయి..

ప్రస్తావించిన హ్యామ్ రోడ్ల స్కామ్ ఇప్పుడు నిజమైందని అన్నారు. పంచాయతీ రాజ్, ఆర్ అండ్ బీ శాఖల్లో 22 నుంచి 25 శాతం వరకు ఎక్సెస్ టెండర్లు వచ్చాయని ఆరోపించారు. ఆర్ అండ్ బీ శాఖలో రూ.11 వేల కోట్ల టెండర్లకు దాదాపు రూ.15 వేల కోట్ల వరకు వ్యయం పెరిగిందని, పంచాయతీ రాజ్ శాఖలో రూ.6 వేల కోట్ల టెండర్లు రూ.8 వేల కోట్లకు చేరుతున్నాయని విమర్శించారు. ఈ రెండు శాఖల్లో కలిపి వేల కోట్ల రూపాయల అదనపు భారం రాష్ట్ర ప్రభుత్వ ఖజానాపై పడుతోందని హరీశ్ రావు పేర్కొన్నారు. జాతీయ రహదారుల టెండర్లు తగ్గింపుతో జరిగితే.. రాష్ట్ర రహదారుల టెండర్లు మాత్రం ఎక్సెస్‌కు వెళ్తున్నాయని మండిపడ్డారు. టెండర్లలో 40 శాతం రాష్ట్ర ఖజానా నుంచి వెళ్తే మిగిలిన 60 శాతం కాంట్రాక్టర్లు బ్యాంకు రుణాల ద్వారా సమకూర్చు కుంటారని ఎమ్మెల్యే తెలిపారు. ఈ రుణాలను 15 సంవత్సరాల పాటు చెల్లించాల్సి ఉంటుందని వివరించారు. అయితే, కాంట్రాక్టర్లకు ప్రభుత్వం సావరిన్ గ్యారెంటీ ఇస్తోందని, దీని భారం చివరకు ప్రజలపైనే పడుతుందని మాజీ మంత్రి చెప్పుకొచ్చారు. బీఆర్ఎస్ ప్రభుత్వ కాలంలో 5 శాతం కంటే ఎక్కువ ఎక్సెస్ టెండర్లు



లేవని హరీశ్ రావు స్పష్టం చేశారు. ప్రస్తుతం ఆర్ అండ్ బీ శాఖలో 34 ప్యాకేజీలు, పంచాయతీ రాజ్‌లో 17 ప్యాకేజీలుగా టెండర్లు పిలిచారని.. ఒకే కంపెనీకి 15 టెండర్లు దక్కబోతున్నాయని ఆరోపించారు. ఇక మొబిలైజేషన్ అడ్వాన్స్ అంశంపైనా ఎమ్మెల్యే హరీశ్ రావు ప్రశ్నలు లేవనెత్తారు. గతంలో కాంగ్రెస్ ప్రభుత్వం చేపట్టిన ప్రాజెక్టుల సమయంలో మొబిలైజేషన్ అడ్వాన్స్‌లను వ్యతిరేకించిన రేవంత్ రెడ్డి ఇప్పుడు ఎలా సమర్థిస్తున్నారని ప్రశ్నించారు. ఈ టెండర్లను వెంటనే రద్దు చేసి మళ్లీ పిలవాలని, అలాగే మొబిలైజేషన్ అడ్వాన్స్‌లనూ రద్దు చేయాలని డిమాండ్ చేశారు. మరోవైపు రిటైర్ అయిన అధికారులకు ఎక్స్‌టెన్షన్‌లు ఇచ్చి తప్పుడు పనులు చేయిస్తున్నారని ఎమ్మెల్యే హరీశ్ రావు ఆరోపించారు. దీనిపై పారదర్శకత అవసరమని, ప్రభుత్వం వెంటనే స్పందించి స్పష్టత ఇవ్వాలని డిమాండ్ చేశారు. రాష్టంలో తాగునీటి కష్టాలను రేవంత్ రెడ్డి తిరిగి తెచ్చారని హరీష్‌రావు ఆరోపించారు. మార్పు రావాలంటూ ప్రజలను మోసం చేసి నీటి కష్టాలను తీసుకొచ్చిన ముఖ్యమంత్రికి ప్రజలపై ప్రేమ లేదని ట్విటర్ వేదికలో విమర్శించారు. పల్లె నుంచి పట్నం దాకా తాగు నీటి కోసం అనేక ఇబ్బందులు పడుతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. పథకాలు ఉన్నాయి. ఫలితం లేదు. పైపులు ఉన్నాయి నీళ్లు రావుని విమర్శించారు. పదేళ్లపాటు అధికారంలో ఉన్న కేసీఆర్ మిషన్ భగీరథ పథకం ద్వారా ఇంటింటికి నల్లాలు ఏర్పాటు చేసి తాగు నీరు సరఫరా చేశారని గుర్తు చేశారు. రేవంత్ కనీసం ఆ పథకాన్ని కొనసాగించలేక పోతున్నాడని పేర్కొన్నారు. మిషన్ భగీరథ నీళ్లు రాకపోవడంతో ఎక్కడ చూసినా మళ్లీ ట్యాంకర్లు, బిందెలు, డ్రమ్ములు దర్శనం ఇస్తున్నాయని వెల్లడించారు. దేశానికే ఆదర్శంగా నిలిచిన మిషన్ భగీరథ పథకాన్ని కేసీఆర్‌పై కోపంతో నిర్వీర్యం చేస్తున్నారని మండిపడ్డారు. నోటి నుండి అబద్దాల ప్రవాహాన్ని పారించడం మానేసి, మిషన్ భగీరథ పైపుల్లో నీళ్లు పారించాలని, ప్రజల కన్నీటి బాధలు తీర్చాలని డిమాండ్ చేశారు.

# నేర నియంత్రణలో ఆధునిక టెక్నాలజీ వినియోగం

మొదటిపేజీ తరువాయి..

పని తీరు కనబరిచారు. మారుతున్న పరిస్థితుల్లాగే నేరాలు జరుగుతున్న విధానం కూడా మారింది. నేరగాళ్లు సైతం కొత్త కొత్త టెక్నాలజీని అనుసరిస్తూ నేరాలు చేస్తున్నారు. ఇది పోలీసులకు సవాలుగా మారింది. ఎన్ని కేసులు పెట్టినా.. డ్రగ్స్ ముఠాలు కూడా విస్తరిస్తున్నాయి. డ్రగ్స్ నియంత్రణలో ఈగల్ పోలీసుబృందం బాగా కృషి చేస్తోంది. శాంతిభద్రతల సమస్య రాకముందే అప్రమత్తంగా ఉండాల్సిన అవసరం ఉందని సీవీ ఆనంద్ పేర్కొన్నారు. ఫోన్ ట్యాపింగ్ కేసులో విచారణ చివరి దశకు చేరుకుందని సీవీ ఆనంద్ అన్నారు. ఈ కేసును ప్రస్తుతం సిట్ విచారిస్తోంది. గతంలో హైదరాబాద్ సీపీగా ఉన్నప్పుడే.. ఈ కేసు గురించి నాకు తెలుసు. త్వరలో ఈ కేసును సమీక్షించి తుది ఛార్జిషీట్ ఫైల్ చేస్తామని ఆయన పేర్కొన్నారు. తనపై నమ్మకంతో రాష్ట్ర డీజీపీగా నియమించిన సీఎం రేవంత్ రెడ్డి ప్రభుత్వానికి సీవీ ఆనంద్ ధన్యవాదాలు తెలియజేశారు. ప్రభుత్వ ఆశయాలను నెరవేర్చడం కోసం పూర్తిస్థాయిలో అహర్నిశలు కృషి చేస్తామని తెలిపారు. ప్రస్తుతం తెలంగాణ పోలీస్ దేశంలోనే నంబర్ వన్ పోలీస్‌గా గుర్తింపు పొందిందని.. బ్రాండ్ ఇమేజ్ సాధించిందని అన్నారు. శాంతి భద్రతలు కాపాడటం, నేర నియంత్రణ, నేర దర్యాప్తులో తెలంగాణ పోలీసులు సమర్థవంతంగా పని చేస్తున్నారని ఆయన వ్యాఖ్యానించారు. శాంతి భద్రతలు కాపాడటంలో అధికారులు అప్రమత్తంగా ఉండాలని డీజీపీ సూచించారు. కేసుల దర్యాప్తులో టెక్నాలజీ వినియోగంలో తెలంగాణ పోలీస్ దేశంలోనే మొదటి స్థానంలో ఉందని డీజీపీ తెలిపారు. గతంలో కంటే ఇప్పుడు నేరాల్లో మార్పులు వచ్చాయని, ప్రస్తుతం సైబర్ నేరాలు భారీగా పెరిగాయన్నారు. సైబర్ నేరాలను అదుపు చేయడంలో జిల్లా ఎస్పీల పాత్ర కీలకంగా ఉండాలని సూచించారు. డ్రగ్స్ సమస్య ఇప్పుడు సమాజంలో విస్తరించిందని.. దాన్ని అరికట్టడం కోసం ఈగిల్, నార్కోటిక్స్ సెల్‌లను ఏర్పాటు చేస్తామని తెలిపారు. తెలంగాణలో డ్రగ్స్ నిర్మూలనకు టాప్ ప్రయారిటీ ఇస్తామని స్పష్టం చేశారు. మర్యాదలు మరచిపోతున్నారని సీవీ ఆనంద్ అన్నారు. వాటిని గుర్తు చేసి, అధికారులు సమన్వయంతో పని చేసేలా చర్యలు తీసుకుంటామని చెప్పారు. నేర దర్యాప్తులో సీసీ కెమెరాలపై మాత్రమే ఆధారపడటం సరికాదని.. సీన్ ఆఫ్



ట్రాఫిక్ సమస్యల పరిష్కారం కోసం రాష్ట్ర స్థాయిలో ట్రాఫిక్ మేనేజ్‌మెంట్ అండ్ రోడ్ సేఫ్టీ బ్యూరోను ఏర్పాటు చేయబోతున్నట్లు సీవీ ఆనంద్ ప్రకటించారు. మహిళల సేఫ్టీ, చైల్డ్ ట్రాఫికింగ్ వంటి సమస్యలు వ్యవస్థీకృత నేరాలుగా మారాయని.. వీటిపై ప్రత్యేక దృష్టి పెడతామని డీజీపీ తెలిపారు. ప్రకృతి వైపరీత్యాల వల్ల వచ్చే ప్రమాదాలపై కూడా పోలీసు శాఖ మరింత దృష్టి సారిస్తుందన్నారు. తెలంగాణ పోలీస్ శాఖలో పునర్వ్యవస్థీకరణ చేపట్టనున్నట్లు ఆయన వెల్లడించారు. నక్సలైట్ల నిర్మూలన కోసం ఏర్పాటైన గ్రేహౌండ్స్, సరైన విధంగా పోలీస్ శాఖలో వినియోగించుకోవాలని సూచించారు. పోలీస్ శాఖలో ఉన్న ఖాళీలపై త్వరలో ప్రభుత్వానికి నివేదిక సమర్పిస్తామని.. రిక్రూట్‌మెంట్, ట్రైనింగ్‌లో మార్పులు తీసుకొస్తామని డీజీపీ తెలిపారు. పోలీస్ శాఖలో అధికారులు.. సంప్రదాయాలు, అఫెన్స్‌లో దొరికిన ఆధారాలతోనే కేసులను ఛేదించే పాత పద్ధతులను మళ్లీ తీసుకొస్తామని స్పష్టం చేశారు. గోవధపై పోలీసులే చర్యలు తీసుకుంటారని, ప్రైవేటు వ్యక్తులు రోడ్లపైకి రావొద్దని సీవీ ఆనంద్ హెచ్చరించారు. 1991 ఐపీఎస్ బ్యాచ్‌కు చెందిన సీవీ ఆనంద్.. 2013 నుంచి 2016 వరకు సైబరాబాద్ పోలీస్ కమిషనర్ విధులు నిర్వర్తించారు. 2017లో అదనపు డీజీపీగా పదోన్నతి పొందారు. 2021 డిసెంబర్ 24న హైదరాబాద్ పోలీస్ కమిషనర్‌గా నియమితులైన ఆయన.. 2023 ఆగస్టు 7న డీజీగా పదోన్నతి పొందారు. 2024 సెప్టెంబర్ 7న రెండోసారి హైదరాబాద్ పోలీస్ కమిషనర్‌గా బాధ్యతలు చేపట్టారు. 2025 సెప్టెంబర్ 27 నుంచి హోంశాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శిగా పని చేశారు. ఆయన 2028జూన్ వరకు డీజీపీగా కొనసాగనున్నారు.

## బెంగాల్లో రెండు నియోజకవర్గాల్లో రీ పోలింగ్

**మొత్తం 15 పోలింగ్ బూతుల్లో నేడు ఎన్నిక**

**కేంద్ర ఎన్నికల సంఘం కీలక నిర్ణయం**

**ఈవీఎంల ట్యాంపరింగ్ ఆరోపణలు తోసిపుచ్చిన ఈసీ**

న్యూఢిల్లీ,మే1(ప్రజాజ్యోతి): పశ్చిమబెంగాల్ అసెంబ్లీ ఎన్నికల్లో కొన్నిచోట్ల అవకతవకలు జరిగినట్లు వచ్చిన ఫిర్యాదులపై భారత ఎన్నికల సంఘం కీలక నిర్ణయం తీసుకుంది. రెండు నియోజకవర్గాల్లోని 15 పోలింగ్ బూత్‌లలో రీపోలింగ్ నిర్వహించాలని నిర్ణయించింది. మగ్రహత్ పశ్చిమ్ నియోజకవర్గంలోని 11, డైమండ్ హార్బర్ నియోజకవర్గంలోని 4 పోలింగ్ బూత్‌లలో మే 2న శనివారం రీపోలింగ్ జరుపనున్నట్లు ప్రకటించింది. ఉదయం 7 గంటల నుంచి సాయంత్రం 6 గంటల వరకూ పోలింగ్ జరుగుతుందని ఎన్నికల సంఘం ఆ ఉత్తర్వుల్లో పేర్కొంది. ఈనెల 29న జరిగిన ఎన్నికలకు సంబంధించి 142–మగ్రహత్ పశ్చిమ్ ఏసీ, 143–డైమండ్ హార్బర్ ఏసీ పరిశీలకులు, రిటర్నింగ్ అధికారుల నుంచి అందిన సమాచారం ప్రకారం ప్రజాప్రాతినిధ్య చట్టం–1951లోని సెక్షన్ 58లోని సబ్ సెక్షన్ (2)కింద 15 పోలింగ్ బూత్‌లలో రీపోలింగ్‌కు ఎన్నికల కమిషన్ నిర్ణయించినట్టు ఈసీ తెలిపింది. కాగా, రీపోలింగ్‌కు సంబంధించి పోలింగ్ ఏరియాల్లో విస్తృతమైన ప్రచారం జరపాలని, తాజా పోలింగ్‌కు సంబంధించిన సమాచారాన్ని అభ్యర్థులకు లిఖిత పూర్వకంగా తెలియజేయాలని సంబంధింత అధికారులను ఈసీ ఆదేశించింది. ఈనెల 29న పశ్చిమబెంగాల్ అసెంబ్లీ తుది విడత పోలింగ్ ముగిసింది. మే 4న ఫలితాలు వెలువడనున్నాయి. ఇదిలావుంటే భవానీపూర్‌లో పరిస్థితిని సమీక్షించేందుకు ముఖ్యమంత్రి మమతా బెనర్జీ సౌత్ కోల్‌కతాలోని స్ట్రాంగ్ రూమ్‌కు వెళ్లడం, బీజేపీ కార్యకర్తలు అడ్డుకోవడంతో తలెత్తిన హైడ్రామాపై ఎన్నికల కమిషన్ స్పందించింది. ఈవీఎంల ట్యాంపరింగ్ జరిగిందంటూ తృణమూల్ కాంగ్రెస్ చేసిన ఆరోపణలను తోసిపుచ్చింది. మమతా బెనర్జీ పోటీచేసిన భవానీపూర్ అసెంబ్లీ నియోజకవర్గానికి చెందిన కౌంటింగ్ సెంటర్ సఖావత్ మెమోరియల్ స్కూల్‌లో ఉంది. అక్కడి ఈవీఎంలను ట్యాంపరింగ్ చేసేందుకు బీజేపీ ప్రయత్నించినట్టు టీఎంసీ కార్యకర్తలు ఆరోపించారు. అయితే టీఎంసీ ఆరోపణను నార్త్ కోల్‌కతా జిల్లా ఎన్నికల అధికారి స్మితా పాండే తోసిపుచ్చారు. పోస్టల్ బ్యాలెట్లను సెగ్రిగేట్ చేయడానికి చట్టబద్ధమైన పక్రియ ఉంటుందన్నారు. ఎన్నికల విధుల్లో ఉంటే అధికారులు, సిబ్బంది నేరుగా ఓటు వేయలేరని, అందువల్ల ఫెసిలిటేషన్ సెంటర్‌లో వారు తమ ఓటు హక్కును వినియోగించుకుంటారని చెప్పారు. ఈ పక్రియ కూడా పూర్తి కట్టుదిట్టమైన, భద్రతా వాతావరణంలో జరుగుతుందన్నారు. 'మా వాళ్లు కారిడార్‌లో కూర్చుని ఉన్నారు. ఈవీఎం స్ట్రాంగ్ రూమ్‌కు సీల్ వేసి ఉంది' అని చెప్పారు. ఎన్నికల కమిషన్ మార్గదర్శకాలకు అనుగుణంగా ఈవీఎంలు, పోస్టల్ బ్యాలెట్ల నిర్వహణ ఉంటుందని, ఈవీఎం రూమ్ సెపరేట్‌గా, పోస్టల్ బాలెట్ల రూమ్ సెపరేట్‌గా ఉంటాయని, తాము వాటిని తొలగించి సెగ్రిగేట్ చేస్తామని వివరించారు. ఈవీఎం ట్యాంపరింగ్ ఆరోపణల నేపథ్యంలో కౌంటింగ్ సెంటర్ వద్ద మమతాబెనర్జీ గురువారం రాత్రి సుమారు నాలుగు గంటలు ఉన్నారు. నిష్పాక్షిక ఎన్నికల పక్రియ నిర్వహణకు పారదర్శకత, సీసీటీవీ కెమెరాల ఏర్పాటు తప్పనిసరని ఆమె ఉన్నారు. ఈవీఎంలను ట్యాంపరింగ్ చేసే ఎలాంటి చర్యలను సహించేది లేదని హెచ్చరించారు.

## రాష్ట్రంలో కార్మిక వ్యతిరేక ప్రభుత్వం

**సిగాచిలో 60 మంది చనిపోతే దిక్కులేకుండా పోయింది**

**120మంది ఆటో డ్రైవర్లు ఆత్మహత్యలకు పాల్పడ్డారు**

**కార్మికులను ఇబ్బందులకు గురిచేస్తున్న రేవంత్ సర్కార్**

**బీఆర్ఎస్ హయాంలో కార్మిక సంక్షేమాన్ని అమలు చేశాం**

**మరో రెండేళ్లు ఆగితే మళ్లీ అధికారం బీఆర్ఎస్ పార్టీదే**


**మేడు ఉత్సవాల్లో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్**

హైదరాబాద్,మే1(ప్రజాజ్యోతి): ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కార్మిక రంగాన్ని పూర్తిగా నిర్లక్ష్యం చేస్తున్నారని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆరోపించారు. సరైన పని దినాలు, వసతులు కల్పించక ఇబ్బందులపాలు చేస్తున్నారని విమర్శించారు. అంతర్జాతీయ కార్మిక దినోత్సవం సందర్భంగా తెలంగాణ భవన్‌లో బీఆర్ఎస్ జెండాను ఎగురవేసి మేడే శుభాకాంక్షలు తెలిపారు.సఫాయిల శ్రమను.. సీఎం రేవంత్‌రెడ్డి గుర్తించడం లేదు. ప్రస్తుతం రాష్ట్రంలో కార్మిక వ్యతిరేక సర్కార్ నడుస్తోంది. ఉద్యోగులు, విశ్రాంత ఉద్యోగులు కాంగ్రెస్ బాధితులయ్యారు. మంత్రుల జీతాల్లో కోత వేసి ఇస్తామనడానికి వాళ్లు వరద బాధితులా అని అన్నారు. రాష్ట్రంలో 120 మంది ఆటో డ్రైవర్లు ఆత్మహత్య చేసుకున్నారు. దీనిపై ప్రభుత్వం స్పందించడం లేదు. రెండేళ్లు భరించండి.. కేసీఆర్ వచ్చి కార్మికులకు మేలు చేస్తారని కేటీఆర్ అన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వం కార్మికులకు చేతినిండా పని కల్పించి ఆదుకున్నదని, నగరంలో రోడ్లు, వంతెనల నిర్మాణం చేపట్టామని వెల్లడించారు. కోవిడ్ సమయంలో ఇతర రాష్ట్రాలకు వెళ్లేందుకు కార్మికులకు ఉచిత రైళ్లను కేసీఆర్ ఏర్పాటు చేశారని గుర్తు చేశారు. కాంగ్రెస్ హయాంలో అవినీతి వల్ల, అసమర్థత వల్ల ఎస్ఎల్‌బీసీ కుప్పకూలిపోయి చనిపోయిన కార్మికులను అప్పగించలేని దుస్థితిలో ప్రభుత్వం ఉందని ఆరోపించారు. సంగారెడ్డి జిల్లా సిగాచీ పరిశ్రమలో అగ్నిప్రమాదం జరిగి 60 మంది సజీవదహనం అయితే పట్టించుకున్న నాథులే లేరని దుయ్యబట్టారు. కోటి రూపాయల నష్ట పరిహారం ఇస్తామని రేవంత్ హామీ ఇచ్చి ఇప్పటి వరకు ఇవ్వలేదని విమర్శించారు. నగరంలో వలసవచ్చి నివాసమేర్పచుకున్న కార్మికుల ఇళ్లను హైడ్రా పేరిట కూల్చి రోడ్డుపాలు చేస్తుందని ఆగ్రహం వ్యక్తం చేశారు. కాంగ్రెస్ పాలనలో కూల్చివేతలు, ఎగవేతలు, పేల్చివేతలు మాత్రమే జరుగుతున్నవని తెలిపారు. వంద రోజుల్లో ఆరు గ్యారెంటీలు, ఎన్నికలకు ముందు దాన,వీర, శూర కర్ణ. ఎన్నికల తరువాత కుంబకర్ణ పాత్రను పోషిస్తున్నాడని దుయ్యబట్టారు. కొవిడ్ సమయంలో అందరూ ఇళ్లలో ఉంటే.. తాము రోడ్లు, వంతెనలు పూర్తి చేశామన్నారు. ' తెలంగాణ అంటే ప్రేమ ఉంది కాబట్టే.. లాక్‌డౌన్‌లో రోడ్లు, వంతెనలు నిర్మించాం. లాక్‌డౌన్ సమయంలో రాష్ట్రంలోని కార్మికులు స్వస్థలాలకు బయల్దేరారు. అభివృద్ధి కార్యక్రమాలు ఆగకూడదనే ఉద్దేశంతో లేబర్ క్యాంపులకు వెళ్లి కార్మికులకు దండం పెట్టి.. రోడ్లు నిర్మించాం అన్నారు.

## గ్యాస్ ధరల పెంపు సామాన్యుడిపై భారం

### ఏకంగా రూ.993లకు పెంచడం దుర్మార్గం

### కేంద్రం తీరుపై మండిపడ్డ మంత్రి ఉత్తమ్



హైదరాబాద్,మే1(ప్రజాజ్యోతి): కమర్షియల్ గ్యాస్ సిలిండర్ ధరను కేంద్ర ప్రభుత్వం అమాంతం పెంచి సామాన్యుడి నడ్డి విరిచిందని తెలంగాణ నీటి పారుదల, పౌర సరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి మండిపడ్డారు. ఈ విషయంలో కేంద్ర ప్రభుత్వం, ప్రధాని నరేంద్ర మోదీపై మంత్రి ఫైర్ అయ్యారు. గ్యాస్ ధర పెంపుతో సామాన్యుడిపై పెను భారం మోపారంటూ ఆగ్రహించారు. 19 కేజీల గ్యాస్ సిలిండర్ ధరను రూ.993లకు అంటే సుమారు వెయ్యి రూపాయలకు పెంచడం దుర్మార్గమని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ధ్వజమెత్తారు. ఒక్కసారిగా 30 నుంచి 35 శాతం పెంచడంతో హోటళ్లు, రెస్టారెంట్లతో సహా చిన్నచిన్న వీధి వ్యాపారులపైనా తీవ్ర ప్రభావం పడనుందని మంత్రి ఉత్తమ్ మండిపడ్డారు. పశ్చిమ బెంగాల్ ఎన్నికలు ముగిసి 24 గంటలు పూర్తి కాగానే కేంద్ర ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకుందని తీవ్ర విమర్శలు గుప్పించారు. కమర్షియల్ గ్యాస్ ధర పెంపుతో సామాన్యుల జీవన ప్రమాణాలపై కోలుకోలేని దెబ్బ పడిందని మంత్రి ఆరోపించారు. మోదీ ప్రభుత్వం తక్షణమే స్పందించి ధరల పెంపు నిర్ణయాన్ని ఉప సంహరించుకోవాలని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి డిమాండ్ చేశారు. కాగా, కమర్షియల్ గ్యాస్ ధరను పెంచుతూ మోదీ సర్కార్ ఈరోజు ఉదయం ఉత్తర్వులు జారీ చేసింది. 19 కేజీల సిలిండర్‌పై ఏకంగా రూ.993 పెంచింది. దీంతో ఢిల్లీ, పరిసర ప్రాంతాల్లో 19 కేజీల సిలిండర్ ధర రూ.3071.50కి చేరింది. కేంద్రం నిర్ణయంపై దేశవ్యాప్తంగా ప్రతిపక్షాలు మండిపడుతున్నాయి. పశ్చిమ బెంగాల్ ఎన్నికలు ముగిసిన వెంటనే మోదీ ప్రభుత్వం యథావిధిగా ధరలు పెంచేసిందని ఆగ్రహిస్తున్నాయి. సామాన్యుడి నడ్డి విరిచేలా తీసుకున్న నిర్ణయాన్ని వెంటనే ఉప సంహరించుకోవాలని డిమాండ్ చేస్తున్నాయి.









Printed and Published by V. SRINIVAS REDDY on behalf of M/S SAI KRISHNA PUBLICATIONS Owned by M/S SAI KRISHNA PUBLICATIONS Printed at Sree Seshasai Enterprises, Plot No. 98/1, Co-operative Industrial Estate, IDA, Gandhinagar, Quthbullapur Mandal, Medchal-Malkajgiri Dist, Telangana. Published at H.No. 1-2-79/4/A, Shanthi Nagar, Adilabad, Adilabad Dist, Telangana. Editor: V. SRINIVAS REDDY, RNI No. TELTEL/2008/24799, Ph No: 9440231967